గెను. అంతట ఘోరశివారావములు శ్రుతిగతములయ్యె. 'నీకొమరులు పాండవులను ద్రౌపదిని నవమానించిరి. స్త్రీలోలునిచే, మదాంధునిచే, తద్బంధుజనముచే నీయఁబడిన ధనముకాని, ద్యూతమందర్పింపఁబడిన విత్తముకాని, ధర్మమార్గమునఁ జేయఁబడిన దానమువంటిది కాదనియు, నట్టిదానము చెల్లదనియు ధర్మశాస్త్రము పలుకుచున్నది. కౌరవకులనాశనమునకుఁ గారణమాయెన'ని విదురుఁడు చెప్పెను 'తప్పించుకొనుటకు నుపాయముజెప్పుమ'ని ధృతరాష్ట్రుఁడడలుచుఁ బలికెను. 'ద్రౌపదికి వరముల నొసఁగితివని నీకొమరులు సజీవులయి యుండెదర'ని విదురుఁడు బోధించెను. పరిశుద్ధ భాగవత ధర్మనిరతయగు ద్రౌపది స్వలాభముకొఱకు వరముల నడుగనొల్లక పాండవవిమోక్షణమునకై యాచించెను. ఇక నేమి గావలయునో వేడుకొనుమని ధృతరాష్ట్రుఁడు భయవిహ్వలుఁడయి ద్రౌపదిని వేడుకొనెను. మామవలన క్షత్రియస్త్రీ మూఁడువరములను గైకొననగునని శాస్త్రము చెప్పుచున్నది. అధికవరములతోఁ బనిలేదని ద్రౌపది విన్నవించెను. ప్రాప్తరాజ్యుఁడయి ధర్మజుఁడు ద్రౌపదితో ననుజులతోఁగలసి మరల నింద్రప్రస్థము ప్రవేశించెను.

దుశ్శాసనుఁడు తండ్రియొద్దకుఁజని 'పాండవులు కృతజ్ఞులయి యుండెదరని కలలోనయినఁ దలఁపకుము. భీముని క్రౌర్యమునకు మేఱలేదు. ధార్తరాష్ట్రులనందఱినిబరిమార్చెదనని భీముడు ప్రతిజ్ఞ జేసెను. మేమందఱ మడలుచున్నారము. మా సేమము నాలోచించుటకు నీవుతక్క నన్యులు లేరు. మా ప్రాణములఁ గోల్పోవుటకుఁ దలఁపుయుండెనేని, ఆమాట చెప్పుము. దేవనార్థము పాండవులను మరల రావింపుము. పాండవులనయిన ద్రౌపదినయిన నొప్పింపక నతిలాఘవమున రాజ్యమును మరలఁ జేపట్టెదమ'ని విలపించెను. అనుజులును, ద్రౌపదియు, నెంతజెప్పినను విననొల్లక ధర్మజుఁ డక్షక్రీడార్థము మరలఁ బ్రత్యక్షమయ్యె. శకుని మాయలఁగనుఁగొనుటకు ధర్మజునకు శక్తిచాలదు. దుర్యోధనుఁడు 'అక్షక్రీడయందు నోడితి

వేని' నీవును, ద్రౌపదియు, నీయనుజులును, ద్వాదశాబ్దములు వనవాసము నొకవత్సర మజ్ఞాతవాసము, జేయుదుమనియు, నజ్ఞాతవాససమయమున నెవ్వరేనిగుర్తింపఁబడుదురేనిమరలఁ ద్వాదశాబ్దములు వనవాసము నొకవర్ష మజ్ఞాతవాసము జేయుదుమనియుఁ బందెముగట్టవలయున'ని చెప్పెను. ఇందులకు సమ్మతించి ధర్మనందనుఁడు పాచికలను బ్రయోగించి పరాజితుఁడయి అడవి కేగుటకు సిద్ధముగనుండెను. ఆనందపరవశుఁడగుచు దుశ్శాసనుఁడు భీముని పశువా! పశువా!' యని మాటిమాటికిఁ బలుకుచు ద్రౌపదినిఁ జూచి 'పాండవులకుఁబునరుద్ధతికలదని కలలోనయినఁ దలఁపకుము. ఇక దుర్యోధనుని గృహమునకేగుము' అని వదరుచు నర్తనాంగవలెఁ బేరోలగమున నాట్యము సలిపెను. 'మిమ్ముఁబరిమార్చుటకు భీముఁడున్నాఁడని మఱవకుమ'ని వృకోదరుఁడాడిన పలుకులకు ధార్తరాష్ట్రుల మనంబుల భయముతోఁచెను; భీష్మకృపాశ్వత్థామాదులు ద్రోణపక్షాశ్రితులని ఎఱిఁగి సుయోధనుఁడు ముందుగా ద్రోణుని పాదములపైఁబడెను. వాసుదేవ ప్రేరితుఁడగు ద్రోణుఁడు 'ఏను విప్రుఁడనయ్యు నీకొఱకు నస్త్రముబట్టెద, కృపాశ్వత్థామలు మద్వశమున నున్నారు. కాని మీయందఱు భీమనామక సింహముఖముఁ జొఱకుండ హరించుటకు బ్రహ్మరుద్రాదులకునయిన మలవికాదు. జయాజయము లీశ్వరాధీనములనుచు సుయోధనాదుల నోదార్చెను. 'నాగదకు ధార్తరాష్ట్రులను బలిగానర్పించెద' నని భీముఁడును 'ధార్తరాష్ట్రుల భార్యలు ముక్తకేశలయి విలపించుటకుఁ గాలమాసన్నమగుచున్నద'ని ద్రౌపదియు, 'శత్రుసేనలనెల్ల దునుమాడెద' నని పార్థుఁడును స్పష్టముగాఁబలికి కృష్ణుని మదిఁదలంచుచు ధర్మరాజు వెంట వనమునకేగిరి. కుంతిని విదురగేహమున నిలిపిరి.

అధ్యాయము 22.

పాండవులు కిర్మీరారణ్యము బ్రవేశించిరి. నరభక్షకుఁడగు కిర్మీరునిఁబట్టి భీముఁడు హతముచేసెను. గుహాలలో డాగియున్న

మునివరులు సంతోషమున ననేకయతివర సమేతులయి పాండవులక
డ కేతెంచిరి. అభ్యాగతులకు భోజనమెటుల సిద్ధించునోయని ధర్మ
నందనుఁడు వ్యాకులిత హృదయుఁడగుచు నారాయణునిఁ బ్రార్థిం
చెను. 'ఈరత్నపాత్రము చింతామణివంటిది. వలయుపదార్థములనొ
సఁగున' నిసూర్యనారాయణుఁ డానతిచ్చియదృశ్యుఁడయ్యె. మునివ
రులందఱు బహుదీర్ఘకాలము మృష్టాన్నముల్ గుడుచుచు సత్కథ
ల నుపదేశించిరి.

విదురుఁడు ధృతరాష్ట్రునివద్దఁజేరి 'పాండవుల నిలువెడలఁగొ
ట్టుట న్యాయముకాదని 'ని మెల్లనఁబలికెను. నీదుష్టవర్తనము నేనె
ఱుఁగుదును నాపుత్త్రులయెడలఁ బ్రీతిలేకుండెనేని లేచిపొమ్ము. ఇట్టి
మృష్టాన్నము వేఱొకచోట లభించునని తలఁపకుము. కాయలఁ
గసవులఁదినుచుఁ బాండవులన్నమునకు ముఖమువాచియున్నార'ని
ధృతరాష్ట్రుఁడు మండిపడెను. విదురుఁ డతిరయమునఁ బాండవుల
కడకేఁగి సుఖముగానుండెను. విదురవియోగ సంతప్తహృదయుఁడ
యి ధృతరాష్ట్రుఁడు మరల సంజయునిఁ బుత్తెంచి విదురుని రావిం
చెను. వ్యాసుఁడువిచ్చేసి 'నీకొమరులు పాండవవధకై యత్నించు
చున్నారు. అతిరయమున వారింపుము దుఃఖముల పాలగుదువ'ని
ధృతరాష్ట్రునకు బోధించెను. 'నాకు, నాపుత్త్రులకును బుద్ధిజెప్పు
టకు నీవు సమర్థుఁడవ'ని ధృతరాష్ట్రుఁడు పలికెను. మైత్రేయుఁడు
విచ్చేయునని చెప్పి వ్యాసుఁ డదృశ్యుఁడయ్యె. భీమకృత కిర్మీరవ
ధాది మహాకార్యములనుగూర్చి సంస్తవించుచు మైత్రేయుఁడు
పాండవులకు రాజ్యమునర్పింపుమని ధృతరాష్ట్రాదులకు బోధించెను.
దుర్యోధనుఁడు 'రాజ్యము నర్పించన'ని పలికి, ఊరువులపైఁ గొట్టు
కొనెను. 'ఊరుభేదనమే నీకుఁదగినశిక్ష' యనుచు మునివరుఁడు శపించి
'రాజోత్తమా! నీకొమరుని గర్వము జూచితివికద! నీవయినబుద్ధి దె
చ్చుకొనుమ'ని చెప్పి మరలిపోయెను. సత్యాసమేతుఁడయి కృష్ణుఁ
డును, పాంచాల ముఖ్యులును వనమునకేతెంచిరి. పాంచాలపుత్త్రి

క వాసుదేవుని పాదములపైఁబడి 'దేవా! నీవు స్వతంత్రుఁడవు, నిత్యుఁడవు, సర్వమునకుఁ బ్రభుఁడవు; సద్గుణపరిపూర్ణుఁడవు; చిదానందైకదేహుఁడవు, బ్రహ్మరుద్రేంద్రాది సమస్తబృందారక వంద్యుఁడవు; అచ్యుతుఁడవు, అఘటనాఘటన సమర్థుఁడవు; ముక్తజనాశ్రయుఁడవు. ఏనుసర్వదా నీచరణములే గతియని నమ్మియున్నదానను. ధార్తరాష్ట్రులవలనఁ గేశాపకర్షణ వస్త్రాపకర్షణాది సమస్తబాధల ననుభవించితిని. నీశరణుజొచ్చితిని. ననుఁ గాచిరక్షింపుమ' ని విలపించెను. ద్రౌపది వారినిఁ దక్క నన్యులను యాచింపనొల్లదు. 'అక్కా! సర్వము విదితమయ్యె. ఘోరసంగ్రామమున ధార్తరాష్ట్రులు భీమునిచే హతులగుదురు. శత్రుభార్యలు ముక్తకేశలయి, విగతప్రాణులయిన పతులను గాగలించుకొని విలపించెదరు. కండ్లారఁ జూచెదవు. దుర్యోధనులకుఁ బాపాభివృద్ధి కావలయునని, అక్షక్రీడా సమయమున నుదాసీనుఁడనయితిని. భక్తపరాభవమును సహింపనోపక వస్త్రాపకర్షణ సమయమునలోకమచ్చెరువొంద నక్షయంబులగు వస్త్రములనొసఁగితిని. మత్పురీప్రధర్షణార్థము సాల్వుఁడేగెనని నారదుఁ డింద్రప్రస్థమునఁ జెప్పినపలుకుల నాలించితివి కద. ద్వారకలోఁ గొంత భాగము సాల్వుఁడు నాశనముచేసెను. నన్నుఁ జూచి సౌభ విమానారూఢుఁడయి సాల్వుఁడు గగనమార్గమున సాగరములఁ దాటిపోవుచుండెను. ఘోరసమరమునఁ జక్రముచే సాల్వుని దునుమాడి విమానమును నాశముచేసితిని. అర్ధాన మీరు వనవాసము ప్రాప్తించె' నని కృష్ణుఁడును సత్యయు పలికిరి. ధృష్టద్యుమ్నుఁడు భాగినేయులఁ దోడ్కొని పాంచాలనగరమున కేగెను. ధృష్టకేతుఁడు సహోదరినిఁ దోడ్కొనిపోయెను. సుభద్రాభిమన్యులను రథముపై నిడికొని కృష్ణుఁడు ద్వారక బ్రవేశించెను.

అక్షక్రీడయందోడితిన ధర్మనందనుఁడు చింతాక్రాంతుఁడయి ద్రౌపదిని భ్రాతృభార్యా పదముననునిచి, అనుజులు భుజించిన వెనుకఁ గుడుచుచుండెను. సంవత్సరాంతమున భీముఁడు 'ధర్మజుఁ డతి

మూర్ఖవ స్వభావముఁ గలవాఁడు. వైరాగ్యమునే బోధింపును. నీవేగి
దీనాలాపములఁ బలికితివేని, అతనికి రాజ్యముపై నాశపుట్టును.
యుద్ధమే నిశ్చయము. అగ్రజుని యాజ్ఞఁ గైకొని యుద్ధమునకు సిద్ధ
పడవలయును. సర్వత్ర క్షమ కర్తవ్యము కాదనియు, దుర్జనులయెడల
జాలిఁదలఁచుట నరపాలకునకుఁ దగదని శాస్త్రనిర్ణయము కలదని
యు, ధార్తరాష్ట్రులను బరిమార్చి రాజ్యము దెచ్చి భీముఁ డర్పిం
పుననియు మనమున నాత్తుకొనునటులఁ' బలుకుచుండుము 'అని ద్రౌ
పదినిఁ బుత్తెంచెను. ద్రౌపది 'దేవా! నిర్వీణ్ఖులయి యుండటకుఁ
గారణమేమి? అక్షద్యూతా పరాధమునకుఁ జింతింపఁబనిలేదు. కష్ట
ములకు లోనయితిమని స్వధర్మముల నుద్యజించుట కేవల మనుచిత
ము. దుష్టశిక్షణము శిష్టరక్షణము నరపాలురకు విహితధర్మములు
నరపాలకునియందు విష్ణ్వావేశమున్నది. సర్వత్ర క్షమ నుపయో
గించుట భూనాయకునకుఁ దగదు. మీ రెఱుఁగని ధర్మములున్నవా?'
యని మెల్లన విన్నవించెను. 'భూపాలురకు క్షమయే భూషణము.
క్షమచేఁ గదా సర్వప్రపంచము సురక్షితమయి యున్నది. సుఖదుః
ఖజన్మాదులు స్వస్వయోగ్యతకుఁ దగినటుల సిద్ధించున' ని ధర్మజుఁ
డు బోధించెను. ద్రౌపది 'దేవా! నా నాడుదానను. వాదమునకు
బటుకాదు. సజ్జనాసజ్జనాత్మక సమస్త ప్రాణిగణములయందు క్ష
మయే ప్రయోగార్హ ధర్మమాయెనేని, రాజుచేఁ జేయఁబడఁదగిన
పనిలేమియుండును? దుష్టులు క్షమార్హులయినచో నరపాలకునకు విహి
తంబగు దుష్టశిక్షణ మెటులనమరూడును? రాజని యొకఁడుండవ
లసిన పనిలేదు. చంద్రుఁడు లేని రాత్రివలె రాజులేని రాష్ట్రమందు
లోకయాత్ర సిద్ధించుట దుర్లభము. రాష్ట్రమంతయు కుత్సితపురు
షులచే జారచోరులచే బాధింపఁబడును. కాష్ఠాదికము పురుషవశ
మున నుండుకైవడి, సమస్తజగత్తు విష్ణ్వధీనమునను న్నది. పురుషుఁ
డు విష్ణ్వవశవర్తుఁడయ్యు, పురుషప్రయత్న మజాగళస్తనమువలె వ్య
ర్థమునఁ జెల్లునా? భగవదాజ్ఞచేఁ 'బురుషుఁడు కర్మలఁ జేయుచు తన

నుగుణ్యా సుఖదుఃఖముల ననుభవించవలయు. పురుషకృత కర్మఫల భోక్తృత్వము పురుషునియందును, కర్తృత్వ మీశ్వరునియందునున్నది. ఈశ్వరునకుఁ గర్మఫల భోక్తృత్వము కలదని తలఁచుట శాస్త్రవిరుద్ధము. పౌరుషము వ్యర్థమగునేని 'అహరహస్సంధ్యాము పాసీత (ప్రతిదినము సంధ్యావందనము చేయవలయు) 'నసురాంపిబేత్ (కలుద్రాగఁదగదు) నపరదారాన్ గచ్ఛేత్ (పరదారల నంటకుము) అనెడు వేదోదిత విధినిషేధము లెవ్వనికొఱకుఁ జెప్పఁబడెను. విధినిషేధములకుఁ బ్రామాణికత్వ మన్నిమతములవా రంగీకరించెదరు. విధినిషేధ జ్ఞానాశ్రయుఁడగు జీవుఁడు కర్తయని సిద్ధాంతమున్నది. విధినిషేధ గోచరత్వమీశ్వరునియందమరియుండినను భగవంతునకుఁ బుణ్యపాప లేపమావంతయును లేదని ఎఱుఁగవలయు. ఈశ్వరుఁడు సర్వస్వతంత్రుఁడు; ఇందువలన నీశ్వరుఁడు సర్వజ్ఞుఁడనియు, జీవుఁడు కించిజ్ఞుఁడనియుఁ దేలుచున్నదని మెల్లనఁబలికెను. 'కుతర్కము నాశ్రయించి భగవంతున కస్వతంత్రమును స్థాపించుచుంటివి. స్త్రీలకింత వాచాలత తగద' ని ధర్మజుఁ డాక్షేపించెను. 'క్షమమీకు సహజధర్మమే కదా' యని ద్రౌపది చిఱునగవుతోఁ బలికెను. అంతట భీముఁడే తెంచి 'సర్వకర్తృత్వము సర్వస్వతంత్రత్వ మీశ్వరునియందమరియున్నవనుటకు సందియము లేదు; కాని జీవునకుఁ గర్తృత్వము కలదనువాక్య మసత్యము కాదు. హరిసర్వజ్ఞుఁడు, జీవుఁడు కించిజ్ఞుఁడు, పురుషుఁడు స్వవర్ణాశ్రమ విహితకర్మల ననుష్ఠించవలయు. అధిక ప్రయత్నము చేసయిన నిషిద్ధకర్మలను ద్యజించవలయు. జీవకర్తృత్వమందుఁ బ్రత్యక్షమే ప్రమాణము. గమనాది నానా[illegible]వకర్మ పురుషునకు విహితంబయియున్నది. ఏఁబోవుచున్నాను, ఏఁజేయుచున్నానన్నెడు ప్రత్యక్షసిద్ధ వ్యవహారములున్నవి. కర్మారంభమునకు భగవత్ప్రేరణయే ముఖ్యకారణమని బుధుఁడనుమానముచే గ్రహించి సద్గతులనందును. కర్తృత్వమంతయు భగవంతునియందున్నదనియెడువానికిఁ గర్తృత్వమేమియును లేదనియెదలఁచి విహితకర్మలఁ

ద్వేషించిన పురుషుఁడు భ్రష్టుఁడయి నారకలోకముల కేఁగును. 'అంకురాదికం సకర్తృకత్వాత్, కార్యత్వాత్ ఘటవది' త్యాద్యనుమానప్రమాణముచేతను, 'కుర్వన్నేవేహ కర్మాణి' త్యాది శబ్దప్రమాణముచేతను స్వవిహిత కర్మాచరణమందుఁ బ్రవర్తించవలయును. ఈశ్వరునకు స్వతంత్రకర్తృత్వము, జీవునకుఁ బరతంత్ర కర్తృత్వము విహితముగాఁ జెప్పఁబడెను. జీవునకు సర్వకర్తృత్వ మున్నదని తలంచితిరేని, ఈశ్వరకర్తృత్వమునకును స్వతంత్రత్వమునకును హానివచ్చును. అనుమానశబ్దప్రమాణములువ్యర్థములగును. ప్రత్యక్షానుమానశబ్దాత్మక ప్రమాణత్రితయానుగామివయి భగవత్తోషణార్థము విహిత కర్మలఁ జేయుచు నిషిద్ధకర్మలఁ బరిత్యజించవలయు. స్వభావాఖ్య యోగ్యత సర్వజీవగతంబయి, నిత్యమయి, యనాదియయియున్నది. శైవాలమువలె ననివార్యమగుటవలన దీనికి హఠమనినామ మిడిరి. నానావిధకర్మప్రవర్తనమందు జ్ఞానులకు నజ్ఞానులకును హఠము ముఖ్యకారణము అనాద్యదృష్టము ద్వితీయకారణము. యోగ్యతాదులు జీవప్రవృత్తికరణములగుటవలన భగవంతున కస్వాతంత్ర్యమే కాని స్వాతంత్ర్యమెటుల సిద్ధించునని శంకచేయవలదు. సంసారావస్థయుండేమి, ముక్త్యవస్థయుండేమి యోగ్యతాదులుభగవదధీనములే. జీవకర్తృత్వమునకు భగవదధీనతయున్నమాడ్కి భగవంతునకుఁగూడ నన్యాధీనముండునని తలఁచితిరేని, అనవస్థా దోషము సిద్ధించును. శ్రీహరి సర్వజీవులయందు నేకరీతిని బ్రవర్తించుచుండెనేని జీవులకునుచ్చావచఫలప్రాప్తికిఁ గారణమేమని శంకపుట్టును. బ్రహ్మాదికలిపర్యంత జీవులందు హఠాఖ్యయోగ్యత తారతమ్యానుగుణ్యముగ వర్తించును. అధికారభేదమునుసరించి ఫలముసిద్ధించును. యత్నము వినాహఠముకాని కర్మకాని యభివ్యక్తముకాదు. యత్నాదినిష్ఠఫల జనకత్వమునుగూర్చి భగవంతునకు స్వాతంత్ర్యముకలదు. హఠాదికములననుసరించి ఫలములనొసఁగెదనని భగవంతుఁడు సంకల్పించెను. ఏలనిటులసంకల్పించితివని స్వతంత్రునిఁ బ్ర

ఛ్ఛసేయువారెవ్వరు జీవకర్తృత్వసద్భావమువలన నీశ్వరునిచే వర్ణాశ్రమోచితకర్మలు విధింపఁబడెను. శ్రీహరితోషణార్థమ నుష్ఠింపఁబడిన కర్మలవలనజీవులకు స్వస్వయోగ్యతకుఁ దగినచతుర్విధపురుషార్థములు సిద్ధించుటనిక్కము విష్ణుముఖమునవలన విప్రుఁడుజనించెను. జపోపదేశములు, శమము, దమము, క్షమ, ఆర్జవము, తపస్సు శాంతము, జ్ఞానము, ఆస్తిక్యము, అధ్యయనాధ్యాపనములు బ్రాహ్మణునకు విహితములు. బాహువులనక్షత్రియులు పుట్టిరి. బాహుసంబంధకృత్యములగు దుష్టశిక్షణము పాపప్రతీకారణము శిష్టరక్షణముక్షత్రియునకు ముఖ్యధర్మములు. మఱియు, బలజ్ఞానములు, జపోపదేశములు ధృతి, దార్ఢ్యము, జయము దానము మొదలుగ గలబహుకర్మలు క్షత్రియునకుఁ జెప్పఁబడెను. వైశ్యులకుఁ బ్రజావృద్ధియు, కృషివాణిజ్యకర్మలు విధింపఁబడెను. విప్రాదిత్రివర్ణములకు సేవచేయుటశూద్రునకు విహితము. సంతానవృద్ధియు, కృషియు, వాణిజ్యముకూడ శూద్రునకువిహితకృత్యములే. సర్వోత్తమత్వజ్ఞానపూర్వకదృఢస్నేహమే భక్తి: అట్టిభక్తివిప్రాది సమస్తమానవులకుఁ బ్రధానధర్మము. జ్ఞానముయథాయోగ్యముగానుండును. రమాబ్రహ్మాదులకుమూలమయి, యుపదేశస్థానమయి మోక్షప్రదానసమర్థమయి, వెలుఁగుచున్నవిష్ణ్వాఖ్యబ్రహ్మమే సమస్తజనులచేఁ బూజింపఁబడదగినది. మనము దేవతలము క్షత్రియకులమునఁ బుట్టితిమి. విష్ణుతోషణార్థము పాపహననాత్మకక్రియఁ జేసితిమేని, విష్ణ్వనుగ్రహమునకుఁ బాత్రులమగుదుము; ముక్తియందానందవృద్ధియగు. అక్షధూర్తులుపాపులు. పాపులుహంతవ్యులు. అక్షద్యూతమునకుఁ గర్తవ్యతాకత్వమే వేదమునందుఁ జెప్పఁబడెను. ఇయ్యదిగర్హితకర్మ అన్యవశవర్తుఁడవయికారణవిశేషమునసౌబలునితోఁ గూడినిషిద్ధక్రియఁ జేసితివి. ద్యూతమందుఁ బణముగానర్పింపఁబడినరాజ్యము చేతులారఁ జేయఁబడినదానమువంటిదికాదు. చోరాదులకుభయపడి యర్పింపఁబడినధనము, ద్యూతమందుఁబణముగా నర్పింపఁబడినధనము,

మరల భార్యాది బంధుజనముచేనయిన నపహరింపఁబడుటతప్పు కాదని వేదశాస్త్రప్రసిద్ధప్రమాణములున్నవి స్వల్పమాత్రమర్పింపఁబడెనేని దానినిమరల నపహరించుటతగదని పెద్దలునుడివెదరు. మనచేఁబణముగార్పింపఁబడిన బృహద్రాజ్యము స్వల్పధనముకాదు. నీవగ్రజుఁడవనియెంచి యూఱకుంటిని. ఇప్పుడయిన సుయోధనాదులను హతముచేసి రాజ్యముదెచ్చినీకర్పించెద నీవేపాలించుము. సత్యమునకుఁగట్టుపడి ద్యూతకృతవనవాసాది సమయములఁ జెల్లించుటకుఁ దలఁచితివేని ఆమాటజెప్పుము. ద్వాదశాబ్దములతీతములయ్యె. అబ్దమునకుమాససంజ్ఞ వేదమందుఁజెప్పఁబడెను. అజ్ఞాతవాసమొక్కమాసముమాత్రమ వశిష్టమున్నది. మిత్రవర్గమునకుఁ దాపకుఁడవునమిత్రవర్గమునకు నందకుఁడవునగుట ధర్మమా? పారాశరుఁడు నీకొసఁగిన దివ్యదృష్టినిమఱచితివికాఁబోలు!' యనిపలికెను. ధర్మరాజుఁడు 'ప్రతిజ్ఞాబద్ధుఁడనయి ద్యూతమందుఁబ్రవర్తించితిని. ఇప్పుడేమియుజేయనోపను. సత్యమునకుఁ గట్టువడియున్నాను. లోకాపవాదభీరుఁడన'ని మెల్లనఁజెప్పెను. యుద్ధమునకొప్పుకొంటిని. భీష్మద్రోణాదుల నెటులజయింపగలను.' భీముఁడస్త్రములఁబట్టనొల్లఁడు; గురుజనహత్యకొప్పుకొనఁడు. అర్జునుఁడొక్కనివలనఁ గార్యములగునా?' అనుచుధర్మనందనుండు మదిఁగుందుచుండెను. వేదవ్యాసుఁడు విచ్చేసి 'భీష్మద్రోణాదుల నోడించుటకు శైవమ్మంత్రము నుపదేశించెద, దానినిఁబార్థునకుఁజెప్పుమ'ని శలవొసఁగెను. మంత్రపురశ్చరణార్థము విజయుఁడింద్రకీలాద్రికేగి షణ్మాసములుగ్రతప మాచరించెను. మూకనామకరాక్షసుఁడు వరాహరూపమున వచ్చుచుండ నర్జునుఁడుగాండీవముఁబ్రయోగించెను. కిరాతరూపముదాల్చి శివుఁడావరాహమును దఱుముకొనివచ్చెను. 'నేనుతఱుముకొనివచ్చిన వరాహమునుగొట్టుట కిరాతధర్మమా' యని రుద్రుఁడెదిరించెను. అర్జునహస్తప్రముక్తాస్త్రశస్త్రములు వ్యర్థములాయెను. మల్లయుద్ధమునందున సంగతము పరాభూతుఁడయి పార్థుఁడు వ్యాసోదితమంత్ర

ముచే రుద్రుని బుష్పలతోఁ బూజించెను. పుష్పములన్నియు కిరాతుని మూర్ధ్ని భాగమున నలంకరించియుండెను. రక్షింపుమనుచు విజయుఁడు నమస్కరించెను. రుద్రదేవుఁడు ప్రీతుండయి, పాశుపతాస్త్రము నొసఁగెను. భీష్మద్రోణవధార్థము శైవమంత్రమే చాలుననియు, యోగ్యతకుమించిన మంత్రములుపదేశింపఁబడెనేని పార్థుఁడు క్రిందుమీఁదెఱుఁగక సంచరించి భ్రష్టుఁడై పోవుననియు వ్యాసుఁడాలోచించెనని ప్రమాణమున్నది. విజయుఁడైదేండ్లు నాకలోకమున వసించి అనేకాస్త్రవిద్యల నభ్యసించెను. ఊర్వసి, పార్థుని మోహించి పలువిధములఁ బ్రార్థించెను. తల్లివలెనగుదువని పార్థుఁడు నిరాకరించెను. 'షండుఁడవై యుండుమ' ని యూర్వశి శాపమిడెను. ఒక సంవత్సరము మాత్రము షండత్వము సిద్ధించునటుల శక్రుఁడు శాపమున కవధిఁ గల్పించెను. గాంధర్వ వేదమునంతయు ఫల్గుణుఁ డభ్యసించెను.

శ్రీకృష్ణుని యభిప్రాయము నెఱిఁగి రుక్మిణి సర్వాస్త్రవిదుఁడును, సద్గుణగరిష్ఠుడునగు బుత్త్రుని గోరుచు వాసుదేవుని యాచించెను. శ్రీకృష్ణుఁడు బదరికాశ్రమమున కేగి, "సమీచీనజ్ఞాన ప్రబోధకమగు మోహమును సృజించెద. అయథార్థవిపరీతార్థ బోధకములగు శాస్త్రములఁ గల్పింపుమని తొల్లి యానతిచ్చితిని. నీ స్వరూపమును బ్రకటింపుము. అసురులకుఁ దమోలోకము సిద్ధించుటకు నియ్యది ముఖ్యసాధనము. నిన్ను గూర్చి ద్వాదశాబ్దములు తపమాచరించెదనని తొల్లి వరమిచ్చితి" నని పలికెను. శ్వాసవిభాగములచేఁ గల్పితములగు దినములు మాసములు వత్సరములు నొక్క దినములో సిద్ధించునటుల ద్వాదశరాసులందు వరుసగా నా దినమునఁ జరింపుమని శ్రీకృష్ణుఁడు బృహస్పతి కానతిచ్చెను. అద్దాన ద్వాదశవత్సర పర్యంతావధిగల్గ వ్రత మొక్క దినములో సమాప్తమయ్యె. పిదప వాసుదేవుఁడు కైలాసమున కేగి 'పుత్త్రప్రాప్తికై నీవలన వరముఁ గైకొనియెదనని పూర్వమానతిచ్చితిన'ని నుడివెను. ఉమాపతి వాసుదేవుని వివిధప్రకారముల నర్చించి 'దేవా! నీవు సర్వోత్తముఁడవు. మదీయుఁడ

రమాకాంత తత్త్వముననే ప్రద్యుమ్నుఁడు పుడమి పై జనియించెనని హెచ్చరించుటకు నీవే తెంచితివి. ఇతని బిడ్డ బెట్టుమని రతినన్నుఁ బ్రార్థించెను. ప్రాపర్యమునఁ బ్రద్యుమ్నుఁడు కృష్ణునకుఁ బుత్త్రుఁడై పుట్టి నినువరించునని రతిదేవితోఁ బలికితిని. అమరులారా! అనన్యవధ్యుఁడగు వజ్రనాభ దైత్యునిఁ జంపుటకుఁ బ్రద్యుమ్నుని నిజోదరమున నిడికొని వాసుదేవుఁడు విచ్చేసెను. కృష్ణ తేజో వివర్ధిత జ్వాలామాలల చేఁ బ్రద్యుమ్నుఁడు వజ్రాసురుని నెటుల వధించుచున్నాడో చూడుఁడు. ప్రద్యుమ్నుఁడు వాసుదేవుని యుదరముఁ బ్రవేశించుచున్నాడు. ఈ క్షణమున నాతఁడు రుక్మిణీదేవి యందావిర్భవించి యౌవనుఁడయి భాసిల్లెను. ఈతఁడే పూర్వము శంబరుని బరిమార్చెను. హరిమహిమ నెఱుఁగుటకు నేరికిఁ దరముకాద'ని దేవతలకుఁ దెలిపెను.

పౌండ్రకవాసుదేవుఁ డేకలవ్యునితోఁ గూడి ద్వారకను ముట్టడించి నాశము జేయుచుండెను. యాదవులు నిర్విణ్ణులయిరి. బలరామసాత్యకులు విరథులయి నిరాయుధులయిరి. గరుడారూఢుఁడయి కృష్ణుఁడే తెంచెను. హర్షవిస్ఫురితగాత్రుఁడయి బలుఁ డేకలవ్యునిపై గదను బ్రయోగించెను. ఏకలవ్యుఁడు పఱువెత్తి సముద్రమునందు డాఁగియుండెను పౌండ్రక వాసుదేవుఁడు కృష్ణునిచేఁ బరాజితుఁడయి నిజపురమునకేగెను. 'ఏనొక్కఁడనే విష్ణుదేవుఁడను. శంఖచక్రములను నాకర్పించి రక్షింపుమని వేడుకొను"మని శ్రీకృష్ణునకుఁ జెప్పుటకు దూతనంపెను. సంగరమునఁ జక్రమునర్పించెదనని వాసుదేవుఁడు ప్రతివార్తనంపెను. స్వర్ణనిర్మితగారుడ రథారూఢుఁడయి కృత్రిమ చక్రాదిచిహ్నములఁ దాల్చి పౌండ్రకుఁడు కృష్ణునిపై ననేక శస్త్రాస్త్రములఁ బ్రయోగించెను శ్రీకృష్ణుఁడు నిజచక్రముచేఁ బౌండ్రకుని, కాశీభూపాలుని దునుమాడెను. సుదక్షిణుఁడను కాశీరాజపుత్త్రుఁడు కృష్ణవధకై రుద్రుని గూర్చి తపముజేసెను. దైత్యావేశమున రుద్రుఁడు దక్షిణాగ్ని నామకమహాభూత విశేషము నొసఁగెను. సుదక్షిణుఁడీ భూతమును భక్తితో నర్పించుచుండెను. శ్రీకృ

ణ్ణని హింసించుటకు నీభృత్యము ప్రయోగింపఁ బడెను. గత్యంతరా భావమున దక్షిణాగ్ని నామక భూతము వాసుదేవుని చక్రమునకుఁ దా క్కలిడి, మరలిపోయి సుదక్షిణుని, బంధుగులను భస్మము చేసె. అ నంతరము విష్ణుచక్రముతోఁ గలసి వారణాసీపురమును దగ్ధము గావిం చెను. బలుఁడు గోకులమున కేగి నందాదుల క్షేమమును విచారించి రెండునెలలు మధుపానాయత్తచిత్తుఁడయి యుండెను. స్నానార్థము విశ్రాంతికమునకు యమున రాకుండెనని బలుఁడు కుపితుఁడయి లాం గూలము నెత్తెను. భీతినొంది యమున బలుని శరణుఁజొచ్చెను. మైం దద్వివిదులు బలునితోఁ బోరి హతులయిరి. స్వయంవరసమయము న సమస్తనరపాలురు చూచుచుండ సాంబుఁడు లక్షణను(రతీదేవి)బ లాత్కారముగఁ బట్టితెచ్చెను. కర్ణాదివీరులతోఁ గలసి సుయోధనుఁ డు సాంబునిబట్టి బంధించెను. చారులవలన నీవార్తనెఱిఁగి యాదవు లు దార్తరాష్ట్రులను జంపుటకుఁ దలఁచిరి. 'ఏనేగెద' నని బలుఁ డుద్ధవునితోఁ గూడ నా నగరము బ్రవేశించి 'సాంబునిఁ బంధించితి వని విని కృష్ణుఁడు నను బుత్తెంచెను బాంధవమును స్నేహమును దల పించి యాలకింపుమని. కర్తవ్యము నాలోచింపుమ' ని పలికెను. ఎం త చెప్పినను, సుయోధనుఁడు సాంబుని విడుచుటకు నొడఁబడలేఁ డు. బలుఁడతి క్రుద్ధుఁడయి లాంగూలము నెత్తి హస్తినాపురమును గం గయందు నేఁటఁగలిపెదనని కఠినముగాఁ బలికెను. భీతిమాలి సుయో ధనుఁడు వధూవరులను రావించి బలున కర్పించెను

ఉషాకన్య (బాణాసురుని పుత్త్రిక) స్వప్నదృష్టపురుషుని దె చ్చి యర్పించుమని చిత్రలేఖను వేడుకొనెను. చిత్రలేఖనసాధనవ స్త్రములపై సురాసుర గంధర్వ మనుష్యులలో రూపవంతుల యా కృతులను లిఖించి చిత్రలేఖ చిత్రపటములను రాజకన్యకుఁ జూపా లనుపించెను. నిజయోగసామర్థ్యమునఁ జిత్రలేఖ రాత్రికాలమందు న నిరుద్ధునిఁదోడ్కొని వచ్చియర్పించెను. కన్యాగారమున నున్నవాని గాడలగపడెనని దాసీలు బాణునకుఁ దెలిపిరి. బాణాసురుఁడనేక

స్త్రాస్త్రవిద్యలఁ బ్రయోగించి తుదకు నాగాస్త్రముచే ననిరుద్ధునిబంధించెను. ఈవార్తను నారదుఁడు శ్రీకృష్ణునకు విన్నవించెను. ప్రద్యుమ్నబలరామాదులను దోడ్కొని కృష్ణుఁడేతెంచి బాణాసురుని పట్టణమును ముట్టడించెను. శివకేశవులకు ఘోరసమరము జరగెను. శైవజ్వరాభిమానదేవతలు విష్ణుజ్వరాభిమాన దేవతలచే బంధింపఁబడిరి. శంకరుఁడు మూర్ఛిల్లెను. బాణాసురుని సహస్రబాహువులను శ్రీకృష్ణుఁడు ఖండించెను. బ్రహ్మచేఁ బ్రబోధితుఁడయి శంకరుఁడు "బాణుఁడు నాకు ముఖ్యభక్తుఁడు వీనిని రక్షింపుమ' ని కృష్ణునిఁ బ్రార్థించెను. శ్రీకృష్ణుఁడు బాణునకు బాహుద్వయము నొసఁగెను.

—శక్రధనంజయులచే సంప్రార్థితుఁడయి లోమశమహాముని పాండవులతోఁ గలసి సమస్త తీర్థయాత్రలను సేవించెను. స్నానపూజాగత పుణ్యఫలమును శ్రీకృష్ణున కర్పించుటకు ధర్మజాదులు ద్వారక ప్రవేశించిరి. బలరాముఁడు పాండవులయెడల జాలిదలఁచి సుయోధనుని విశేషముగా నిందించెను. 'సకర్ణ ధార్తరాష్ట్రులను హతము చేసి పాండవులకు రాజ్యమునర్పించి అభిమన్యుని రాజప్రతినిధిగా నియమించెద' నని సాత్యకినుడివెను. భీముని ముఖవైఖరిఁ జూచి 'పాండుపుత్త్రులు పరసాధిత రాజ్యకాముములు కారు' ని కృష్ణుఁడు పలికెను.

పాండవులు క్రమక్రమముగా హిమవత్పర్వతమున కేగిరి. పర్వతశిఖర ప్రాంతములందు ద్రౌపది నడువఁజాలకఁ గూరుచుండెను. స్మరణ మాత్రమున హైడింబుఁడు నిజానుచరులఁతోఁ బ్రత్యక్షమయి పాండవులను బదరికాశ్రమమునకుఁ గొంపోయెను. వైనతేయపక్షోద్ధత వాయు ప్రసారములకు హైమకమలమొకటి ద్రౌపదీసన్నిధి యందాకస్మికముగఁ బడెను. దివ్యసుగంధోపేతకమలములఁదెచ్చి యర్పించుమని ద్రౌపది భీముని యాచించెను. భీముఁడతిరయమునఁ బర్వతశిఖరాగ్ర భాగమునకుఁజని ఉద్యదాదిత్యకాంతియుక్తుఁడగు హనుమంతునిఁ దిలకించెను. ఒక్కవ్యాలకూవమునుండి

అవతరించితిమని ఇరువురకును విదితంబె. యుగభేదమునను పరిం
ష్క్రియాత్మకనిష్ఠభావము లేర్పడుననియు మూలరూపనిష్ఠగుణములు యో
గాను సారముగా నవతార రూపములందా విర్భవించుననియు, భ
గవచ్ఛాసన మున్నది. ఈనిర్ణయము విజ్ఞేయేతరవిషయమని యెఱుం
గవలయు. అజ్ఞజనసమ్మోహనార్థము భీమాంజనేయులు సమరక్రీ
డలఁ బ్రదర్శించిరి, ధర్మవృద్ధ్యర్థము భీముఁడశక్తుని వలెనటించి
హనుమంతునివలనఁ జతుర్యుగమహాధర్మములను వాసుదేవాదిచ
తుర్విధభగవద్రూప మాహాత్మ్యములను, శ్రీరామావతారచరితమును
గ్రహించెను. ధనంజయునిధ్వజముపై సర్వదాయుండెదనని హనుమం
తుఁడు భీమునకు వరమునొసఁగెను, సరోవరసంరక్షణార్థము నియో
గింపఁబడిన రుద్రానుచరులనెల్ల నోడించి భీముఁడు దేవయోగ్యపరి
మళమిళిత సౌవర్ణకమలములను జేకొనెను. భీమునిబలపరాక్రమ
ములు లోకవిదితములఁ గావించుటకు ద్రౌపది సౌగంధికార్థము మ
రలయాచించెను. పద్మత్రయసంఖ్యాక రాక్షసులను, సేనానియగు
మణిమంతుని భీముఁడు హతుఁ జేసెనని కుబేరుఁడు దైత్యావేశము
నఁగదమునకుసిద్ధమయ్యె. యుద్ధనిస్వనముల నాలించి ధర్మజుఁడు
ఘటోత్కచునిసహాయమున సరోవరము కడకేతెంచి అగస్త్యముని
దత్తశాపకారణమున మణిమంతుఁడు హతుఁడయ్యెనని కుబేరునకు స
మాధానముఁ జెప్పెను. రాజరాజు సుప్రీతుఁడయి తనయింటఁ గొంత
కాలము పాండవులను నిలిపెను.

'మానవులను లెక్కసేయక నివాతకవచాఖ్యరాక్షసులు బ్ర
హ్మనుగూర్చి తపమొనర్చి సురాసురగంధర్వోరగాదులవలనఁ జావు
లేకుండవరమందిరి. ఈరాక్షసవీరులను బరిమార్చితివేని, నాకు గురుద
క్షిణనొసఁగినట్టుల సంతసించెద' నని శక్రుఁడు పలికి విజయునకుఁ గిరీ
టమును కుండలమును నొసఁగెను. మాతలిగృహీతరథము నెక్కి విజ
యుఁడు నివాతకవచాఖ్యుల నందఱిని బరిమార్చెను. పౌలోమకాలకే
యగణములలోఁ జేరిన రాక్షసులు నరువదివేల మహారథికులు పార్థుని

నై దివ్యాస్త్రములఁ బ్రయోగించిరి. వీరినందఱిని ధనంజయుఁడు పాశుపతాస్త్రమునకు బలిగా నర్పించి సహోదరులవద్దకు నేతెంచెను.

మేరుపర్వత ప్రాంతములందు నాలుగేండ్లు పాండవులందఱుఁ గలిసి వసించి పిదప ఘటోత్కచస్కంధారూఢులయి హిమాలయపర్వతపాదతలమునకు దిగివచ్చిరి. నహుషుఁడజగరరూపముతో నచ్చోటఁ బడియుండెను. వృత్రాసురవధానంతరము శక్రుఁడంబుజనాళములో దాఁగియుండెను. అరాజకము ప్రాప్తించకుండునట్టుల దేవతలందఱు నహుషునకుఁ ద్రిలోకాధిపత్యము నొసఁగిరి. మునికటాక్షమున నక్షయబలము సిద్ధించెనని నహుషుఁడు గర్వించి శచీరమణిని నపేక్షించెను. ఇంద్రుఁడు దూరదర్శి, నహుషునకీ దుర్బుద్ధి పుట్టునని యోజించి శచికి నొక యుపాయమును బోధించెను. 'మహర్షులను వాహకులఁ జేసి శిబికము నెక్కి వచ్చితివేని నిను వరించెద'నని శచి పలికెను. శచీరమణమున పేక్షించుట ధర్మము కాదని వేదములు పలుకుచున్నవని అగస్త్యుఁడు నుడివిన పలుకులకుఁ గుపితుఁడయి నహుషుఁడు మునివరునిఁ బాదముతోఁ దన్నెను. అగస్త్యజటాజూటమందు లీనుఁడయి యున్న కమలాసనుఁడు ప్రత్యక్షమయి 'అజగరరూపముతోఁ బడియుందువు. ద్వాపరమున మహాబలాఢ్యుఁ డొకఁడు నీచేఁ బట్టుపడి, నీపోబలమునంతయు నాకర్షించును. ధర్మవేత్తయొకఁడు వచ్చి నీవడిగిన ప్రశ్నలకు సమాధానములఁ జెప్పును. అప్పుడు శాపవిముక్తుఁడ వయ్యెదవని శాపము బెట్టెను. ధర్మవృద్ధికొఱకుఁ జేయఁబడిన వృత్రవధవలన నింద్రునకుఁ బాపలేపము లేదని శాస్త్రము చెప్పుచున్నది. ఇట్టి కర్మచరణము దేవతలకును మునులకును విహితమయియుండును. ఈన్యాయము మనుజులకు వర్తించదు. నహుషనిష్ఠతపోబలహరణార్థము భీముఁడొకదినమున నజగరవశమునఁ జిక్కెను. అజగరమునకుఁ బూర్వజన్మజ్ఞానముండెను. విప్రులకును, క్షత్రియులకును విద్యోపజీవనము కేవలము నిషిద్ధము. అద్దాన భీముఁడు నహుషకృత ప్రశ్నలకుత్తరములఁ జెప్పక మాఱుమూఁగెను. తపోబలము తగ్గినకొలఁది

నహుషునకు శ్రమయధికమగుచుండె. ఆశ్రమమునందు దుశ్శకునము లగపడెను. అనుజులనుదోడ్కొని ధర్మజుఁడేతెంచి భీముఁడజగరముచేఁ బట్టుబడెనని చింతనొంది, శాస్త్రస్నేహాను బుద్ధుఁడగుచు నహుషకృత ప్రశ్నలకు సమాధానములఁ జెప్పెను. నహుషుఁడు శాపవిముక్తుఁడయి తొంటిరూపముదాల్చి స్వర్లోకమున కేగెను.

సత్యాసమేతుఁడయి శ్రీకృష్ణుఁడు పాండవుల కడకేతెంచెను. లోకశిక్షణకొఱకు ద్రౌపది స్త్రీధర్మములనుగూర్చి సత్యభామకు విన్నవించెను. శ్రీకృష్ణుఁడు ద్వారకకు మరలిపోయెను.

పాండవులొకదినమున మృగయార్థము వనాంతర్భాగముల కేగిరి. ద్రౌపది యుఁబరిచారికయుమాత్ర మాశ్రమమున నుండిరి. ధౌమ్యుఁడును వనములో విహరించుచుండెను. అనేకసేనలతోఁగూడి సైంధవుఁడు వనవిహారములు సలుపుచుఁ బాండవుల యాశ్రమమునకువచ్చి ద్రౌపదినిఁజూచి కామపీడితుఁడయి దూతనుబుత్తెంచెను. ఛీపొమ్మని దూతను ద్రౌపది వెడలగొట్టెను సేనానుల సహాయమున జయద్రథుఁడు ద్రౌపదిని రథముపైనిడికొని పఱువెత్తుచుండెను. ద్రౌపది ఎలుగెత్తి ధౌమ్యుని బిలుచుచుండెను. ధౌమ్యుఁడు 'భీమాభీమా' యని కేకలిడెను. పాండుపుత్త్రుల సింహనాదములనాలించి ద్రౌపది అతిసాహసమున రథోపరిభాగమునుండి దుమికెను. ధౌమ్యుఁడు ద్రౌపదిని దోడ్కొనివచ్చి ధర్మజున కర్పించెను. భీమార్జునులు కోటికాశ్యుని బరిమార్చి సైంధవసేనలను నాశముచేసిరి. భీముఁడు సైంధవునిఁబట్టి ఈడ్చుకొనివచ్చి ద్రౌపది పాదసమ్ముఖమ్మునఁ బడవైచెను. 'అమ్మా నీవు నాకుఁదల్లివి. పాండవులు నాకుఁదండ్రులు. రక్షింపుమ' ని సైంధవుఁడు విలపించెను. జాలినొంది ధర్మజుఁడు 'వీనిని విడువుమ' ని భీమున కానతిచ్చెను. భీముఁడు సైంధవునిఁ బంచచూడునిగావించి విడిచెను. జయద్రథుఁడు రుద్రునిగూర్చి తపమాచరించి పార్థేతరుల నరికట్టుటకు వరములనందెను.

పౌండరీక యాగవ్యాజమున నాగపురమునకుఁ బాండవుల రావించి ద్రౌపదిని మరల నవమానించుటకు దలఁచి దుర్యోధనుఁడు దూతను బుత్తెంచెను. 'యుద్ధాఖ్యమఖమునందు, నీమువ్వను బ్రోచెదము' ని భీముఁడు దుర్యోధనునకుఁ బ్రతివార్త నంపెను.

సుయోధనాదులు స్వస్వభార్యలతోఁ గలసి కాంచనరత్న ఖచితస్యందనములనెక్కి ద్రౌపది నవమానించుటకు గజతురగ పదాతులతో ద్వైతవనము ప్రవేశించిరి. దుర్యోధన తేజోభంగార్థము శక్రుఁడు చిత్రసేనున కపరిమిత బలసామర్థ్యముల నొసఁగి సుయోధనాదులఁ బట్టి బంధింపుమని ఆనతిచ్చెను. అనేకకోట్లగంధర్వులనుదోడ్కొని చిత్రసేనుఁడు ద్వైతవనాంతస్థ సరోవరముఁజేరి ధార్తరాష్ట్రులరాక కెదురుచూచుచుండెను. సుయోధనానుచరులు గంధర్వులఁ బిలకించి 'మహారాజాధిరాజగు సుయోధనుఁడు స్నానార్థము వచ్చుచున్నాడ' ని నుడివిరి. 'అల్పసారుఁడగు సుయోధనునకు దాసులయి పుట్టుటకు మీనొసట వ్రాయఁబడెను. దుర్యోధనుని మించిన రారాజులనేకులు శక్రునకు సపర్యలఁ జేయుచున్నార' ని గంధర్వులాక్షేపించిరి. క్రుద్ధుఁడయి సుయోధనుఁడు గంధర్వులపై శరఘ్నులఁ బ్రయోగించెను. స్వాధిక్యప్రదర్శనార్థము కర్ణ దుశ్శాసనాదులు నయితము బాణవృష్టులఁ గురిపించిరి. గంధర్వులకుఁ గ్రమక్రమముగా బలమధికమయ్యె. శాపకారణమునఁ గర్ణుఁడు చిత్రసేనునకునోడి భగ్నయానుఁడయి వికర్ణుని రథముపైనెక్కి సిగ్గుచేవ తలఁగిపోయెను. విలాసార్థము క్షణకాలమాటలాడి చిత్రసేనుఁడింద్రజాలవిద్యలఁ బ్రయోగించి సుయోధనునిమోహించి శక్రదత్తవైకృత పాశములచే నందఱిని బంధించి గగనమార్గమున నేగుచుండ మంత్రులు పాండవులచెంతకుఁజని 'ధార్తరాష్ట్రులను భారిభార్యలతో బంధించి గంధర్వులంబరవీథినిఁ గొంపోవుచున్నార' ని ధర్మజుని పాదములకు మ్రొక్కిరి. భీముఁడు 'దివ్యదృష్టిచే నంతయు దెల్లమాయెను. మనకుఁ బ్రాప్తించిన యవమానమున నేమియును లేదు.

ఊఱకుండుమ'ని పలికెను. శరణాగతులనుగూర్చి ఎగ్గులాడుట తగదని చెప్పి ధర్మజుఁ డనుజులను బుత్తెంచెను. చిత్రసేనాది గంధర్వులేతెంచి దుర్యోధనుని దుష్టవర్తనమునుగూర్చి ధర్మజునకు విన్నవించిరి. సుయోధనుఁడు లజ్జావనత ముఖుఁడయి కూరుచుండెను. పాండవానుగ్రహమున సుయోధనాదులు బంధవిముక్తులయి మరలిపోయిరి. మార్గమధ్యమున సుయోధనుఁడు కర్ణునవలోకించి 'నీవేగినవెనుక నాకీగతి ప్రాప్తించెను. నేనిక నాగపురమునకుఁ బోవనొల్లను. దేహముద్యజించెద' నని ప్రాయోపవిష్టుఁడయ్యె. కర్ణ సౌబలు లెంత యూఱడించినను సుయోధనుఁడు కదలఁడు మెదలఁడు. నిశీథసమయమున హోమక్రియలు ప్రారంభింపఁబడెను. శుక్రనిర్మితకృత్తి ప్రత్యక్షమాయెను. కృత్తిసహాయమున దానవులు సుయోధనునిఁ బాతాళమునకుఁ గొంపోయి 'శంకరుఁడు నీకు వజ్రకాయము నొసగెను. నీవవధ్యుఁడ వజేయుఁడవు. దేవతలందఱు కలసి వరముల నిచ్చినకతనఁ జిత్రసేనుఁడు నిన్నోడించెను. పాండవులను బరిమార్చుటకు నీకుశక్తి నొసఁగెదము. నరకాసురుఁడు కర్ణునావేశించియుండును. అతఁడు కృష్ణార్జునుల రూపుమాపు జేయఁగలఁడు. భీష్మాదులయందు మేమావేశించి యుండెదము. ఈపలుకు లతిరహస్యములు'ని బోధించి దుర్యోధనుని యథాస్థానమునకుఁ దెచ్చివిడిచిరి. 'కవచకుండలము లున్నంతవఱకు సూర్యపుత్త్రునకుఁ జావులేద'ని శక్రుఁడు మదినెంచి విప్రవేషముదాల్చి కవచకుండలములకొఱకు యాచించెను. తడవుసేయక సూర్యపుత్త్రుఁడు కవచకుండలములను శక్రునకర్పించెను. పార్థునిఁ దక్క నన్యులనుజంపుటకు శక్తి నొకదానిని శక్రుఁడు కర్ణునకొసఁగెను.

'అరణీసహితభాండము (అగ్న్యాధారకాష్ఠసహిత పాత్రవిశేషము) మృగముచే నపహరింపఁబడెను. విప్రత్వమునకు హానివచ్చెనని ద్విజుఁడు పాండవాశ్రమమునకేతెంచి మొఱపెట్టుకొనెను. భీమార్జున నకులసహదేవులు వనమెల్ల బరిశోధించి విసుగునొంది, తృషారు

లయి ఒక సరోవరమునందుడిగిరి. ధర్మదేవత 'మదీయ ప్రశ్నలకుత్తరములఁజెప్పి పిదప జలపానముజేయుఁడ' ని యదృశ్య రూపమునఁ బలికెను. విద్యోపజీవనము క్షత్రియునకు గర్హితము. బలజ్ఞానములందు భీమార్జునులు యమునికంటె నూరురెట్లధికులే. రవరూపమునఁ బుడమిపైఁ జరించుచున్నంతవఱకు మానుషధర్మమునాశ్రయించి యుండనగునని దేవతలకు శాస్త్రనిర్ణయము. ఈనిర్ణయము శ్రీవారి విషయమునందుమాత్రము వర్తించదు. క్షాత్రధర్మమే రక్ష జేయుంబని భీమాదులు యమునిలెక్కసేయక జలములఁద్రావి మూర్ఛాగతులయిరి. హర్యనుగ్రహమున ముహూర్తకాలము ధర్మదేవత కధికబల మమరియుండెనని పద్మపురాణమునందున్నది. ధర్మజుఁడు భీతుఁడయి సరోవరముఁజొచ్చెను. 'సరోవరమును దాయకుము. ఏనడిగిన ప్రశ్నలకు సమాధానములఁ బలుకుమ' ని బకము పలికెను. భ్రాతృవిమోచనాభి కాంక్షచే ధర్మజుఁ డాప్రశ్నలకు సదుత్తరములఁజెప్పెను. 'అనుజులలో నొక్కనినిచ్చెదన' ని యముఁడు పలికెను. 'నకులుఁడున్నాఁడ' ని ధర్మజుఁడు చెప్పెను. యముఁడు 'రాజ్యలాభమునకు ముఖ్యకారణభూతుఁడగు వాయుజుని విడనాడి చేతఁగాని నకులునికొఱకు యాచించుటతగునా'యని యాక్షేపించెను. ధర్మజుఁడు 'దేవా! మాద్రీపుత్రుని విడనాడి కుంతీపుత్రునకై యాచించుట ధర్మముకాద'ని విన్నవించెను. యముఁడు ప్రత్యక్షమయి 'నీధర్మబుద్ధికి సంతసించితిని. యథేష్టరూప సంసిద్ధికై మీకు వరముల నొసఁగెద. నీయనుజులను దోడ్కొనిపొమ్ము. అరణిని విప్రునకర్పింపుమ' ని పలికి యదృశ్యుఁడయ్యె.

అధ్యాయము 23.

అజ్ఞాతవాసమునకు సమయము ప్రాప్తించెనని పాండవులుధౌమ్యాదులను విసర్జించి, విరాటనగర బాహ్యప్రదేశమున శమీవృక్షమునందు నిజాయుధములనుదాచి, ఛన్నరూపములతోఁ బురముఁజొచ్చిరి. యతివేషమును ధర్మజుఁడు, సూదవేషమును భీముఁడు,

బృహన్నలరూపమును విజయుఁడు, సూతగోపాలకుల వేషములను
నకులసహదేవులు గంధకస్త్రీరూపమును ద్రౌపదియుఁ దాల్చిరి. క్ష
త్రియునివలన బ్రాహ్మణ స్త్రీయందుఁ బుట్టినవాఁడు సూతుఁడు;
సూతుఁడే రథికుఁడు. వైశ్యునివలన శూద్రస్త్రీయందు జనించిన
వాఁడు గోపాలకుఁడు. సూతునివలనఁగాని క్షత్రియునివలనఁగాని
వైదేహియందుఁ బుట్టినవాఁడు సూదుఁడు; ఇతఁడు పాకకర్త. వైది
కవ్యవహారములందు భీమునకు జ్ఞానాధిక్యము కలదని జగద్విదితమయి
యుండె. తలుచుపాచకునకే విద్దెలునబ్బవు. మఱియు గృహస్థు
నకును విశేషముగ క్షత్రియునకును పరపాకము నిషిద్ధము. కావున
భీముఁడు పాచకుఁడయ్యె. భర్తృసాధర్మ్యము స్త్రీలకు విహితమగు
టవలన ద్రౌపది శూద్రస్త్రీ వేషమును బూనెను. శాపకారణమున
విజయునకు షండత్వము సిద్ధించెను. అఖిలవర్ణాశ్రమ పూజ్యుఁడు
యతివరుఁడగుట వలన ధర్మజుఁడా వేషముదాల్చె, అభ్యాసము లేని
విద్య నశించిపోవునని అక్షక్రీడాసక్తుఁడయి యుండెను. వేదద్రష్టలకు
ను, బుధులకును సర్వము స్వీయంబె. మఱియుఁ బాండవులు విరటు
ని హృదయాంతర్వర్తియగు శ్రీహరిని సేవించిరని చెప్పఁబడెను.

ఎల్లరాజ్యములలోని మల్లులనోడించిన మల్లుఁడొకఁడు విర
టుని సన్నిధికేతెంచి మల్లుల పైఁ గదనమునకుఁ గాలుద్రవ్వెను.
మల్లులందఱు భీతులైరి. మల్లయుద్ధనైపుణ్యమును చిత్రవిచిత్ర
మార్గములఁ బ్రదర్శించి భీముఁడు మనమునఁ గృష్ణునకు నమస్క
రించి మల్లుని బరిమార్చెను. పదినెలలు గడచినవెనుక కీచకుఁడను
మత్స్యభూపతి (విరటుని శాలకుఁడు) సుదేష్ణను జూడవచ్చెను; సై
రంధ్రినిఁ జూచి మోహించి పలువిధములఁ బ్రార్థించి తుదకు విఫల
మనస్కుఁడయి సుదేష్ణను శరణుజొచ్చెను. రాజభార్య దూతికాభా
వము నాశ్రయించెను. ఈవృత్తాంతమునంతయు సైరంధ్రి భీమున
తోఁ జెప్పెను. 'ఆయింటనున్న సురనిటుఁ దెమ్మ'ని సుదేష్ణ పలికెను.
కీచకుఁడచ్చోటడాఁగియుండి ద్రౌపదినిఁ బట్టుకొనెను. కీచకునిఁబాఱ

ప్రహారములచే మూర్ఛిలఁగొట్టి సైరంధ్రి సభాస్థలి కేతెంచెను. సైరంధ్రి మనంబున నాదిత్యాంతర్గత నారాయణుని స్మరించుచుండెను. సూర్యనారాయణుఁడు హేతినామక గంధర్వుని బుత్తెంచెను. అతఁడదృశ్యుఁ డయియుండె. కీచకవధకొఱకు వాయుదేవుఁడు కీచకునియం దంతకుమున్నె ప్రవేశించియుండెను నిశీథసమయమున శూన్యాగారమునకు రమ్మని సైరంధ్రి కీచకునకుఁ దెలిపెను. భీముఁ డచ్చోట డాగియుండి కీచకునిఁ బరిమార్చెను. కీచకానుజులు నూటయార్గురును బయలువెడలి సైరంధ్రిని, కీచకదేహముతోఁగట్టి, దహనము చేయుటకుఁ దలఁచిరి. అందఱిని భీముఁ డంతమొందించెను. సుధేష్ణ 'ఇక శాంతినొందుము' ని సైరంధ్రిని వేడుకొనెను. 'పదమూఁడుదినములు మమ్ముఁగాపాడుమ' ని సైరంధ్రి విన్నవించెను.

పాండవులజాడల నెఱుఁగుటకు చారులు దేశములెల్లఁ బరీక్షించి ఎచ్చోటఁ గానఁబడలేదనిచెప్పి ప్రస్తావవశమునఁ గీచకవధను గూర్చి దుర్యోధనునకు విన్నవించిరి

విరాటనగర బాహ్యప్రదేశమున నొకరాత్రి, సుయోధనాదులు గుమిగూడి 'కీచకబకకిర్మీర కంసమాగధులు హతులయిరి. విరటునిజయించుట కిదిముఖ్యసమయము. పాండవులిచ్చోట నుండిరేని తప్పక మనకంటఁబడుదుర' ని రహస్యమున నాలోచించి ప్రాతఃకాలమున విరటునిగోవులఁ బట్టుకొనిరి. పార్థగృహీత రథమునెక్కి, ఉత్తరుఁడు కదనమునకువచ్చి భీష్మద్రోణులఁజూచి భీతుఁడయి పఱువెత్తసాగెను. శమీవృక్షాగ్రభాగమునుండి గాండివమును హనుమదంకిత ధ్వజమును గైకొని విజయుఁడు మార్గాంతరమున నేగి గోవులను మరలించి సమ్మోహాస్త్రము నేసి కౌరవసేనలను మూర్ఛిలఁగొట్టి భీష్మేతరుల యుపవస్త్రములను గైకొని మరలివచ్చెను. ఉత్తరునకు జయముచేకూరెనని విరటుఁడు సంతసించెను. బృహన్నల కృతకార్యములని ధర్మజుఁడు వాదించెను. భూపాలుఁడు కుపితుఁడయి ధర్మజుని నక్షపాశముతోఁ గొట్టెను. ఉత్తరుఁడు నత్య

మునుఁబట్టెను. మఱదినమునఁ బాండవులు స్వస్వరూపములతో విరటునకు దర్శన మొసంగిరి. విరటుఁడు సిగ్గునొంది ఉత్తరను అభిమన్యున కర్పించెను.

అజ్ఞాతవాసము సమాప్తి నొందెనని పాండవులు కృష్ణునికడకు దూతను బుత్తెంచిరి. వాసుదేవుఁడు విచ్చేసి అభిమన్యునకు వివాహము గావించెను. అజ్ఞాతవాసములోఁ బార్థుఁడు దృష్టుఁడయ్యెనని దుర్యోధనాదులు భీష్మద్రోణులను లెక్కసేయక తగవు బెట్టుకొనిరి. సౌరమానముచే నిర్ణీతకాలము పూర్తికాలేదని ధార్తరాష్ట్రులును, చాంద్రమానముచేఁ బదమూడు వత్సరములు సమాప్తినొందెనని పాండవులును వాదములాడిరి. దినమున కధిపతి సూర్యుఁడు పక్షములకును, మాసములకు నధిపతి చంద్రుఁడు; సౌమ్యాబ్దమే గ్రాహ్యంబని ప్రాజ్ఞులయాశయము. యాగాది విషయములందు సౌమ్యాబ్దమే గ్రాహ్యమనియు రాజ్యలోభమువలన ధార్తరాష్ట్రులిందుర్వాదము మసలుపుచున్నారని విప్రులు పరిష్కరించిరి. పాండవులుపప్లావ్యము ప్రవేశించి రాజ్యముకొఱకు దుర్యోధనుని కడకు దూతను బుత్తెంచిరి.

అధ్యాయము ౨౪.

శ్రీకృష్ణుని తలఁపుగైకొని ద్రుపదరాజపురోహితుఁడు ధృతరాష్ట్రునికడ కేగెను. 'నిష్కారణము ధర్మజునితో విరోధము తగదు. భీమపార్థులబలపరాక్రమములు వర్ణనాతీతములు పాండవులు కృష్ణునాశ్రితులు. చేతనాచేతనాత్మకసర్వప్రపంచము శ్రీకృష్ణునివశమున నున్నది. యథాపూర్వ మర్ధరాజ్యము నర్పించుట పరంబు' అని బోధించెను. ధార్తరాష్ట్రుఁ డాలకించెనని విప్రునివలన ధర్మజుఁడు వినియు యుద్ధమే కర్తవ్యమని నిశ్చయించెను. దుర్యోధనుఁడు కృష్ణసహాయము నపేక్షించి ద్వారక కేగెను. పార్థుఁడు నేతెంచెను. పాదములకడ్డ కూర్చుండుటవలన రాజునకు గౌరవహానియగునని తలఁచి దుర్యోధనుఁడు కృష్ణుని శిరస్థానమునఁ గూరుచుండెను. పార్థుఁడు నమ్రుఁడయి శ్రీకృష్ణుని పాదసన్నిధిని నిలువఁబడియుండెను. నిదురబోవుచున్నట్టుల నటించి శౌరి కనులువిప్పి పార్థునిముందుగా విలోకించెను;

తలఁద్రిప్పి పరికింప సుయోధనుఁ డగపడెను. ఆగమనప్రయోజనము
నాలించి శ్రీకృష్ణుఁడు 'మీలో నొకఁడు పూర్వాగతుఁడు, వేఱొకఁడు
పూర్వదృష్టుఁడు. నిరాయుధుఁడనయి ఒకనిపక్షమున నుండెద. వా
ఁగలపదిలక్షల పుత్త్రులను పదాతులను వేఱొకపక్షమున నుంచెద.
ఎవ్వనికేమిగావలయునో విచారించి పలుకుఁడ'ని యానతిచ్చెను. తడ
వు సేయక విజయుఁడు 'దేవా నీవొక్కఁడవు నాపక్షమున నుండుమ'
ని విన్నవించెను. బలరాముఁడు 'తటస్థుఁడనయి యుండెద' నని
సుయోధనునకుఁ జెప్పెను. కృతవర్మను, పదాతులను, కృష్ణపుత్త్రు
లఁదోడ్కొని సుయోధనుఁ డతిరయమున నేగెను. కృష్ణ పార్థులు
ఉపప్లావ్యము జేరిరి. దేవపక్షాశ్రితులగు నరపాలురు పాండవపక్షమునా
శ్రయించిరి. పాండవులకేడక్షౌహిణీలసేనలు క్షణములో సమకూడెను.
ధార్తరాష్ట్రులకుఁ బదునొకఁడక్షౌహిణీలసేనలు లభించెను. శల్యుఁడు
పాండవులకడ కేగుచుండెనని దుర్యోధనుఁడెఱిఁగి మార్గమధ్యమున
సర్వభోగ సమన్విత విశ్రమస్థానములను నిర్మించెను. శల్యుఁడీయుప
చారములకు సంతసించి దుర్యోధనపక్షము నవలంబించెను. ధర్మ
జుఁడు మొఱపెట్టుకొనెను; పాండవులను రక్షించెదనని రహస్యము
న శల్యుఁడు ధర్మజునకు వాగ్దానముచేసెను. యుద్ధము వలదని ధర్మ
జున్నకు బోధించుటకు ధృతరాష్ట్రుఁడు సంజయునిఁ బుత్తెంచెను. భీ
ముఁడును ద్రౌపదియు, సంజయునిఁ జీవాట్లుపెట్టిరి. ధృతరాష్ట్రు
నకు నిదురపట్టదు. విదురునిరావించి ఆలోచించెను. 'రాజ్యమున
ర్పించకుంటివేని కులమునకు హానివచ్చును. వాసుదేవుని మహాత్మ్య
ము నీవెఱుఁగవ'ని విదురుఁడు చెప్పెను. ధృతరాష్ట్రుఁడు తత్త్వ
బోధఁజేయుమని యడిగెను. విదురుఁడు శూద్రుఁడు: ఉపదేశమున
కధికారములేదు; స్మరణమాత్రమున సనత్కుమారుఁడేతెంచి వి
ష్ణుమాహాత్మ్య ప్రతిపాదనపూర్వక గాథలనుపదేశించి మాయికుల
కు సద్గతులు లేవని నొక్కి వక్కాణించెను.

విదురసంజయుల రాకకెదురుజూచుచు యుధిష్ఠిరుఁడుపప్లా

వ్యవమునఁ గొంతకాలవ్యర్థముగా గడపెను. లోకసంగ్రహణార్థము
భీష్ముఁడును, అనుకంపాయుక్తుఁడయి పార్థుఁడును యుద్ధమువలదని
పలుకుచున్నారని వాసుదేవుఁడాక్షేపించి 'ధార్తరాష్ట్రులు దస్యులు,
సంధికలలోనివార్త. యుద్ధమేకర్తవ్యము. లోకశిక్షకై నే నేగిహిత
వాక్యములఁబలికివచ్చెద ' నని బయలువెడలెను. శ్రీకృష్ణుఁడు ప్రథ
మమున సుయోధనుని గృహమున కేగి వివిధసపర్యలఁగైకొని వై
రిగృహమునవిందారగించుటధర్మము కాదనినుడివి విదురునింటభుజిం
చెను. ప్రత్యుద్గానాది సత్క్రియల నొనర్చి సుయోధనుఁడు వాసు
దేవుని రత్నఖచిత హైమవరాసనమునఁ గూరుచుండబెట్టెను.
దిక్కులెల్ల ప్రకాశించెను. మునివరులతోఁగలసి వాసుదేవుఁడు సమ
యానుకూల వాక్యములఁబలికి 'పాండవులు నీకుఁ బుత్త్రులే కదా!
వారిరాజ్యము నొసంగితివేని నీకులము వృద్ధియగును. యశముసిద్ధిం
చును. నీసేమమును విచారించితిన ' ని పలికెను. ధృతరాష్ట్రుఁడు
'నా పుత్త్రుఁడతివర్తనుఁడు; నీకువిదితమేకదా! వానితోఁబలుకుమ ' ని
మెల్లన విన్నవించెను. సుయోధనుఁడు క్రుద్ధుఁడయి సభాస్థలినుండి
లేచి అంతఃపురమున కేగి వాసుదేవుని బంధించుటకుఁ బ్రయత్నించె
ను. మునివరులు, గాంధారి, ధృతరాష్ట్రుఁడు భీష్మాదివృద్ధులెంత
బోధించినను సుయోధనుఁడాపలుకులను లెక్కసేయకుండెను. కృత
వర్మయు, సాత్యకియు, విదురుఁడునుభీతులయి సభకుఁబోవలదని వే
డిరి; వాసుదేవుఁడు నిర్భయముగా సభకేగి విశ్వరూపముఁబ్రద
ర్శించెను. అనేకకోటివిద్యుత్కాంతులను మించినదివ్యతేజమ్ము సర్వ
త్రవ్యాపించెను. ధృతరాష్ట్రునకు దివ్యదృష్టి యొసఁగఁబడెను. చరా
చరాత్మక నిఖిలప్రపంచము కనులకగపడెను. భూతభవిష్యద్వర్త
మానక్రియలు తేటతెల్లములయ్యె. ఈదివ్యరూపమును జూడనోపక
సుయోధనాదులు కనులుమూసికొనిరి. కుంతీగృహమున కేగి సేమ
రమునిక్కము; నమ్ము మని చెప్పి శౌరి, కర్ణునిరావించి అతని జన్మవృ
త్తాంతమునంతయు రహస్యముగాఁదెలిపి పాండవపక్షమున నుండు

మని పలికెను. ‘ఈదేహము సుయోధనునిచేఁ బోషింపఁబడుచున్నది. భూమి తలక్రిందయినను మిత్రద్రోహము రాజద్రోహము జేయఁజాలను. నీవు శ్రీహరివి, నీవెఱుఁగని ధర్మమేమున్నద’ని కర్ణుఁడు విన్నవించెను. వాసుదేవుఁడు కుంతితో మరలనాలోచించి, అశ్వత్థామకడకుఁజని పాండవులపైఁ గృపజూపుమని చెప్పెను. ‘ద్రోణుఁడు జీవించియున్నంతవఱకు మిత్రభావమునఁ జరించెదన’ని అశ్వత్థామ నుడివెను. శ్రీకృష్ణుఁడు ప్రస్థానముజేసెను. కుంతి కర్ణునివద్దకేగి ‘నీవు నాకుబుత్త్రుఁడవు. పాండవులు నీకుఁదమ్ములు. వైరముమాని పాండవులను రక్షించుట నీకువిహితకృత్యమ’ని పలువిధముల యాచించెను. పార్థేతరులను రక్షించెదనని కర్ణుఁడు తల్లికి వరమిచ్చెను.

అధ్యాయము 25

అర్జునుఁడుసుజ్ఞాని. బంధుస్నేహ పాశబద్ధుఁడయి పరితపించుచుండె’నని వాసుదేవుఁడెఱిఁగి ‘స్వధర్మోత్సర్జనము గావించినక్షత్త్రియుఁడు నిందితుఁడగును. విహితకర్మలఁ జేయుచు నిష్కాముఁడవయి హరినిఁ బూజించితివేని మోక్షాఖ్యపరమ పురుషార్థమునందెదవు. దేహమనిత్యము. జీవుఁడు నిత్యుఁడు. బంధునిధనమునకై శోకింపఁబనిలేదు. సృష్టిస్థితిప్రళయ జ్ఞానాజ్ఞానబంధమోక్ష ప్రకాశనియమనాదులు సర్వమునావలన నగుచున్నవి. నేనుసర్వోత్తముఁడను. ప్రకృతికి జగత్సర్జనాది సామర్థ్యము నావలనఁ గలిగెను. చేతనాచేతనాత్మక సర్వప్రపంచము నావశముననున్నది. నీయోగ్యతకుఁదగుదివ్యదృష్టినొసఁగెద. నాదివ్యరూపమును వీక్షించి భూతభవిష్యద్వర్తమానములను బ్రత్యక్షముగానెఱిఁగి మనుమ’నిబోధించెను. పార్థుఁడు గాండివముఁగైకొనియుద్ధమునకుసిద్ధపడెను. అట్టహాసముఁ జేయుచుభీముఁడుధార్తరాష్ట్ర సమితినెదుర్కొనెను. కౌరవులుశరవృష్టులఁగురిపించి పాండవధార్తరాష్ట్రులు ఘోరమగు ద్వంద్వయుద్ధములు సలిపిరి. ధృష్టద్యుమ్నాదులు పరాజితులయిరి. పాండవసేనలు మరలిపోవుచుండ భీముఁడేతెంచి ద్రోణకృపభగదత్తశల్య దుర్యోధనాదుల

నోడించెను. పార్థాభిమన్యులు భీష్మద్రోణకృపులతోఁ బోరాటమునలి
పిరి. భీష్ముఁడతిమానుషగతులఁ బాండవసేనలను బాఱఁదోలెను. శి
బిరముఁబ్రవేశించి ధర్మజుఁడు 'భీష్ముని శస్త్రాస్త్ర ప్రయోగగతులఁ
బరికించితిని. భీష్మాదులనోడించుటకు 'నేనున్నాన'ని పార్థుఁడు పలి
కిన దర్పోక్తులనువమ్మి యుద్ధమునకు సిద్ధమయితిని. అమ్మహాను
భావుని జయించుటకు రుద్రునకునయిన నలవికాద'ని చింతిల్లెను. భీ
ష్ముఁడు పదిదినముల పర్యంతము విచిత్రగతులఁ గదనమునలిపి
పాండవులకు భయమ్ముఁ గల్పించెను. అస్త్రయుద్ధములోఁ బ్రమాద
ము, స్పర్థావస్థలయందుఁ బరాభవము సిద్ధించునని కర్ణునకు శాప
ముండెను. అర్ధాన నీతఁడర్ధరథుఁడని పరిగణింపఁబడెను. భీష్ముఁడు
జీవించియున్నంతవఱకు సమరము సలుపనని కర్ణుఁడు ప్రతిజ్ఞబట్టెను.
ఇదియుఁ బాండవులకొక సేమమయ్యె. ప్రతిదిన మయుతసంఖ్యాక
రథికులఁ గూల్చెదనని భీష్ముఁడు ప్రతిజ్ఞ జేసెను. భీమపార్థులు భీష్మ
నుకూలురయి వర్తించుచుండిరి. ధృష్టద్యుమ్నుఁడు భీష్ముని నిరోధిం
చెను. పార్థుఁడు మృదుమార్గముల రణము సలుపుచుండెనని వాసు
దేవుఁడు చక్రముఁబట్టినటుల నటించెను. 'నాకు యశోహానియగున'
ని పార్థుఁడు కృష్ణుని వేడుకొనెను. అచ్యుతుఁడు రథారూఢుఁడయి
శంఖముబూరించెను. పార్థుఁడతిఘోర మార్గమునఁబోరి అనేకరథికుల
ను నేలఁగూల్చి భీష్మునోడించెను. భీముఁడొకతఱిని భీష్మద్రోణుల
ను విరథులఁగావించి, శత్రుసేనలఁ బరిమార్చి సుయోధనున్నఁ బా
ఱదోలెను. అనసమయమున సుయోధనానుజులిరువదియెనుగురు భీ
మునిచే హతులయిరి. భగదత్తద్రోణ కృపశల్యులు పరాజితుల
యిరి. సుయోధనుని దేహమునుండి రక్తధారలు స్రవించుచుండె
ను. రాత్రిసమయమున సుయోధనుఁడు భీష్మునికడకేగి 'నిత్యము
పాండవులకే జయము చేకూరుచున్నది కారణమేమ'ని ప్రశ్నచే
సెను. 'పాండవులు కృష్ణపాలితులు, జీవితేచ్ఛకలదేని సంధికె యత్
నింపుము'ని భీష్ముఁడానతిచ్చెను.

ప్రాతఃకాలమున సుయోధనుఁడు యథాపూర్వముగ గణరంగము జేసెను. భీమునిపృష్ఠభాగమున నుండి ధృష్టద్యుమ్నుఁడు సమ్మోహనాస్త్రము ప్రయోగించి కౌరవసేనలను మూర్ఛిలఁగొట్టెను. ద్రోణుఁడు విజ్ఞానాస్త్రముచే వికర్ణాదులను లేవనెత్తి ధృష్టద్యుమ్నునిపైఁ బడెను. భీముఁడు ద్రోణునివిరథుఁగావించి శత్రుసేనలను పాఱఁదోలెను. కృతవర్మను ధృష్టద్యుమ్నుఁ డెదిరించెను. ఇద్దఱును విరథులయిరి. మూర్ఛనొందిన సుయోధనుని రథముపైనిడికొని కృపుఁడు పాఱిపోయెను. భూరిశ్రవసాత్యకులు ఘోరాస్త్రయుద్ధము సలిపిరి. సోమదత్తి సాత్యకినిఁ గొట్టి ఆతనిపదుగురు పుత్త్రులఁ గూలనేసెను. భీముఁడు సోమదత్తిని మూర్ఛిలఁగొట్టెను. భీష్మార్జునుల అస్త్రయుద్ధముసలిపిరి. బ్రహ్మాండమంతయు తల్లడమందెను. భీష్ముఁడు పరాజితుఁడయి శిబిరము బ్రవేశించెను.

ప్రాతఃకాలమున భీముఁడు కౌరవానీకముఁజొచ్చి భీష్మునిరథసారథిని, రథముల సహాయములను రథికులను హతము చేసెను. భగదత్తుఁడు గజారూఢుఁడయి భీమునిపై శరవృష్టులఁ గురిపించెను. భీముఁడు శ్రాంతుఁడయ్యె. ఘటోత్కచుఁడు మాయాకల్పితహస్తిచతుష్టయము నెక్కి భగదత్తుని నెదుర్కొనెను. వరాహదత్తవైష్ణవాస్త్రమును భగదత్తుఁడు భీమవధార్థమై దాచియుంచెనని ఎఱిగి భీముఁడు ఘటోత్కచునకుఁ బృష్ఠభాగమున నుండి పోరుచుండెను. ప్రాతఃకాలమున నిరావంతుఁడు (పార్థపుత్త్రుఁడు) మహాబలసంపన్నులగు శాకునేయుల కంఠములఁ దెగఁగోసెను. నిజమాయాశక్తివలన నలంబుసుఁడనేకాశ్వదళములను సృజించి పార్థుని నెదుర్కొనెను. ఇరావంతుఁడొక్కనిమిషములో సేనలనుమాయము చేసెను. అలంబుసుఁడు సుపర్ణరూపము దాల్చి నాగసుతాత్మజుని (ఇరావంతుని) భక్షించెను. ఘటోత్కచుఁడు ప్రత్యక్షమయ్యె. సుయోధనుఁడేతెంచి ఘటోత్కచుని సేనలనొక్కనిముసములో నంత మొందించెను. ఘటోత్కచుఁడును మూర్ఛిల్లెను. ఘటోత్కచుఁడంబరవీధికెగసి ద్రోణా

ద్రులపై శరవర్షములఁ గురిపించెను. భీముఁడేతెంచి కౌరవసేనానులను విరథులఁ గావించెను.

నిశీథసమయమున సుయోధనుఁడు భీష్మునివద్దఁ జేరి నిష్ఠురవాక్యములఁ బలికెను. 'మరణభీతిమాని వీడి శత్రునిర్మూలము గావించెద. నేఁడు నాపరాక్రమముఁ జూడుము' అని భీష్ముఁడు నుడివెను. ప్రళయాగ్ని రుద్రునిమాడ్కి భీష్ముఁడు రణరంగమును జొచ్చి కరూశచేదివులలోఁ బదునాలుగువేలమందిని క్షణములో నంతమొందించెను. పాండవసేనలలో ననేకరథికశ్రేష్ఠులు పరాజితులయిరి. విరాటపుత్త్రుఁడగు శంఖుఁడు ద్రోణునిచే హతుఁడయ్యె. భీమపార్థులు సయితము పరాజితులయిరి. 'భీష్ముఁడు కులవృద్ధుఁడు గురుఁడు పూజ్యుఁడు ఉదారకర్ముఁడు. అనుజ్ఞగైకొని వధకై యత్నించుట మంచిది' అని వాసుదేవుఁడు రాత్రిసమయమున ధర్మరాజునిఁ దోడ్కొనిపోయి భీష్మునిపాదములపైఁ బడవైచెను. 'శిఖండినిఁ బురోభాగమున నిడికొని యుద్ధము జేయుము. నేనస్త్రమును విసర్జించెద. అప్పుడు నను జంపఁగలరు' అని భీష్ముఁడు రహస్యమునఁ బలికెను.

ప్రాతఃకాలమునఁ బార్థుఁడు శిఖండినిఁ బురోభాగము నిడికొని యుద్ధార్థము వెడలివచ్చెను; భీష్మునిడాయకుండ సుయోధనాదులనేకస్థలములందు వారించిరి. శిఖండి పార్థునిచే రక్షింపఁబడుచుండెను. పార్థదుశ్శాసనులకు ఘోరసమరము జరగెను. భూరిశ్రవసోమదత్త వికర్ణులేకమయి విరాటద్రుపద కుంతిభోజ ద్రౌపదేయ కైకయులచే తానుల నరికట్టిరి. సమయముఁ జిక్కెనని పార్థుఁడెట్టకేలకు భీష్మునిసమీపమునకుఁ జనెను. అందఱుకలసి భీష్మునిమర్మస్థానములందు బాణములఁ బ్రయోగించిరి. భీష్ముఁడు కైకేయపాంచాలయుధిష్ఠిరాదులను విరథులఁగావించి, యుగాంతాగ్నివలెఁ బ్రకాశించుచు చేదిపాంచాల కరూశాదిపంచవింశతిసహస్రసంఖ్యాక ముఖ్యవీరులనంతమొందించెను. వాసుదేవసంచోదితుఁడయి పార్థుఁడర్ధచంద్రాకారబాణము ప్రయోగించి భీష్మునికార్ముకమును భగ్నముగావించెను. భీష్ముఁడు

శైలోక కార్ముకమును గ్రహించెను. అష్టవారములీ ప్రకారము జరగెను. యుధిష్ఠిరాదులుతీక్ష్ణబాణములచే భీష్ముని నేలపైఁ బడగొట్టిరి. 'ఉత్తరాయణ పర్యంతము ప్రాణములను బట్టియుంచెద' నని భీష్ముఁడానతిచ్చెను. యుద్ధముద్వజించి కురుపాండవులు భీష్మున కుపచారములఁజేయుచుండిరి. పార్థుఁడు వారుణాస్త్రము ప్రయోగించి స్వచ్ఛజలంబులను, శరములచేనిర్మింపఁబడిన యుపబర్హణమును, భీష్మునకర్పించెను. భీష్ముఁడు సుయోధనుని జేరదీసి 'ఇకనయిన యుద్ధముద్వజించి పాండవులకు రాజ్యమునొసఁగుమ'ని బోధించెను. సంజయునివలన ధృతరాష్ట్రుఁడు భీష్మపతనమునెఱిఁగి పరితపించెను.

అధ్యాయము 26.

ద్రోణుఁడు సేనానిగాఁ జేయఁబడెను. భీష్మపతనానంతరము కర్ణుఁడస్త్రముబట్టి రణరంగముజొచ్చెను. 'ధర్మసుతునిఁ బట్టితెచ్చి తిరిగి జూదమున మరలనోడించి వనమునకు వెడలఁగొట్టెద' నని దుర్యోధనుఁడు ద్రోణునితో విన్నవించెను. చారులవలన నీవార్త పాండవులకు విదితమయ్యె. ద్రోణి కృపశల్యులనోడించి, భీముఁడు ద్రోణునెదుర్కొనెను. సహాయార్థము వచ్చుచుండిన యభిమన్యుని శల్యుఁడడ్డగించెను. శల్యాభిమన్యులకుఁ ఘోరసమరము జరగెను. భీముఁడు శల్యునిఁ జంపుటకు గదనెత్తెను. వీరిద్దఱు గదాయుద్ధములో నారితేరినవారు. తుదకు శల్యుఁడు మూర్ఛిల్లెను. భీముఁడు ప్రచలిత్సదుఁడయ్యె. భీముఁడు 'కౌరవానీకమును బాఱఁదోలెను. ద్రోణుఁ డభిమన్యుసాత్యకుల నోడించి ధర్మనందనునిఁబట్టుకొనుటకు సిద్ధమయ్యెను. శ్రీకృష్ణసమేతుఁడయి పార్థుఁడేతెంచి తీక్ష్ణసాయకములనేసి నాగాశ్వరథములను సేనలఁనుబరిమార్చెను. కౌరవానీకమ్మును మరలించుకొని ద్రోణుఁడు శిబిరముజొచ్చెను. 'చేఁజిక్కిన ధర్మజుని విడుచుటన్యాయముగా? పాండవులకు సహాయముజేయుట నీకుఁదగునా'యని దుర్యోధనుఁడుపలికెను. 'దూరప్రదేశమునఁ బార్థునితోఁబోరునట్లుపుము. ధర్మసుతునిఁబట్టెద'నని ద్రోణుఁడానతిచ్చెను.

ప్రాతఃకాలమున సుశర్మ, సంశప్తక మహారథికులను తోడ్కొని ఆగ్నేయ దిశకేగి విజయునితోఁ గదనము ప్రారంభించెను. యుధిష్ఠిర సంరక్షణార్థము భీముఁడేతెంచుచుండ రథయుతాశ్వములు బెదరి పరువెత్తెను. సాత్యకి సౌభద్రాదుల రథములను సుప్రతీక నామక గజమంబరవీధి కెగరగొట్టెను. అతిప్రయాసమున కోర్చి సాత్యకి సౌభద్రాదులు రథములనుండి దుమికిరి. ఈసమయమున భగదత్తుఁడు భీమునిపైన నన్యధార్యంబగు వైష్ణవాస్త్రము బ్రయోగించెను. త్వష్ట్రిదైవతాకాస్త్రములచే త్రిగర్తులను మూర్ఛిలఁగొట్టుమని కృష్ణుఁడు పార్థునకుఁ జెప్పి అరదము నపసవ్యముగాఁ ద్రిప్పెను. రథమును డాయుటకు సుప్రతీకమునకు శక్తిచాలకుండెను. పార్థభగదత్తులు దివ్యాస్త్రములతోఁ బోరుసలిపిరి. ధనుర్వర్మముఁ భగ్నమాయెనని భగదత్తుఁడు వైష్ణవాస్త్రమును బ్రయోగించెను. దానిని వాసుదేవుఁడు గ్రహించెను. పార్థుఁడచ్చెరువొందెను. 'ఈయస్త్రము తొల్లి నరకాసురునకిచ్చితిని. భగదత్తునివద్దనీయస్త్రమున్నంతపర్యంతమాతనికి మరణము లేదని వరమొసఁగితిని. అద్దానినాయస్త్రమిప్పు డపహరింపఁబడెను. ఇక భగదత్తునిఁ జంపుమ'ని కృష్ణుఁడు పార్థునకుఁ శలవొసఁగెను. మహేంద్రవజ్రాభిఘాత పర్వతముఁబోలి భగదత్తుఁడు నేలఁగూలెను. అచలవృషభులు (శకునికనిష్ఠపుత్రులు) కూడ హతులయిరి. అశ్వత్థామ మహిష్మతీపతినినంత మొందించెను.

రాత్రిసమయమున దుర్యోధనుఁడు దీనాలాపము లాడుచు ద్రోణునిపాదములపైఁబడెను 'స్థలాంతరమునందుఁ బార్థునిని రికట్టుము. ధర్మసుతునిఁగాని అతని సంబంధునిగాని హతముచేసెద'నని ద్రోణుఁడునుడివెను. ప్రాతఃకాలమున ద్రోణుఁడు విష్ణుదైవతాక మంత్రములను జపించి అభేద్యంబగు చక్రవ్యూహమును రచించెను. పార్థుఁడొకదిక్కున సంశప్తకులతోఁ బోరుచుండె. కామఫలోద్దేశక మంత్రమును జపించుటకు భీముఁడొల్లకుండెను. యుధిష్ఠిరుఁడు 'వ్యూహభేదనసమర్థుఁడ వీవొక్కఁడవె. నాయనకాదులు

నీ వెంటనుండెదర'నిఅభిమన్యునితోఁ బలికెను. పార్థపుత్త్రుఁడు పద్మవ్యూహమునందుఁ బ్రవేశించెను. భీమాదులను సైంధవుఁడడ్డగించెను. రుద్రవరమును సనాథించుటకును విఘ్నసంకల్పము సిద్ధించుటకును భీముఁడు సైంధవునితోఁ బోరుచుఁ గాలము గడపెను. ద్రోణదుర్యోధన కర్ణ శల్యాశ్వత్థామ కృతవర్మలేకమై పార్థసూనుని పై శరవృష్టులఁ గురిపించిరి. అభిమన్యుఁ డవలీలగా శత్రుసేనలనంత మొందించి సుయోధనాత్మజుఁడగు లక్ష్మణుని, బృహద్బలుని బరిమార్చెను. ద్రోణాదులు, నిజపురోభాగమునఁ గర్ణుని నిలిపి క్షణములో నభిమన్యుని విగతచాపరథాశ్వునిఁ గావించిరి. కృష్ణునకు వెఱచి ద్రోణాదులూరకుండిరి. దౌశ్శాసనాభిమన్యులు గదాయుద్ధము సలిపి నేలఁగూలిరి. వ్యాసుఁడేతెంచి యుధిష్ఠిరాదుల నూరడించెను. సంశప్తవర్గములను జయించి పార్థుఁడు శిబిరము బ్రవేశించి సైంధవ వధకై ప్రతిజ్ఞబట్టెను. శ్రీకృష్ణుఁడు రాత్రిసమయమున నుపప్లావ్యమునకేగి సుభద్రనోదార్చి గిరీశాంతికమునకుఁ బార్థునిఁ దోడ్కొనిపోయెను. అనేక శుభాస్త్రములను రుద్రుఁడు పార్థునకొసఁగెను.

నేడు సైంధవుని రక్షించెదనని ద్రోణుఁడభయహస్తము నొసఁగి శకటాబ్జవ్యూహమును రచించి ముఖద్వారమునఁ దానుండెను. పృష్ఠభాగమున శల్య కర్ణ కృప సోమదత్తాదులుండిరి. వ్యూహమధ్యమున జయద్రథుఁడు సురక్షితుఁడయియుండె. వాసుదేవాభిరక్షితుఁడగు పార్థుఁడు దుర్ధర్షుని జయించి ద్రోణునకభిముఖుఁడై నమస్కరించి శరీరాంతక శరములచే శత్రుసేనల కంఠములను దునుమాడి అచ్యుతాయుధుని, విందానువిందుల నంబష్ఠ సుదక్షిణ కాంభోజాదుల నంత మొందించెను. 'నిరపరాధులపైఁ బ్రయోగించితివేని, యీగద నిన్ను బరిమార్చు'నని వరుణుఁడు చెప్పి శ్రుతాయుధునకొక గదనొసఁగెను. శ్రుతాయుధుఁడు పార్థునిరథముపైఁ బడియీ గదను వాసుదేవునిపైఁ బ్రయోగించెను. గద మరలివచ్చి శ్రుతాయుధుని నేలఁగూల్చెను. అనేకవీరులు హతులయిరనియు, సేనలు నాశన

మయ్యెననియు సుయోధనుఁడు విలపించెను. అభేద్య వజ్రకవచము
నొసఁగి ద్రోణుఁడు దుర్యోధనుని యుద్ధార్థము పుత్తెంచెను. అత్యు
గ్రజవోపేతంబులగు శరములఁ బ్రయోగించియు పార్థుఁడు దుర్యోధనవ
ర్మభేదనము సేయఁజాలకుండెను. పార్థుఁడేసిన దివ్యాస్త్రముల నశ్వ
త్థామ సంహరించెను. ఎట్టకేలకుఁ బార్థుఁడు దుర్యోధనుని విగతర
థునిఁజేసి తీక్ష్ణబాణముతో హస్తతలమునఁ గొట్టెను. కర్ణాశ్వత్థా
మాదులు పలుభంగులఁ బార్థునివారించిరి. ద్రోణుఁడీయుద్ధమున
యువకునిఁబోలి రణరంగమం దతిలాఘవముగానిటునటు బఱువులి
డుచు పాండవానీకముఁజొచ్చి బహువీర శిరఃకృంతనముజేసి యుధి
ష్ఠిరునినెదుర్కొనెను. అడ్డువచ్చిన ద్రుపదసూనుని ద్రోణుఁడు హత
ముచేసి ధర్మజుని మర్దింపసాగెను. ధర్మనందనుఁడు విగతరథా
శ్వుఁడయి సహదేవుని యరదమునెక్కి పఱువెత్తెను. అనంతరము
మాగధసూనుఁడు, సపుత్త్రి శిశుపాలాత్మజుఁడు, సశైబ్యకాశిక్షాత్ర
పాలుఁడు, పంచకైకయులు ద్రోణునెదుర్కొని క్షణములో హతు
లయి అర్కమండలమార్గమున స్వర్గమున కేగిరి. వృకోదరుఁ డొక
మూలనుండి కౌరవానీకము నంతమొందించెను. భీమశరాభిన్న
గాత్రుఁడయి అలంబుసుఁడు నిజమాయాబలమున నంబరవీధి కెగసి
భీమానుచరులను బీడించెను. వాసుదేవుని యాజ్ఞచొప్పున భీముఁడు
త్వష్ట్రిదైవతాకాస్త్రము నభిమంత్రించి ప్రయోగించెను. ఏతదస్త్రో
ద్ధిత బాణములన్నియు నదృశ్యవేధులు; రాక్షసుఁడు ధరాతలమునకొ
ఱ్ఱబడెను. అలంబుసుఁడు మరలరథారూఢుఁడయి రణరంగముఁజేరి
ఘటోత్కచుని విరథుఁగావించిఅంబరవీధి కేగెను. ఘటోత్కచుఁడు
ను గగనవీధి కెగసి, అలంబుసుని నేలఁగూల్చి హతముచేసెను. పా
ర్థుఁడు కర్ణాదులతోఁ బోరుచుండె. అచ్యుతవక్త్రనిర్గతవాయుపూ
రిత దరనిస్వనధ్వనులు గాండీవఘోషములను మించియుండె. పా
ర్థుఁడు వరసైన్య మగ్నుఁడాయెనని ధర్మజుఁడు భయముఁ బొందెను.
సాత్యకి యాజిముఖమున కేగెను. కృష్ణదత్త వరప్రభావమున విన్య

దోర్బలుఁడగుచు సాత్యకి శత్రుసేనపై శరవృష్టులఁ గురిపించెను. 'ఘుహారా రాత్రి పర్యంతము పాండవేతరులను జయించెదఁ' నని కృష్ణుఁడు తొల్త కృతవర్మకు వరమునొసఁగెను. అన్యోన్యము విరథులయి కృతవర్మసాత్యకులు ఖడ్గయుద్ధము బ్రారంభించిరి. భూరిశ్రవుఁడు సాత్యకినిఁ జంపుటకు సిద్ధమాయెను. వాసుదేవ ప్రేరితుఁడగు పార్థుఁడు భల్లనామక శరముచే భూరిశ్రవుని భుజముల దెగఁగొట్టెను. నారాయణుని స్మరించి భూరిశ్రవుఁడు ప్రాయోపవిష్టుఁడయి దైత్యావేశమునఁ గృష్ణుని నిందించెను. శ్రీకృష్ణార్జునుల పలుకులను లెక్కసేయక సాత్యకి భూరిశ్రవుని శిరముఁ దెగఁగోసెను. కర్ణుఁడు శక్రదత్త శక్తిసమేతంబుగా రణరంగముఁ జేరి శరవృష్టులఁ గురిపించెను. వారుణాస్త్రము నేసి విజయుఁడు స్వచ్ఛజలములను సంపాదించి రథముయుతాశ్వములకు నొసగెను. బాణములనూడబెఱికి కృష్ణుఁడు హయములను రథమునకు మరలఁ గట్టెను. 'నీవేగి పార్థుని క్షేమమును నాకెఱిఁగింపుము. సంజ్ఞాసూచనార్థము సింహనాదములఁ జేసితివేని నా గుండెలు చల్లపడును' ని ధర్మజుఁడు భీమునిఁ బుత్తెంచెను. యుధిష్ఠిర సంరక్షణమునకై ఘటోత్కచ ధృష్టద్యుమ్నులు నియోగింపఁబడిరి. ద్రోణుఁడు మార్గమునొసఁగకుండెను. ద్రోణరథ యుతాశ్వములను భీముఁడు హతము చేసెను. వేఱొకరథము నెక్కి గురువరుఁడేతెంచి పరమాత్మమంత్ర మంత్రిత శరతతులఁ బ్రయోగించెను. భీముఁడా రథము నంబరవీధి కెగఁగొట్టెను. యుధిష్ఠిర గ్రహణార్థము వచ్చిన ద్రోణుని ధృష్టద్యుమ్నుఁడు వారించెను. కృతవర్మ విరథుఁడయి శిబిరము జేరెను. సత్యవ్రత పురమిత్రాది మంత్రిపుంగవుల నేక సేనానాయకుల నానమయమున భీముఁడు నేలఁగూలనేసి సింహనాదములఁ జేసెను. దుర్యోధనానుజులతోఁ గలసి కర్ణుఁడు మరల యుద్ధసన్నద్ధుఁడయి వచ్చెను. ఇరువదియొక్కమారు కర్ణుఁడు విగతరథాశ్వ సూతుఁడయ్యె. సుయోధనానుజు లిరువదిముగ్గురు భీమునిచే హతులయిరి. భీముఁడు కర్ణుని మరలగట్టిగా మర్దించి రథము నడుగ ద్రొక్కెను.

కర్ణుడు భీతిచెంది శత్రువుల మధ్యప్రదేశములో దాగియుండె. 'భీష్ముని శిరమునఁబడిన నారాయణాస్త్రము నణఁచెను. వ్యర్థమాయెననియు, కుంతికి వరమొసఁగితిననియు తలంచి కర్ణుడు శక్రదత్త శక్తిని ప్రయోగింపక యూరకుండెను. ఘటోత్కచుని మరణమును గూర్చి వాసుదేవుఁడు సంకల్పించెనని ఎఱిఁగి భీముఁడు శక్రదత్త శక్తిని సంహరింపకుండెను. 'వేఱ్వేఱు ప్రదేశములకుఁబని కదనము సల్పుఁడ' ని వాసుదేవుఁడు పార్థునిప్రవీరుల కానతిచ్చెను. కర్ణుడు సాత్యకిచేఁ బరాభూతుఁడయ్యె. ద్రోణికర్ణాభిగుప్తుఁడయిన సైంధవుని వధించుటకు విజయునకు సమయము చిక్కకుండెను.

'భాస్కరుఁడు లోహితరూపము దాల్చుచుండె. ద్రోణతనయుని గెలుచుటకు విజయునకు లవ కాకున్నది. పార్థునకు జయమును నొసఁగవలయు' నని వాసుదేవుఁడు యోజించి నిజచక్రమును సూర్యునకడ్డుగాఁ బ్రయోగించి, అంధకారము బ్రసరింపఁజేసెను. భానుఁడు గ్రుంకెనని ద్రోణాదులు యుద్ధమునునిలిపిరి. అత్తరి సైంధవుఁడు పార్థునీక్షించెను. వాసుదేవ సంచోదితుఁడయి పార్థుఁడు ఘోరశరముచే సైంధవునిశిరము ధునుమాడెను. 'శిరము భువినంటక క్రమక్రమముగా సైంధవుని తండ్రియొక్క కరతలమునఁ బడునటుల బాణతతులనేయుము' ని వాసుదేవుఁడు పార్థునకుఁ జెప్పెను. సైంధవునిశిరము సంధ్యాక్రియా తత్పరుఁడయియున్న తండ్రిహస్తమునందుఁ బడెను. పుత్త్రునిశిరమని ఎఱుఁగక, తండ్రి క్రిందవైచెను. ఆ కారణమున జనకునిశిరము నూఱువ్రక్కలాయెను. అనంతరము శ్రీకృష్ణుఁడు తనమాయాలయము గావించెను. పాంచజన్య దేవదత్తధ్వనులకు సైంధవుఁడు హతుఁడయ్యెనని ధర్మజుఁడు సంతసించెను. రోషానల ప్రస్ఫురితగాత్రుఁడయి దుర్యోధనుఁడు సాత్యకి ద్రౌపదేయులను శరములతోఁగొట్టి నకుల సహదేవులను విరథులఁ గావించి 'భీముని జంపుము' ని కర్ణుని వేడుకొనెను. 'దేవతలకును [illegible] నలవిగాద' ని కర్ణుఁడు స్పష్టముగాఁ బలికెను.

దుర్యోధనుఁడు 'కృష్ణునియెడల నీకత్యధికభక్తిభావముకలదని తెల్లంబయ్యెం. నిన్నునమ్మి యుద్ధమునకుసిద్ధమయితిని. పట్టుబడినపార్థుని సాత్యకినిఁగూడ విడిచితివి. ఇదిన్యాయమా' యని మరలవిలపించెను. ద్రోణుఁడు 'ఇకఁజూడుము. రాత్రింబవలు సమరకర్మపరతంత్రుఁడనయి వర్తించెద. అన్నమును ముట్టను, నీరుఁద్రావను. శిబిరముఁ గనులతోఁజూడను. జయమీశ్వరాధీనము. పాంచాలుర వధనుగూర్చి మఱువవలదని నేనానతిచ్చినట్లుల ద్రోణితోఁ బలుకుమ'ని చెప్పి రాత్రిసమయమునఁ బాండవానీకముఁజొచ్చి సంహారక్రియ నారంభించెను. అయిదక్షౌహిణీలతోఁ బాండవులును, మూఁడక్షౌహిణీలతోఁ గౌరవులును సేనారచనలఁగావించి యుద్ధము ప్రారంభించిరి. కర్ణాధిష్ఠిత సేననంతయు భీముఁడు హతముచేసి సుయోధనానుజుల పదుగురిని మృత్యువునకర్పించి రథముల నశ్వములను ధ్వజములను సూతుల నంతమొందించి 'శత్రుహననమునకు మదీయ ముష్టిప్రహారమే చాలును. నినువధించుటకుఁ బార్థుఁడు నాచేనియోగింపఁబడి యున్నాఁడు. నీవాడిన దురాలాపములు మదినున్నవ'ని కర్ణునాక్షేపించి పిదప స్థలాంతరమునకేగి ధ్వజాశ్వరథ సమేతముగాఁ గళింగభూపతిని బరిమార్చెను. ఈసమయమున నేకాక్షౌహిణీసేనయుఁగేతుమంత శ్రుతాయుధాది వీరులు, దుర్యోధనానుజులు, కర్ణపుత్త్రుఁడును, భీమునిచే హతులయిరి. కర్ణుఁడు ప్రయోగించిన శక్తిని భీముఁడు గగనవీథికెగసి మరలఁ గర్ణునిపైఁ బ్రయోగించెను. కర్ణుని దక్షిణభుజమునుజీల్చి శక్తిపాతాళమునకేగెను. సహదేవాదులను బాణములతోవిడిచి కర్ణుఁడు పార్థునెదుర్కొనెను. పార్థానీకమంతయు రణకోవిదుఁడగు ద్రోణిచే హతమయ్యె. ద్రోణిపై ఘటోత్కచుఁడు కాలుఁద్రవ్వెను. ద్రోణి 'తండ్రితో యుద్ధము తగునా' యని పలికెను. ఘటోత్కచుఁడు 'నాతండ్రికి సఖుఁడవగుదువు. శత్రుసంశ్రయమువలన నాకు శత్రుఁడవయితివ'ని ఆక్షేపించెను. భీమపుత్త్రుఁడు సుశిక్షిత శస్త్రాస్త్రవిద్యాయుతుఁడు. కాకు

నలక్షల మాయలఁగలవాడు ఏకాక్షౌహిణీమాత్ర బలయుతుఁడు. రాక్షస హస్తప్రముక్త బాణతతులకు నశ్వత్థామ విశీర్ణగాత్రుఁడయ్యె; గాయములవెంట రక్తము స్రవించుచుండె; తీక్ష్ణబాణములు ప్రయోగించి ద్రౌణి, లక్షమంది రాక్షసులను ఘటోత్కచాత్మజుని మృత్యువున కర్పించెను. ఘటోత్కచుఁడు క్రుద్ధుఁడయి కౌరవానీకముఁ జొచ్చి సేనలనెల్ల నాశముచేసి మహారథికులనోడించి అలాయుధునిఁద్రుంచి ద్రోణకర్ణ దుర్యోధనులనెదుర్కొనెను. భ్రాంతచిత్తుఁడయి సుయోధనుఁడు శక్రదత్తశక్తినిఁ బ్రయోగించుమని కర్ణునిఁ బహువిధముల వేఁడుకొనెను. ఘటోత్కచుఁడు నేలఁగూలెను. పార్థవధకొఱకు దాచియుంచబడినశక్తి ఘటోత్కచునిపైఁ బ్రయోగింపఁబడెనని వాసుదేవుఁడు సంతసించెను. ధర్మజాదులు చింతనొందిరి. 'భీమపార్థులకు సేమమాయెన'ని కృష్ణుఁడు పలికెను. ప్రదీపహస్తులయి కురుపాండవులు రాత్రిసమయమునఁగదనమునలిపి కొంతసేపు నిదురించిరి. చంద్రోదయానంతరము మరల శస్త్రాస్త్రవృష్టు లారంభమయ్యె. సాత్యకి విగతరథుఁడయి మూర్ఛిల్లెను. బాహ్లికుఁడు శతఘ్నినిఁ బ్రయోగించెను. ఈషద్విహ్వలితగాత్రుఁడయి భీముఁడు గదచే బాహ్లికుని నేలఁగూల్చెను.

ప్రాతఃకాలమున ద్రోణుఁడు యుద్ధమునందు ఘోరకృత్యములు సలిపెను. శ్రీకృష్ణుఁ డాదినారాయణుఁడు; సమపక్షపాతియయి చరించెను. అనేకరథికులు బహుసంఖ్యాకములగు హయదళములు ద్రోణునిచే నాశము చేయఁబడెను. విరాటద్రుపదులు వీరస్వర్గమున కేగిరి. భీముఁడశ్వత్థామ నోడించి ధృష్టద్యుమ్నుని రక్షించుచుండెను. ఎట్టకేలకు ధృష్టద్యుమ్నుఁడు ద్రోణుని రథముపైఁబడెను విప్రవరుఁడేసిన బాణముల క్రొవ్వఁజాలక ధృష్టద్యుమ్నుఁడు వఱువెత్తెను. అశ్వత్థామ బ్రహ్మాస్త్రముచేఁ బాంచాలురను, పురజిత్కుంతిభోజాదులనుబరిమార్చి భీమార్జునులచేఁ బరాజితుఁడయ్యెఁ. జయత్సేనాది మాగధులు భీమునిచే హతులయిరి. క్షుద్రాళకాధిపుని

వద్ద, అశ్వత్థామయను కుంజరముండెను. ఆకుంజరమును భీముఁడు వధించెను. వాసుదేవ సంచోదితుఁడయి, ధర్మనందనుఁడు 'అశ్వత్థామ హతః' అను వాక్యము ద్రోణునితోఁ బలికెను. 'పుత్త్రవధ శ్రవణానంతరము యుద్ధముద్యజించెద'నని ద్రోణుఁడు తొల్లి ధర్మసుతునితో రహస్యమునఁ జెప్పెను. నిక్కముగాఁ బలుకుమని ద్రోణుఁడడిగెను. ఉచ్చైస్స్వరముతో సత్యమనియు సుందరస్వరముతోఁ గుంజరమనియు ధర్మజుఁడు చెప్పెను. ద్రోణుఁడు వ్యథితమస్కుఁడయి చూచుచుండెను. 'గుణవంతుఁడగు విప్రునకు క్షత్త్రధర్మోపజీవనము విహితకృత్యము కాదని భీముఁడు ద్రోణునాక్షేపించెను. అంబరవీథినుండి విశ్వామిత్ర, జామదగ్ని భరద్వాజ గౌతమ వసిష్ఠ కాశ్యపాత్రిమునులు 'ఇక నిందజేయవల'దని భీమునితోఁ బలికి 'యుద్ధము త్యజించి, ఇక విచ్చేయుమ'ని ద్రోణుని బ్రార్థించిరి. ద్రోణుఁడనంగ శస్త్రోపేతుఁడయి మహాంబుజ శ్రీకృష్ణుని స్మరించుచు నిజరూపముతో నంబరమార్గమున స్వర్లోకమున కేగెను. పాండవులచ్చెరువొందిరి. ధృష్టద్యుమ్నుఁడు ఖడ్గముతో గురువరుని శిరమ్ముద్రుంచి కృపాశ్వత్థామలకు భయపడి హయారూఢుఁడయి పఱువెత్తెను. పాండవులు, సాత్యకియు, ధృష్టద్యుమ్నుని పలువిధముల నిందించిరి. 'భూరిశ్రవుని సాత్యకి యెటులఁజంపెనో విచారింపుడ'ని ధృష్టద్యుమ్నుఁ డాక్షేపించెను. సాత్యకి గదనెత్తెను. కృష్ణుఁడేతెంచి కలహములను నివారించెను. అశేష రిపువర్గమును గావించెదనని ద్రౌణి ప్రతిజ్ఞజేసి నారాయణాస్త్రము ప్రయోగించెను. 'మీరందఱు నిలువఁబడి నారాయణుని మనసా స్మరించుచు నంజలిజేసి అస్త్రమునకు నమస్కరింపుడ'ని కృష్ణుఁడు పాండవాదులకు దెలపొనఁగెను. భీముఁడు మాత్రము నమస్కారముజేయక నిలుచుండెను. అగ్ని యగ్నితోఁ గలసినటుల నారాయణాస్త్రము వృకోదరమూర్తి భాగము నంటిచనెను. పాండవులు మరల ఘోరయుద్ధము సల్పుచుండ, దుర్యోధనుఁడు 'ఇక నొకసారి నారాయణాస్త్రము ప్రయోగింపు

మ'ని ద్రౌణిని వేడుకొనెను. 'ఇక నాతఁడు అమోఘ!' ని గురుపుత్త్రుఁడు నుడివెను. దివ్యాస్త్రములన్నియు వ్యర్థములయ్యెనని ద్రౌణి రణరంగమును వీడి చనుటకుఁ బయలు వెడలెను. వ్యాసుఁడు వచ్చి 'నీ వుశివుఁడవు. పాండవశిబిరస్థ సేనాహననరూపమహాకార్యము జేయుటకు నీ వొక్కఁడవే సమర్థుఁడవు. దేవకార్యసంసిద్ధికై నీవవతరించితివ' ని పలికి అదృశ్యుఁ డయ్యె.

అధ్యాయము 27.

కర్ణుఁడు సేనానియయి రణరంగము జొచ్చెను. గజారూఢుఁడయి భీముఁడు సుయోధనునితోఁ బోరుచుండెను. క్షేమధూర్తుఁడు భీముని గజమును జీల్చివైచెను. భీముఁడు శత్రుపక్షస్థితవీరులను దునుమాడెను. కౌరవానీకము క్షోభిల్లెను. పాండవపక్షమున వాయుదేవుఁడు, కౌరవపక్షమున రుద్రదేవుఁడు నుండిరి. దేవదానవులు సమరగతులఁ బరికించి అచ్చెరువొందిరి. భీముఁ డత్యధికబలజ్ఞానయుతుఁడు. ద్రౌణిప్రయుక్తాస్త్రములను సంహరించెను. భీమహస్తప్రయుక్తశరతాడితుఁడయి ద్రౌణి మూర్ఛిల్లెను. వృకోదరుఁడు కొద్దిగా డస్సెను. సుయోధనుఁడు గదతో ధర్మజుని గొట్టుటకు సిద్ధమాయెను. భీముఁడే తెంచుచుండెనని భీతినొంది కృపుఁడు సుయోధనునిఁ దోడ్కొనిపోయెను. కర్ణుఁడు నకులుని కంఠదేశమందు బాణముతోఁ గొట్టి పాండవానీకము ప్రవేశించెను. వింద దంబ వీరికెగసి సాత్యకితో ఖడ్గయుద్ధము జేసి హతుఁడయ్యె. ధృష్టద్యుమ్నుఁడు భీతుఁడయి భీముని శరణుజొచ్చెను తగిన సారథి లేకుండుటవలనఁ బరాజయము ప్రాప్తించెనని కర్ణుఁడు పలికెను నీచునకు సారథ్యము సలుపుట ఉత్తమధర్మము కాదని శల్యుఁడు నుడివెను. రథికునికంటె సారథియే శ్రేష్ఠుఁడయి యుండవలయునని శాస్త్రనిర్ణయము. కృష్ణుఁడు సర్వోత్తముఁడు, సారథియయ్యె. రుద్రుని కబ్రహ్మ సారథ్యము సలిపెను. నీయొక్క సారథ్యము లేక గెలుపు కలుగదు. ర్యుఁడు సమయము కాద' ని సుయోధనుఁడు శల్యుని వేడుకొనెను.

పార్థునిఁజూపించిన వానికి బహుమానముల నొసంగెదనని కర్ణుఁడు చెప్పినపలుకులను విని శల్యుఁడు 'నక్క సింగమును జయించునా ? పార్థుఁడెక్కడ ? నీవెక్కడ ? జీవితేచ్ఛకలదేని యాతనితో వైరము మానుము ' ని పలికెను.

'కర్ణుఁడుశల్యునినిందించెను. సారథితోఁ వైరముబెట్టుకొని నరథికునకు జయముచేకూరునా ? అశ్వత్థామకృపసుయోధనాదివీరులు కర్ణునకంగరక్షకులయిరి. శల్యప్రవర్తితరథారూఢుఁడయి కర్ణుఁడుభీమపార్షతశినిప్రవిరాభిరక్షితంబయినపాండవానీకమును నాశముచేసిధర్మజుని విరథుఁజేసి గట్టిగామర్దించి దురాలాపములఁ బలికెను 'భీముఁడు సుయోధనునిఁ బరిమార్చుటకు సిద్ధముగనున్నాడు. పతిరక్షణ తత్పరుఁడవయి యుండుము' ని శల్యుఁడుకర్ణుని స్థలాంతరమునకుఁదోడ్కొనిపోయెను. యుధిష్ఠిరావనార్థము సాత్యకి ధృష్టద్యుమ్నులను నియోగించి, భక్షితసర్వవిశ్వుఁడగు హరునిమాడ్కి భీముఁడు కౌరవానీకము నంతమొందించెను. కర్ణహస్తప్రముక్త బహుతీక్ష్ణ బాణతాడితుఁడయి వృకోదరుఁడు వజ్రసదృశబాణము ప్రయోగించి కర్ణునిమూర్ఛిలఁగొట్టి క్షురనామకఛేదనకర్మ శస్త్రముచేనాతనిజిహ్వను గోయుటకు సిద్ధపడెను. శల్యుడువారించెను. ద్రౌణిపాండవసేనను హతముచేసి యుధిష్ఠిరాదులను విరథులఁగావించెను. ఏమియుఁదోఁచక ధర్మజుఁడు 'క్షాత్రధర్మమునాశ్రయించి హింసచేయుటవిప్రునకు న్యాయముకాద' ని గురుపుత్రునివేడుకొనెను : అంతటద్రౌణి క్షణములోశరపంజరముఁగల్పించివిజయునిబంధించెను. పార్థునకత్యధికబలజ్ఞానముల మరియుండెను. గుహ్యాస్త్రములనువిజయుఁడు ప్రయోగించెను. గాండీవముయొక్క మౌర్విఛేధింపఁబడెనని విజయుఁడశ్వత్థామయొక్క సారథిని కూలనేసెను. సారథ్యముస్వయముగానలుపుచు ద్రౌణిమరలఁబార్థునిబంధించెను. కృష్ణవివర్ధితజవోపేతుడయి, విజయుఁడు ద్రౌణిరథయుతాశ్వముల ప్రగ్గములను ఛేదించెను. హయములు బెదరి రథమునుదూరమునకు

గొంపోయెను. పార్థునకు సారథి శ్రీకృష్ణుఁడు, కార్ముకము గాండీవ అభేద్యరథము. అవధ్యములయిన హయములు హనుమదంకిత ములభించెను. మఱియు వాసుదేవుని సంకల్పమున కనుకూలముగాఁ నుండవలయు' నని గురుపుత్త్రుఁడు రోషించి విజయునివీడి పాండ్యభూపతిని బరిమార్చి ధృష్టద్యుమ్నుని భూతలమునఁ బడవైచి మర్దించుచుండెను. భీమపార్థులేతెంచి ధృష్టద్యుమ్నుని సంరక్షించిరి.

అనంతరము ధృష్టద్యుమ్నుఁడు కృతవర్మనోడించి మూర్ఛిలఁ గొట్టెను. సుయోధనుఁడు నకులసహదేవులను మర్దించెను. ధర్మజుఁడును విరథుఁడయ్యె. రథము, హయములు, పతాకములు ధ్వస్తములాయెను. కర్ణుఁడేతెంచుచుండెనని భీముఁడు పరికించి సుయోధనుని విరథుఁగావించి కర్ణపుత్త్రుఁడగు సుషేణుని మృత్యువనకర్పించెను. కర్ణుఁడు నకులసహదేవాదుల నోడించి తీక్ష్ణసాయకములచే యుధిష్ఠిరుని మర్దించుచుండె. సుయోధనావనార్థము శల్యుఁడు కర్ణునిఁ దోడ్కొనిపోయెను. ధర్మజుఁడు మెల్లమెల్లగా శిబిరము జేరెను. కర్ణసుయోధనులు పాండవ సేనలఁజొచ్చి అల్లకల్లోలము గావించిరి. సాత్యకియు ధృష్టద్యుమ్నుఁడు నే కాలమున విగతరథాయుధులగుటవలన సేనలు చెదఱిపోయెను. భీముఁడేతెంచెను. దుర్యోధనుఁడు వివాహనాయుధుఁడయి మరలిపోయెను. కర్ణుఁడు సర్వాస్త్రనాశనసమర్థంబగు భార్గవసంజ్ఞకాస్త్రము ప్రయోగించెను. దీనికి సరియగునది ముల్లోకములఁగానఁబడదు. పరశురామానుగ్రహమున భీముఁడు సురక్షితుఁడయియుండె. పార్థుఁడును భీతినొందిపఱువెత్తెను. పఱువెత్తిన వారలీయస్త్రముచేఁ బీడింపఁబడకుండునటుల పరశురాముఁడు హద్దుపెట్టెను. అగ్రజుని వార్తఁగనుఁగొనుటకు పార్థుఁడు భీమునితోఁ బలికెను. 'సంశప్తకులతోఁ గర్ణునితో నేనొక్కఁడనే కదనము సలిపెద. నీవేగుము' ని భీముఁడు నుడివెను. కర్ణునిఁబరిమార్చి కృష్ణార్జునులేతెంచిరని ధర్మజుఁడు బహుమానపురస్సర వాక్యములఁబలికెను. ఇకఁబరిమార్చెదనని విజయుఁడు విన్నవించిన వాక్యమునాలించి 'చాలుఁ

జాలు. నీవు షండుఁడవు. మిథ్యాప్రతిజ్ఞఁ జేసితివి. భీమసహాయమువలన బ్రదికితివి. గాండీవమును కృష్ణునకునయిన భీమునకునయిన నర్పింపుము' ని నిందించెను. పార్థుఁ డుగ్రుఁడయి ప్రతిజ్ఞాపాలనార్థము ధర్మజునిఁ జంపుటకు ఖడ్గము నెత్తెను. 'గురుజననింద వధతో సమమగు శిక్ష' యని కృష్ణుఁడు నుడివెను. పార్థుఁడగ్రజుని నిందించి పశ్చాత్తప్తుఁడయి స్వవధకు సిద్ధమాయెను.

'ఆత్మస్తుతివలన నాత్మహననముకంటె నధికపాపము సిద్ధించును' ని కృష్ణుఁడు బోధించెను. గర్వపరిహారమాయెనని విజయుఁడు కృష్ణునకు మ్రొక్కెను. 'అశక్తుఁడను: భీమునకు రాజ్యము నర్పించి వనమున కేగెద' నని ధర్మజుఁడు శయ్యనుండి డిగెను. పార్థకృతప్రతిజ్ఞకుఁ గారణాంతరమును రహస్యమునఁ బోధించి శ్రీకృష్ణుఁడు ధర్మజుని శాంతచిత్తునిఁ గావించెను. పార్థుఁడగ్రజునకు నమస్కరించి రణరంగమున కేగెను. భీముఁడు శకునిని ప్రాణావశిష్టుఁ జేసి విడిచెను. పాండవానీకమును నాశనము చేయుచున్న దుశ్శాసనునిఁ బట్టి భీముఁడు నేలఁగూలనేసి యుద్ధాఖ్యయజ్ఞమునందు సామమంత్రములచేఁ నరివక్షస్స్థలమును గదచే భేదించి రక్తాఖ్యసోమమును మన్యుసూక్తప్రతిపాదితనృసింహునకర్పించి శత్రువిభీషణార్థ మపేయంబగుమానుషరక్తమును పంటిచేనయినముట్టక ద్రావినటుల నటించి 'వాసుదేవుని సంకల్ప ప్రకారము పాపఫలానుభవకాలము సిద్ధించెన' ని క్రూరవాక్యములఁ బలికెను. అశ్వత్థామ భీతుఁడయ్యె; రాధేయుఁడు వెఱపునొంది కనులుమూసికొనెను. దుర్యోధనానుజులనేకులీసమయమున భీమునిచే హతులయిరి. నకులుఁడసిచర్మహస్తుఁడయి మూఁడువేలమంది వృషసేన భటుల నంతమొందించెను. వృషసేనుని (కర్ణాత్మజుఁడు) విజయుఁడొక్క బాణమున నేలఁగూల్చెను. భీమసైనేయ పాంచాలాభిగుప్తుఁడయిన పార్థుఁడు, సుయోధన ద్రౌణి కృపాభిరక్షితుఁడగు రాధేయునితో మరలయుద్ధమును బ్రారంభించెను. కృష్ణప్రేరిత బాహువీర్యుఁడగు విజయుఁడు బాణతతులఁ

ప్రయోగించెను. వెనుకదీయక రాధేయుఁడును ఘోరముగాఁ బోరెను. ఉభయపక్షస్థసేనానులు దూరమున నిలువఁబడి సమరగతులఁ జూచుచుండిరి. అశ్వత్థామ 'సుయోధనా! భీమబలము విదితపూర్వమే కదా! పార్థుఁడును భీమతుల్యుఁడే. ఇప్పుడయ్యన సంధికై యత్నింపుము. ధనంజయుఁడు కృపాళుఁడు. వాసుదేవుఁడు దయావయోధి, శరణాగతవత్సలుఁడు. ప్రాణభయముచే నేనిట్టులఁ బలుకుచున్నానని తలఁపకుము. ఏను చిరకాలజీవిని. కృపునకుఁ జావులేద'ని పలువిధముల బోధించెను. 'ఇప్పుడు సంధికై యత్నించితినేని లోకము నన్ను నిందించును. జయము ఈశ్వరాధీనము. శక్తికొలఁది సమరమునసలిపెద'నని సుయోధనుఁడు స్పష్టముగాఁ బలికెను. కర్ణార్జునులు బ్రహ్మాస్త్రమును సమితము ప్రయోగించిరి. విజయునకు బలమధికమగుచుండె. కర్ణునకుఁ గ్రమక్రమముగా బలము తగ్గుచుండెను. వినుకునొంది కర్ణుఁడు నాగమయశరమును బ్రహ్మాస్త్రముచే నభిమంత్రించి పార్థుని భ్రూమధ్యమునందు లక్ష్యముంచి ప్రయోగించెను. వాసుదేవుఁడరదము నయిదంగుళములు క్రుంగఁగొట్టెను. అద్దాన నాగమయశరము విజయుని కిరీటమునుద్రించి దివికేగెను. పార్థుఁడు దివ్యాస్త్రము ప్రయోగించెను. బ్రాహ్మణశాపకారణమున రాధేయునిరథము క్రుంగిపోయెను. పరశురామదత్త శాపనిమిత్తమున నాసమయమున నేదివ్యాస్త్రము ప్రయోగార్హమయి యుండదో కర్ణునకుఁదోచదాయె. రథచక్రము నెత్తుటకవకాశము నొసఁగుమని కర్ణుఁడు పార్థుని యాచించెను. 'ఈసమయమునఁ గర్ణునిఁ గూలనేయుమ'ని కృష్ణుఁడానతిచ్చెను. రుద్రదత్తశరము ప్రయోగించి పార్థుఁడు కర్ణుని నేలఁగూల్చెను. సుయోధనుఁడు దీనముఖుఁడయి మరలిపోయెను. ధర్మజుఁడు రణరంగమునకేతెంచి కర్ణదేహమును జూచి సంతుష్టుఁడయ్యె.

అధ్యాయము 29.

శల్యుఁడు సేనానియయి రణరంగముఁ బ్రవేశించెను. పాండవు

తియుదయమున రణాభిముఖులై వచ్చిరి. యుధిష్ఠిరునకు భీముఁడగ్ర భాగమునను, వాసుదేవాభిరక్షితుఁడగు విజయుఁడు పృష్ఠభాగమునను, ధృష్టద్యుమ్నులు పార్శ్వములయందు నుండిరి. కవలలు చక్రరక్షకులైరి. శల్యునకుఁ బురోభాగమున నశ్వత్థామయు, వెనుకక్రమమున సుయోధనుఁడు నాతనితమ్ములును, పార్శ్వములయందు కృతవర్మయు కృపుఁడునుండిరి. శకునిశాకునేయులంగ రక్షకులు గానుండిరి. భీమహాస్త్రప్రముక్తతీక్ష్ణ సాయకములను గురుపుత్రుఁడు విరథుఁడయ్యెను. శల్యునిచే యుధిష్ఠిరుఁడును విజయునిచే శల్యుఁడును పరాజితులయి విరథులయిరి. భీమదుర్యోధనహస్తప్రముక్త బాణతతులచే గగనమంతయు నాచ్ఛాదితంబయి అంధకారము ప్రసరించెను. వీరలందఱు ద్వంద యుద్ధము సల్పుచుండిరి. పార్థశల్యులు చిరకాలము సమముగాఁబోరిరి; అనేకపర్యాయములు పార్థశల్యులు మూర్ఛాగతులయి ధ్వజదండములను గౌఁగలించుకొనిరి. ధర్మరాజు శల్యుని సారథిని హయములను హతముజేసెను. శల్యుఁడు సాత్యకి ధృష్టద్యుమ్న నకులసహదేవులను మర్దించి శంఖము బూరించెను. భీమశరసంపీడితుఁడయి శల్యుఁడు కవచమునుగూడఁ గోల్పోయి ప్రాణావశిష్టుఁడయి పడియున్న సమయమున ధర్మజుఁడు సత్యధర్మఫలకములగు దివ్యాస్త్రములతోఁ బొందుపఱచి అమోఘశక్తిని ప్రయోగించెను. మధ్యాహ్నసమయమున మద్రరాజు దేవలోకమున కేగెను. సంశప్తకులను, సుశర్మను పార్థుఁడంతమొందించెను. ఈసమయమున వృకోదరుఁడు కౌరవసేనలను నిశ్శేషముగా హతముచేసెను. నకులునిచే శాకునేయుండును, సహదేవునిచే శకునియు, హతులైరి. ద్రౌణికృపకృతవర్మలు భీతులయి రణరంగమునుండి పఱువెత్తిపోయిరి. సుయోధనుఁడొక్కఁడే రణరంగమున నిర్భయుఁడుగా బాణవృష్టులఁగురిపించి పాండవులను మూర్ఛిలఁగొట్టి సాత్యకి శిఖండి, యుధిష్ఠిరధృష్టద్యుమ్నులను విరథులఁగావించెను. యుధిష్ఠిరగ్రహాకారము హయారూఢుఁడయి వచ్చుచున్న సుయోధనుని భీముఁ

కను విశాలాక్షునిఁ గావించెను. ద్రోణియుఁడో తక సుయోధనుఁడు జ
లస్తంభనము జేసి దూర్వాసదత్త మహామంత్రపురశ్చరణార్థము ద్వైపా
యనహ్రదమునకేగి దాఁగెను. కృతవర్మకృపులతోఁ గర్తవ్యమును
గూర్చి విచారించుచుండె.

పాండవులరాకఁ జూచి అశ్వత్థామాదులు తలువెత్తిరి. శ్రీకృ
ష్ణోపదిష్టయుక్తులను ధర్మజుఁడు సుయోధనుని క్రూరవాక్యములచే యు
ద్ధమునకు రమ్మని పిలిచెను. దండహత సర్పమువలె నిట్టూర్పు విడిచి
'తాపసినయిపోయెద. సమస్తరాజ్యమును నీవేలుకొనుము' అని దుర్యో
ధనుఁడు పలికెను. ధర్మరాజు 'నిఖిలజగదేక నాయకుని హితోపదేశ
ములనయిన లెక్కసేయక సూచ్యగ్రభేదిత ప్రదేశమునయిన నర్పిం
చుటకు నీకు మనసు పుట్టదాయెను. నీపలుకులిప్పుడాశ్చర్యముగా ను
న్నవి. క్షత్రియునకుఁ బ్రతిగ్రహణాధికారము లేదని నీకు విదితము.
నిన్ను జంపి రాజ్యముఁ జేపట్టుటకు మేము ప్రతిజ్ఞ జేసితిమి. జలంబులందు
దాఁగియుండుట క్షాత్రధర్మమా? కురుకులమున కపకీర్తి వచ్చెను. దే
హమస్థిరము' అని వాగ్బాణములఁ బ్రయోగించెను. 'కవచము లేదు. కి
రీటము లేదు. ఆయుధములు లేవు.' అని సుయోధనుఁడు పలికెను.
'కవచాదులనొసఁగెద. మాలో నొక్కనితోఁ బోరుసలుపుము. వా
నిని జయించితివేని రాజ్యము నీవేలుకొనుము' అని ధర్మనందనుఁడు ను
డివెను. 'మీలో నలువురు దుర్బలులు; భీమునితో గదాయుద్ధము స
లిపెద' అని సుయోధనుఁడు చెప్పెను. భీముఁడతిసంతోషమున
నుప్పొంగెను. శ్రీకృష్ణుఁడు 'ధర్మజా నీవేమియు నెఱుఁగవు. భీమున
కుఁదుల్యుఁడెవ్వఁడును లేఁడు. గదాయుద్ధమున సుయోధనుఁడు సుశి
క్షితుఁడు; భీమునకు నంత యభ్యాసము లేదు. ఊరువులఁ దెగఁగొట్టెద
నని భీముఁడు ప్రతిజ్ఞ జేసియున్నాఁడు. గదాయుద్ధమందు నాభికి నధో
భాగమునఁ గొట్టుట ధర్మము కాదు. విపత్సమయమున నధర్మాశ్రయ
ణము విహితంబయియుండును. ఏయుపాయము చేసియైన దుష్టశిక్ష
కర్తవ్యము' అని నుడివెను.

యుద్ధారంభమున 'ఊరువిచ్ఛేదమునకుఁ బ్రతిజ్ఞజేసితిని. ఈ మాటను మఱువకుము' అని భీముఁడు సుయోధనునకు స్పష్టముగాఁ జెప్పెను. సుయోధనుఁడనేక చిత్రమార్గముల గదాయుద్ధము సలుపుచుండ బలుఁడేతెంచి సమరమును వారించుటకు వ్యర్థముగా ననేక ప్రయత్నములు సలిపెను. భీమసుయోధనులు నియస్థాన విశేషములందుఁ జరించుచుండిరి. భీముని వంచించుటకు సుయోధనుఁడు తలక్రిందయి వర్తించెను. వాసుదేవ సంచోదితుఁడయి వృకోదరుఁడు గదతోఁ గొట్టెను. విదారిత పృష్ఠముఖ్యాలస్థానుఁడయి సుయోధనుఁడు భువిపైఁ బడెను. ప్రతిజ్ఞాప్రకారము భీముఁడు నిజపాదములచే సుయోధనుని శీర్షమును మర్దించెను. 'అధర్మమధర్మము' నుచు హలాయుధుఁడు భీముని వధించుటకువచ్చెను 'తలక్రిందయి సుయోధనుఁడు చరించుచున్న సమయమున నాభికిమూర్ధ్వభాగమునఁ గొట్టఁబడెను. మఱియు నూరుభేదనము జేసెదనని భీముఁడు నుడివెను. భీమునితప్పేమియును లేద'ని రహస్యమున నుపదేశించెను. బలుఁడు వెడలిపోయెను.

భీమకృతదుష్టహననాది మహత్కార్యమునందు దోషమేమియును 'లేదని కృష్ణుఁడెన్నివిధముల బోధించినను ధర్మజునకు విశ్వాసము పుట్టదు. సుయోధనుఁడు స్ఫురితాధరోష్ఠుఁడై 'కృష్ణా! పార్థాదులను పాపకార్యములందుఁ బ్రవర్తింపఁజేసిన మహాపాతకుఁడవు. నాకంటెనధికుఁడెవ్వఁడు? కూపతటాకఖననాది శాశ్వతకార్యములనేక యాగములఁజేసితిని; శత్రుమూర్ధ్నిభాగమున మత్పాదములనిడి తుదకు రణరంగమందుఁ బ్రాణములనర్పించితిని. ఇచ్ఛావిషయక సర్వభోగముల ననుభవించితిని. జన్మప్రభృతి పాండవులు దుఃఖమును దారిద్ర్యమును ననుభవించుచున్నారు. పాండవులు సర్వదాకూటయోధులు. ఇకనయిన వారికేమియును లేదు. వీరరహితంబయి రత్నహీనంబయినభూమిని బాలింపవలయునని పలికెను. ఆత్మస్తుతియు, హరినిందయుఁజేసిన మహాపాతకునకు, శాశ్వతనరకముసిద్ధించుటయాశ్చ

ర్యముకాదు. ధర్మమార్గముననే వృకోదరుఁడు సుయోధనునిఁ జంపెనని శ్రీకృష్ణుఁ డుద్ఘోషించి పలికెను. ధర్మమేయని జనులు పలికిరి. దేవతలు పుష్పవృష్టులఁ గురిపించిరి. పుత్త్రుఁడు హతుఁడాయెనని సంజయుని వలన ధృతరాష్ట్రుఁడు విని దుఃఖము చేఁబడియుండెను. గాంధారి పతి మహాపతివ్రత, ఏమి శాపము పెట్టునోయని పాండవులు భీతినొంది కృష్ణునిఁ బుత్తెంచిరి.

కలికాలమాసన్నమయ్యె. శ్రీకృష్ణుఁడు రాత్రిసమయమునఁ బాండవులను సాత్యకినిఁ దోడ్కొని కౌరవశిబిరమున కేగెను. భగ్నోరుపాదుఁడయి సుయోధనుఁడు పవళించి శ్వాసలు విడుచుచుండెను. 'నాచేఁ జేయఁబడఁదగినపని లేమున్నద'ని ద్రౌణి సుయోధనుని నడిగెను, 'పాండవకులమును నాశము చేయుము. మదీయక్షేత్రమునఁ బుత్త్రునిఁ బుట్టించి వానిచే భూరక్షణాదికార్యముల నొనర్పుమ'ని సుయోధనుఁడు చెప్పినపలుకులకు ద్రౌణి సమ్మతించెను. కృష్ణ భీమ పార్థులను వీక్షించి ద్రౌణికృపకృతవర్మలు భీతులయి వనమున కేగి వటవృక్షముక్రిందఁ గూర్చుండిరి. కృపకృతవర్మలు నిదురించిరి. వృక్షమునాశ్రయించి నిదురించుచున్న వాయసముల నన్నిటిని గుడ్లగూబ సంహరించెను. ఈ యర్థమును ద్రౌణి పరికించి కృపసాత్యకులఁ దోడ్కొని పాండవశిబిరముకడ కేతెంచెను. వాసుదేవసంచోదితుఁడయి రుద్రుఁ డశ్వత్థామతోఁ గదనమునలిపి సమస్తాస్త్రముల నుగ్రసించి మరల సర్వాయుధములను, దివ్యాస్త్రములనొసంగి 'శ్రీకృష్ణుని యాజ్ఞచొప్పునఁ బాండవశిబిరమును రక్షించుచున్నాను. సంహారక్రియాసిద్ధికొఱకు నీవు మార్గమునొసఁగుమని వాసుదేవుఁడానతిచ్చెనని పలికెను. వాసుదేవానుగ్రహమున ద్రౌణి స్వస్వరూపజ్ఞానము సిద్ధించెను. శిబిరమునుండి వెడలివచ్చినవారల నెల్ల హతముచేయుఁడని కృపసాత్వతులకుఁ జెప్పి ద్రౌణి శిబిరాంతరప్రదేశముఁ జొచ్చి నిద్రాపరవశుఁడయి పడియున్న ధృష్టద్యుమ్నుని వక్షస్థలమునఁ గొట్టి, 'అధర్మమార్గముననయినఁ బౌరులు హంతవ్యులనుటకు సం

దోషములేదని శాస్త్రమున్నది. గురుహంతకునకు శస్త్రపూతలోక
ములసిద్ధించునని పలికి పాశముచేగంఠమును బంధించి ధృష్టద్యు
మ్నుని హతముచేసెను. యుగాంతకాలానలవేగమున స్థలాంతర
మున కేగి సవ్యాపసవ్యమార్గముల బాణములను బ్రయోగించి శిఖం
డిని ద్రుపదసంతానమును, పాంచాల సుతులను, పాండవ సేనలను
బరిమార్చెను. భీమపుత్త్రుఁడగు శర్వత్రాతుని రుద్రుఁడతిరయము
న కైలాసమునకుం గొంపోయెను. ఈతఁడవధ్యుఁడు. పాండవసు
తుల శిరములను హస్తమందిడికొని ద్రౌణి సుయోధనునికడ కేగె
ను. సుయోధనుఁడు సంతసించి ప్రాణములనువిడిచెను. ఈవృత్తాం
తము పాండవుల కెఱిఁగింపఁబడెను. భీముఁడు ద్రౌణి కృప కృతవ
ర్మలనోడించెను. శ్రీకృష్ణుఁడు పార్థాదులతోఁగలసి రణరంగమున కే
తెంచెను. ద్రౌణి బ్రహ్మాస్త్రమును బ్రయోగించెను. భీముఁడు భ
విష్యద్బ్రహ్మ. అద్దాన నీయస్త్రమునకు ఋషియాతఁడె. నారాయ
ణుఁడే మంత్రదేవత. అస్త్ర మమోఘమయినదనియు, భీముఁడవ
ధ్యుఁడనియు, తెలుపుటకు బ్రహ్మాస్త్రమునునిర్వర్తింపఁజేయుమని వా
సుదేవుఁడు భీమునకానతిచ్చెను. 'ద్రోణపుత్త్రునకుశుభమగును స
మస్తభూతములకు నకును శుభంబగునని కృష్ణునిమదినెంచి పార్థుఁ
డు మరల బ్రహ్మాస్త్రము బ్రయోగించెను. అస్త్రద్వయ సంఘట్టన
మువలన లోకమునకు హానిప్రాప్తించునని వ్యాసుఁడు విచ్చేసి నిజ
యోగమహిమచే నస్త్రములను మారమునసనిలిపెను. మహాపత్కా
లమున శాంత్యర్థమీయస్త్రము బ్రయోగించితినని పార్థుఁడును, కే
వలమువన్ని వారణార్థము బ్రయోగించితినని ద్రౌణియు విన్నవించి
రి. బ్రహ్మాజ్ఞవలన విజయుఁడు బ్రహ్మాస్త్రమును నిర్వర్తింపఁజేసె
ను. ద్రౌణియసమర్థుఁడయ్యె. వాసుదేవుఁడు 'ఋతుకాలమునందు
మాత్రము స్వస్త్రీరమణమున వేషించిన పార్థుఁడే బ్రహ్మచర్యవ్ర
తానుష్ఠానతత్పరుఁడు. ద్వేషించియయ్యు దుర్యోధనక్షేత్రమందపత్యో
త్పాదనము భిక్షకాంక్షించుటవలననే బ్రహ్మచర్యవ్రతమునకు హాని

సిద్ధించెను. ఇంతకుమున్నె భీమునిచే జితుఁడవయితివి. ఆశ్రామరక్షోహరణసమర్థంబును, క్షుత్తృట్ శ్రమాపనయనసమర్థంబయి ధ్వాంతహారంబయి, అలౌకికానందజనకంబయి నీ శిరోభాగమున విరాజిల్లుచున్న దివ్యమణిని భీమునకర్పించుమని ద్రౌణికి శెలవొసఁగెను. ద్రౌణి బ్రహ్మాస్త్రమును నీవే నిర్వీర్యంబుఁ జేయుమని వ్యాసుఁడు పార్థునకానతిచ్చెను. 'పాండవులలో నొక్కనిసంతానమునకు మాత్రము హానిప్రాప్తించకుండునటులఁ జేయుమ'ని కృష్ణుఁడు ద్రౌణితో బహుభంగులఁజెప్పెను. ద్రౌణి 'నీకు సుభద్రయందధిక పక్షపాతముకలదని విదితమయ్యె. ఉత్తరాగర్భకృంతనార్థ మస్త్రముఁ బ్రయోగించెద'నని నుడివెను. కృష్ణుఁడు 'నీదుష్టబుద్ధి నాకు విదితమయ్యె. ఉత్తరాగర్భము నభిరక్షించెద. పాండుసంతతి పృథ్విపై నున్నంతవఱకు వ్రణసంచితాంగుఁడవయి విపినములలోఁ జరించుచుండెద'వని ద్రౌణికి శాపముబెట్టెను. అశ్వత్థామను జంపెదనని పార్థుఁడు ప్రతిజ్ఞచేసెను. ద్రౌణి చిరకాలజీవి. ఇప్పటికినాతఁడు వ్యాసునివద్ద తత్వవిద్యల నభ్యసించుచున్నాఁడు. భవిష్యద్ద్వాపరంబున నీతఁడు వేదవిభాగములఁ జేయఁగలఁడు. అనంతరము సప్తఋషులలో నొకఁడయ్యి రుద్రదేవునితో నైక్యమగును. కృపుఁడు పాండవసంతతికి గురుఁడయ్యె. ఇప్పుడాతఁడు వ్యాససముఖమ్మునఁ దత్త్వవిద్యల నభ్యసించుచున్నాఁడు. కాలక్రమమున మునిసప్తకములోఁజేరి కడతేరును. కృతవర్మ ద్వారకకేగను.

శ్రీకృష్ణవేదవ్యాస సమేతులయి పాండవులు రాజధానియందుఁ బ్రవేశించిరి. ధర్మజుఁడు ధృతరాష్ట్రునకుఁ బ్రణమిల్లెను. గదాభ్యాసనిమిత్తమున సుయోధనుఁడు నిర్మించిన యినుపబొమ్మను ధృతరాష్ట్రుని పురోభాగమునఁ గృష్ణుఁ డుంచెను. వృకోదరుని బలవీర్యములకు సంతసించినటుల ధృతరాష్ట్రుఁడాబొమ్మను కౌగలించుకొనెను. అయోమయప్రతిమ చూర్ణమయ్యె. చచ్చితినని మందహాసము జేయుచు భీముఁడును బ్రణమిల్లెను? 'ఇప్పటికిని దుష్టబుద్ధినివీడ

కుంటివ'ని కృష్ణుఁడు ధృతరాష్ట్రుని నిందించెను. నమస్కరించుచున్నప్పుడు ధర్మజుని పాదాంగుష్ఠ నఖములు గాంధారి కంటఁబడి దగ్ధములాయెను. అద్దాన ధర్మజుఁడు కునఖుఁడయ్యె. 'అధర్మమార్గమున నా పుత్రుల నేలవధించితివి? అపేయంబగు నరశోణితము నెటుల పానముఁజేసితివ'ని గాంధారి భీముని నడిగెను. 'ప్రతిజ్ఞా బద్ధుఁడనయితిని. పాపులు పరిశుద్ధమార్గముల హంతవ్యులు కారనియు సధర్మమార్గముల హంతవ్యులనియు శ్రుతులు పలుకుచున్నవి. శత్రువిభీషణార్థము నరశోణితముఁ ద్రావినట్లు నటించితిని. ఇదియు వేదదృష్ట ధర్మమే. పంటికొనచేనయిన రక్తమును స్పృశించలేదు' అని భీముఁడు విన్నవింపుచుండ ధృతరాష్ట్రుఁడు 'మాదుగాళ్ళ ముసలివారమయితిమి వార్థక్యమున నూతకోలగానుండుటకు నొక్కని నయిన విడువకుంటివి. ఇది న్యాయమా' యని అడిగెను. అనపరాధియొక్కఁడయినను లేడు. నేనేమిజేయఁగలనని భీముఁడుత్తరము చెప్పెను. గాంధారియొక్క తపోబలమునకుఁ గొంత హ్రాసమును గల్పించుట వేదవ్యాసుఁడు మదినెంచెను. గాంధారి శ్రీకృష్ణునిఁజూచి 'నా కులనాశనమునకు నీవు కారణుఁడవు. ఇటుల నీకులము నశించుగాత' యని శాపముఁబెట్టెను.

'అన్యోన్యకలహములవలన కులనాశనమగుట కింతకుమున్నె సంకల్పించియుంటిన'ని కృష్ణుఁడు నగుచుఁ బలికెను. స్వోత్తమాపరాధమువలన గాంధారియొక్క తపోబలమునకు నాశముఁగొంతకలిగెను. ప్రతిజ్ఞాప్రకారము భీముఁడు దుర్యోధనాదుల కళేబరములను ద్రౌపదికిఁ జూపించెను. భీష్మబాహ్లీక ద్రోణశల్యాదుల దేహములను పాండవులు దహనముచేసిరి. కర్ణుఁడగ్రజుఁడని కుంతి పాండవులకుఁ జెప్పెను. ధర్మజుఁడు చింతనొంది 'స్త్రీల హృదయమున రహస్యముఁ దాగియుండద'ని శాపముఁబెట్టెను.

అధ్యాయము 29.

శ్రీకృష్ణ, వేదవ్యాసులు 'ధర్మజునకుఁ, బట్టముగట్టి భీముని

యౌవరాజ్యమందుంచిరి. విప్రగురుదేవతాపూజాతత్పరుఁడయి పాండవాగ్రణి యథాపూర్వము రాజ్యము బాలించుచుండెను. దుర్యోధనసఖుఁడగు చార్వాకనామక రాక్షసుఁడు 'యతివేషమునవచ్చి ధర్మపుత్త్రుని నిందించినతప్పునకై విప్రులచే శప్తుఁడయి భస్మమాయెను. ఇత్యాది ధర్మమేయని యుక్తులచే శాస్త్రముచేఁ గృష్ణుఁడు సాధించి ఎంతబోధించినను ధర్మజునకు సంశయమువీడదు. శ్రీకృష్ణుఁడు పాండవులను దోడ్కొని భీష్మునికడకేగి ధర్మసూక్ష్మములను జెప్పుమని ఆనతిచ్చి ఆతనియందావేశించి యుండెను. భీష్ముఁడు 'వైష్ణవధర్మపరిపాలనము క్షత్త్రియునకుఁ బ్రధానధర్మము. దుష్టసంహారము విహితకృత్యము. క్వచిత్కాలమందయిన భగవత్పూజావిధియందుఁ బ్రమాదము నొందకుము. విష్ణుని సర్వోత్తమునిగా నెఱుఁగుము. జగత్తునిత్యము. రమాబ్రహ్మరుద్రేంద్రాదులకుఁగల తారతమ్యమును మఱువకుము. నిషిద్ధకర్మలఁ జేయకుము ఫలకామనము నిందితము. సర్వదా నిరాశివయి సర్వకర్మలను భగవత్ప్రీతికొఱకుఁ జేయుము. భాగవతధర్మనిరతులకుఁ గలలోనయినఁ బ్రతీకారములఁ జేయకుము క్షత్త్రియునకివి సాధారణధర్మములు. విష్ణుదేవుఁడు స్వతంత్రుఁడనియు, తదితరము పరతంత్రమనియు నెఱిఁగి తత్త్వవిజ్ఞాపనము జేయుట విప్రునకు ముఖ్యధర్మము. అనుజులను పుత్త్రులను శిష్యులను భార్యను మనోవాక్కాయకర్మములచే విప్రులును వైశ్యులును దండింపవలయు. శారీరదండనము బహుసూక్ష్మమయి యుండవలయు. విపత్సమయములందు విప్రుఁడు క్షత్త్రియ వైశ్యధర్మముల నాశ్రయించి దేహయాత్ర గడుపవలయును. క్షీరదధితైలతక్ర గుడాదులను విక్రయించుట బ్రాహ్మణునకుఁ దగదు. స్వధర్మవిరోధులయిన క్షత్త్రియులను విరోధించి ధనమపహరించుట క్షాత్రధర్మము. సామదానభేద దండోపాయములచే క్షత్త్రియుఁడు ధర్మములను బ్రవర్తింపఁ జేయవలయు. కృషి వాణిజ్య గోరక్షణాదికము వైశ్యున కుచితధర్మము. శూద్రునకు విప్రసేవ పర

మధర్మము. కృషి వాణిజ్యాదులుకూడ విహితములే. విష్ణుభక్తి విహీనుఁడగు విప్రుఁడు పూజార్హుఁడుకాదు భక్త్యధికుఁడు వర్ణమునకుఁ దక్కువవాఁడయినను, నమస్కారము వినాగా పూజార్హుఁడగును. విప్రాభ్యనుజ్ఞనుబడసి క్షత్రియుఁడు తత్త్వవిజ్ఞాపనము జేయుటకు సమర్థుఁడగును. వైశ్యునకు నట్టియధికారము కలదు. విప్రాది త్రివర్ణములవలన ననుజ్ఞనుబడసి శూద్రుఁడు పుత్త్రాదులకుఁ దత్త్వోపదేశము జేయవలయు. స్వోత్తమవర్ణముల కుపదేశము జేయుటకు నెవ్వనికేని ధర్మముకాదు. విప్ర క్షత్రియ వైశ్యులకు వేదాధికారము కలదు. స్త్రీ శూద్ర బ్రహ్మబంధువులకు తంత్రజ్ఞానమం దధికారమున్నది స్త్రీలకు స్వస్వభర్తృ నియమమే పరమధర్మము. పాతివ్రత్యమువలన మహాఫలము సిద్ధించును. స్వదారనిరతియే పురుషునకుఁ బరమధర్మము. దేవఋష్యాది స్త్రీలతో భోగింపవలయునని తలఁచిన మాత్రమునఁ బురుషునకు నంధతమస్సు ప్రాప్తించును. అధములతోఁగలసిన స్త్రీలకు మహాపాపము సిద్ధించును; తిర్యగ్యోనులందు జన్మము ప్రాప్తించును, ఉత్తమస్త్రీలకు (ద్రౌపది, వాలిభార్య తార, జాంబవతి, శచీదేవి) వేదాధికారము కలదు. విష్ణుతత్త్వ నిర్ణయమందు సంశయముఁగలవాఁడు శాశ్వతదుఃఖము ననుభవించును. గుణదోషములు సమానములుగా యుండెడి జీవునకుఁ బ్రతికల్పమందు పలుమారులు మానుషజన్మప్రాప్తించును. ఉత్తములకు స్వానుష్ఠిత సత్కర్మబలమున దోషములు క్రమముగా నశించి, ఊర్ధ్వలోకములు సిద్ధించును. సమస్తదోషములు నశించినపిదప స్వస్వయోగ్యతకుఁదగిన ముక్తిచేకూరును. భక్తిజ్ఞానోన్నతులకు ముక్తియు, శుభకర్మానుష్ఠాన తత్పరులకు స్వర్గముసిద్ధించును. పూర్వము పాపముఁజేసి మధ్యకాలమున శుభకర్మ మొనర్చినవానికి విష్ణువైష్ణవానుగ్రహము ప్రసరించిన మాత్రమున పాపములు నశించి స్వర్గములభించునని హారీతక స్మృతియందున్నది' అని బోధించెను.

ధర్మార్థకామములలో నధికమేదని ధర్మజుఁడు విదురాదుల న

డిగెను. విదురుఁడు 'ధర్మము' ని పలికెను. అర్జునుఁడు 'అర్థమే ముఖ్యము. జ్ఞానాఖ్యార్థము దేవతలకుఁబ్రీతినొసఁగును. జ్ఞానమున అన మోక్షములభించును హిరణ్యరజతాద్యర్థము, మనుష్యులను గురుదేవతాదులను దృప్తినొందించుటకు ముఖ్యసాధనము' ని నుడివెను. పార్థునిపలుకులు సంస్తవనీయములని నకులసహదేవులు చెప్పిరి. భీముఁడు 'కామమునకు నీచత్వమెవ్వట వెత్తితనము. కామమునకు విషయములగు మోక్షాది సర్వశుభములకు నీచత్వము ప్రాప్తించును శాస్త్రముల్వ్యర్థమయిపోవును. నరోత్తముఁడు కామ్యుఁడు. శాకమునకు లవణము ప్రధానద్రవ్యమయినట్లు పురుషార్థములలోఁ గామముముఖ్యధర్మము. ధర్మార్థయుక్తంబగు కామము శ్రేష్ఠమైయుండును. ధర్మార్థములలో నొకదానికి విరోధమగు కామము మాధ్యమము. రెంటికివిరోధమగునది అధమమని యెఱుగుమ' ని పలికెను. ఈసిద్ధాంతమునకు నందఱు సమ్మతించిరి.

అధ్యాయము 30.

శ్రీకృష్ణుని మనమునఁదలఁచిభీష్ముఁడు స్వస్వరూపమును గైకొనెను. పాపముమూటగట్టుకొంటినని ధర్మజుఁడు దుఃఖించెను. 'పాపశంకయుండెనేని హయమేధమొనర్చి ధర్మమార్గమున భూమినేలుకొనుము' ని కృష్ణవేదవ్యాసులానతిచ్చిరి. వనితా నివృత్తుఁడయి ధర్మజుఁడు దానములఁజేయుచు, వ్రతములనుసలుపుచు నిజజనకుని గృహమునవసించెను. అర్థిజనుల కేకొఱంతయును లేదు. పార్థాదులనువిడనాడి ద్రౌపదినిజపతియగు భీమునితోఁగూడియుండెను. కాశీరాజ పుత్త్రికయు, రోహిణీదేవి పుత్త్రికయు, వసుదేవ పుత్త్రికలిఱువదిమందియు భీమునకు భార్యలయియుండిరి. అందఱితోఁ గలసి యథేచ్ఛభోగ సంయుతుఁడయి భీముఁడూర్జితవీర్యలబ్ధంబయిన దార్యోధనసద్మమందువసించెను. పాలనాధికారమంతయు భీముని వశమునమండెను. ప్రతిగ్రామమునం దయిదుగురువిప్రులు విచారణకర్తలయియుండిరి. వీరివర్తనమును బరిశీలించుటకు వేలొకవిప్రు

ద్యుమునియమింపఁబడెను. భీమపాలిత రాష్ట్రమందు వైష్ణవులు సద్ధర్మశీలుఁడు, నష్టభర్తృకయును నపత్నీకుఁడును లేరు. పుత్త్రశోకము నెవ్వఁడు నెఱుఁగడు. భూమి యథేష్టసస్యములతో రత్నములతో నిండియుండె. అచ్యుతాశ్రయమువలనఁ గలియుగము కృతయుగమును మించియుండె కృతయుగములో బహుపుణ్యమువలన స్వల్పఫలము లభించును. కలియుగములో స్వల్పపుణ్యమువలన బహుఫలము లభించును. పరరాష్ట్రమర్దనమునకై ధనంజయుఁడు నియోగింపఁబడెను. శ్రీకృష్ణముఖారవింద నిస్సృతంబయిన తత్త్వనిర్ణయామృతము గ్రోలుచు విరతాతిభోగుఁడయి పార్థుఁడు సుభద్రాచిత్రాంగదలతోఁగలసి దాశ్వాసన గేహముననుండెను. మాద్రేయుఁడు భృత్యాశ్రితవేతనప్రదాతయయ్యె. సహదేవుఁడు సంధివిగ్రహాది కార్యప్రవర్తకుఁడయి ధర్మజాన కంగరక్షకుఁడుగా నుండెను. కృపుఁడు సేనానిగా నియమింపఁబడెను. విదురసంజయులు ధృతరాష్ట్రునకుఁ బరిచర్యలఁ జేయుచుండిరి.

కలియు బలియు రాష్ట్రవిప్లవము గావించిరి. భీముఁడేగి బలినిబాలుఁదోలి కలిని బంధించి కృష్ణున కర్పించెను. 'మా రాజ్యమునందుపద్రవము లేల జేసితివ'ని ధర్మజుఁడడిగెను. 'దుర్యోధన వశనానంతర్గతము కలికాలము ప్రారంభమయ్యె. ఇంతకుమున్నె రాజులను విప్రులనావహించి యుంటిని కాలమునకు రాజు ముఖ్యకారణుఁడు నాదృష్టిసోకిన మాత్రమున విప్రులెక్కడ; ధర్మమెక్కడ? వాసుదేవాశ్రితులగుటవలన నా ప్రభావము మీయందగపడకున్నది' ని కలివిన్నవించెను. ధర్మజుఁడు 'అనృతవాదివయ్యు సత్యము బలికితివి. బంధనమువలన నిన్ను విడిపించెద. పాండవసంతతి నశించినపిదప ధర్మములను నశింపఁజేయుము. ధర్మనిర్ణయము కొఱకు సీవశాధి బహువాక్యతులామానాత్మక కరమును నాకర్పింపవలయు'నని శలవొసఁగెను. శ్రీకృష్ణుఁడు 'పాండవులు భూమిపైనున్నంతవఱకు భూతలంబున నదృశ్యుఁడవయి యుండుము. పాండవసంతతిలోని క్షేమ

కుఁడు శివికేగినవెనుక నీకు సంపూర్ణబలము లభించునని కలిఁజె
ప్పెను. కలి,సముద్రములఁ దాటిపోయి, గుహాలో దాగి యుండెను.
'భారతీరమణ ముఖ్యప్రాణునిచే, శ్రీహరిచే నీప్రపంచమంతయు వ్యా
ప్తంబయియున్నది. వాక్ప్రాణహృత్కమలవాసుఁడగు శ్రీహరి సర్వో
త్తముఁడు: గుణపూర్ణుఁడు; జగదేకనాయకుఁడు. అతనికంటె వేఱొకఁడు
లేడు. వాక్ప్రాణులకంటె రమాదేవి గొప్పది. తారతమ్యము నిట్లె
ఱుఁగవలయు, బ్రహ్మరుద్రాదులు జీవులు అనాది సద్భక్తులు, ము
క్తియోగ్యులని చెప్పఁబడుదురు. అనాదిద్వేషులే దైత్యులు, తమో
యోగ్యులు పాపులునయియున్నారు. సంసారపరివర్తనులే మధ్యము
లు. తారతమ్యము, దైహికమానసిక చిహ్నములచే, గ్రహింపఁబ
డవలయు. విష్ణునకు వైష్ణవులకును ప్రీతిజేయుటయే ముఖ్యధర్మమ
ని చెప్పఁబడెను. ఈయుపదేశమును మఱువకుమ' ని కృష్ణుఁడు పార్థు
నకు బోధించి సుభద్రాసహితుఁడయి ద్వారకనుగూర్చి బయలు వె
డలెను. ఉదంకుఁడు దుర్యోధనునకు గురుఁడయియొప్పె. శిష్యుఁడు
హతుఁడయ్యెనని మునివరుఁడు తనను శపించుటకుఁ దలఁచెనని కృ
ష్ణుఁడెఱిఁగి, విశ్వరూపము ప్రదర్శించి, అమృతము కుంపెదనని ముని
వరునకుఁజెప్పి దృష్టిగావించెను. అంతట పశ్చాత్తప్తుఁడయి మునివరుఁడు
'రక్షింపుము,' ని శౌరికి మ్రొక్కెను. 'మాయికుఁడెక్కడ? అమృతమె
క్కడ? దేవతలకమృతము సాధారణాన్నము. ఉదంకుని వంచించె
దను' ని శక్రుఁడు కృష్ణునకు విన్నవించి మాతంగవేషము దాల్చి మునిక
డకుఁ జనిమూత్రద్వారమున దాచియుంచిన సుధాకలశమునర్పించెను.
ఉదండకుఁడింద్రుని గర్హించెను. కృష్ణుఁడు ద్వారకకేగి సుభద్రాతనయు
ని మరణమును గూర్చి యాదవులకుఁ జెప్పి శ్రాద్ధదానములఁ జే
యించెను.

'హయమేధమునకు ధనము లేకున్నది' రాజులవద్దయు నేమి
యును లేదు. ధనమునకై వారలను బాధించుటకు న్యాయము కాదు
తగుమార్గముల జన్నము సలుపవలయు' నని ధర్మజుఁడు చింతిం

డెను. వ్యాసుఁడేతెంచి 'హిమవత్పర్వత శృంగము మేరుపర్వత శృంగముతోఁ గలసియున్న స్థలమున శంకరాదులు హరినిగూర్చి యాగములు సలిపిరి. అచ్చోట ధనమున్నద'ని నుడివెను. భీముఁడు 'ధనమునకు దేవత పరశురామాత్మక విష్ణుదేవుఁడు. అతఁడు శంకరశరీరస్థుఁడు. పార్థునకుఁ బాశుపతమునొసఁగిన శంకరుఁడు యజ్ఞోచ్ఛిష్ట ధనాధిపుఁడు. విష్ణ్వనుగ్రహమువలను నాకు సమస్త శుభములు చేకూరును'ని విన్నవించి వ్యాసునివెంటచని అమితధనమును దెచ్చెను.

యజ్ఞార్థము వాసుదేవుఁడు బంధుగులతో నాగపురము ప్రవేశించెను. ద్రోణ్యస్త్రమూదితుఁడయిన బాలుఁ డుత్తరాగర్భమునుండి బయలువెడలెను. నిఖిలజగదేకశరణ్యుఁడగు శ్రీకృష్ణుఁ డాబాలుని నుజ్జీవితునిఁ గావించెను. పాండవాదులానందమగ్నులయి కృష్ణునకుఁ బ్రణమిల్లిరి. అనేకదానములు చేయఁబడెను.

అనేకమునివరులు, విప్రుల, నేతెంచిరి. వ్యాసోక్తమార్గమున హయమేధము ప్రారంభింపఁబడెను. 'దిగ్విజయ సమయమున శత్రువధ చేయకుము'ని ధర్మజుఁడు పార్థునకుఁజెప్పెను. మార్గమధ్యమునఁ విజయుఁడు, నిజసుతుని (బభ్రువాహనుఁడు) యుద్ధమునకుఁ బురికొల్పెను. పుత్త్రస్నేహపాశబద్ధుఁడయి విజయుఁడు మృదుమార్గములఁ గదనము సలిపెను. బాలభావమున స్వబల ప్రదర్శనార్థము బభ్రువాహనుఁడు మంత్రపూతంబయిన ఘోరశరము ప్రయోగించెను. పార్థుఁడు మూర్ఛిల్లెను. పార్థపత్ని విలపించుచు దేహముత్యజించుటకు సిద్ధమయ్యె. నాగకన్యక నాగలోకమునుండి విశల్యకరణిందెచ్చి పార్థునిబ్రదికించి 'భీష్మాది వధవలనఁ బ్రాప్తించిన దోషమునకుఁ బార్థునకీఘోరవెదన ప్రాప్తించునని సురలోకమందు శ్రుతమయ్యెన'ని నుడివెను.

ప్రద్యుమ్నాదులశ్వమునుబట్టుకొనిరి. వాసుదేవునకు మేనమామకునుభయపడి పార్థుఁడూఱకుండెను. వసుదేవుఁడు పౌత్రుల

సహించెను. పార్థుఁడే తెంచుచుండెనని ధర్మజుఁడాలించి ...తని యందు దుర్లక్షణము లేమియుఁ గానఁబడవు. ఏదుర్లక్షణమువలన నీతనికి బహుదుఃఖకరము, ప్రవాసము ప్రాప్తించెన' ని ' వాసుదేవుఁ డడిగెను? ' దీర్ఘ పిండికుఁడ ' ని కౌశికులకుచుండె, పార్థుని పైఁ ప్రే పజేయుటకు ' వలద ' ని పాంచాలి కృష్ణునకు సంజ్ఞ చేసెను. సమస్తలక్షణాభిజ్ఞులు, శ్రీకృష్ణుఁడు, రుక్మిణీసత్యభామలు, వృకోదరుఁడు, పాంచాలియు మాత్రమున్నారు. స్ఫుటముగా నగవడుచున్న ఉదరాధిక్యాదిదుర్లక్షణములనుగూర్చి వాసుదేవుఁడు వివరించిచెప్పుచుండెను. విధిశర్వశక్రాదిసమస్తదేవతలువిచ్చేసిరి. శ్రీకృష్ణభార్గవవేదవ్యాసులచే నధిష్ఠింపఁబడిన సదస్సువంకఁ గోరంతయుమునకో అఁతయుండునా? ద్రష్టలందఱు స్వలంకృతులయియుండిరి. తత్త్వవిజ్ఞానాత్మకకథలనేకములు చెప్పఁబడెను. యథేష్టాన్నపానాదులొసఁగఁబడెను. పూర్వమిష్టియాగము శ్రీరామునిచే బ్రహ్మచే నింద్రునిచేఁజేయఁబడెనని దేవతలునుడివిరి. యజ్ఞావసాన సమయమునఁ బాండవులు ద్రౌపదియుఁ మంగళసూత్రముతక్క మిగిలిన సమస్తాభరణములను, విత్తమును, రాజ్యమును వేదవ్యాసునకర్పించి 'దేవా! ఏమునీకారము. నీవొసఁగినవిత్తమును రాజ్యమును మరల నీకర్పించితిమి. ఋత్విక్కులకుఁ విప్రులకును యథాయోగ్యముగా నొసఁగుమ' ని విన్నవించిరి. 'మునులు, హిరణ్యము చాలును. రాజ్య పాలనమునకుఁ బాండవులేతగియున్నార' నినుడివిరి. వ్యాసుఁడు ' మనఃపూర్వకముగ నాకర్పింపఁబడిన దానివలననంతఫలముచేకూరును. ఈప్రతిగ్రహణమువలనదోషమేమియును లేదు. ఏను మునుపు రుఁడను, పితామహుఁడను, అనితలికి పాండవులకు రాజ్యమునొసఁగి సమస్తవిత్తమును భూషణములను తగువిప్రులకుఁ బంచి యిచ్చెను. వ్యాసుఁడు కొంతద్రవ్యము కుంతికినొసఁగెను. పాండవులవభృథస్నానము జేసిరి.

పంచేంద్రుల మాడ్కి పాండవులు శోభిల్లుచుండిరి. మునివరా

డుల? శ్రీకృష్ణసంశ్రయమువలనఁగదా పాండవు లిట్టియాగము స లిపిర' ని పార్థులను వాసుదేవుని బహుభంగులనంస్తవించిరి. క్రోధాభిమానదేవత నకులరూపముతో వచ్చి 'ఇదియొక జన్మమా? సదారపుత్త్రికుఁడగు ద్విజుఁడొకఁడు ఉంఛవృత్తిచే జీవించుచుండె. విప్రరూపము దాల్చి అతిథియై వచ్చినయమునకు ద్విజవరుఁడు సక్తుప్రస్థమునొసఁగి తృప్తిఁగావించెను. అతిథి పాదోదకసంబంధము వలన నాదేహములో నొకభాగము సువర్ణమయమై భాసిల్లుచున్నది. అప్పటినుండియు నేననేకయజ్ఞశాలలకుఁజని అవభృథోదకములందు జలకమాడితిని. ఎచ్చోటనయినను నట్టిమాహాత్మ్యముఁ గానఁబడద' ని పలికి అదృశ్యుఁడయ్యె. ఈతఁడు దైత్యుఁడు, నాకులరూపముదాల్చి శ్రాద్ధార్థము జమదగ్ని సంపాదించిన క్షీరములను స్పృశించెను. పితృదేవతలు కుపితులయి 'నకులుఁడవయి యుండుము, ధర్మాది దేవతలనుగూర్చి, హరినిగూర్చి, హరిభక్తులనుగూర్చ నిందావాక్యములఁబలుకుము' అని శపించిరి. అద్దాన నీదైత్యుఁడు వైష్ణవోత్తములగు ధర్మాదులను, విష్ణుదేవుని నిందించి తమోలోకమునకేగునని పితృదేవతలుతలఁచిరి. ఈరహస్యమును ధర్మాదులకు వాసుదేవుఁడెఱిఁగించి సమస్తధర్మములనుపదేశించెను.

అధ్యాయము 31.

యాగార్థము నిశీథసమయమున విప్రుఁడేతెంచి ద్రవ్యమునకయి ధర్మజునియాచించెను. 'ప్రాతఃకాలమున నొసఁగెదన' ని నృపవరుఁడునుడివెను. అనర్ఘ్యరత్నఖచిత సువర్ణపలమును భీముఁడు విప్రునకర్పించి నందిఘోషమును మ్రోగింపుమని భటులకానతిచ్చెను. ధర్మరాజుఁడు భీముని రావించెను. భీముఁడు 'దేహమశాశ్వతము. అర్థిజనులు ప్రార్థించినప్పుడే దానముజేయవలయున' ని నుడివెను. ధృతరాష్ట్రుఁడు కేవలవిషయాసక్తుఁడు, దుస్సంగదుష్టుఁడు; కుకర్మాభిరతుఁడు. పుత్త్రనాశంబినను వీనికివైరాగ్యము కలుగదాయెను. కుంతియు, ద్రౌపదియు, ధర్మజాదులు వీనిని బూజింపుచు

న్నారు. అజ్ఞాన వారియెడల నధిక ప్రేమకలదు. దినదినము లోగ మలిశంకల్లుకున్నది. సర్వదా పుత్త్రులనుగూర్చి విలపించుచున్నాడు. దైవచింతన మొదలలేదు. మాత్సర్యభావము నెఱిగియు నాయెడల ద్వేషభావముదయించెను. వీనినెటులైన సన్మార్గమునకుఁ ద్రిప్పవలయును' ని పరమకృపాళుఁడగు భీముఁడు జాలిదలఁచి పరిచారికులను రావించి ధృతరాష్ట్రుఁడు వినుచుండ నకులసహదేవుల సమక్షమున 'శునకమునకు బడ్డించినటుల గుష్టికపిండము పెట్టుఁడు' ని నిష్ఠురాలాపములఁబలికెను. నకులసహదేవులకు భీమునియందత్యధిక భక్తియు గౌరవముకలవు; భీముని పలుకులకు సంతసించిరి. కుంతికి ధర్మరాజునకు భీముని యభిప్రాయము విదితంబయియుండెను. ఏమియు నెఱుఁగకుండినటుల ద్రౌపది నటించెను. ధృతరాష్ట్రుఁ డతిదుఃఖితుఁడయ్యె. విదురుఁడు, 'అగ్రజా! జీవితాశను విడువకుంటివి. శునకమువలె భీమాపవర్జితపిండమును గుడుచుచుంటివి. వృకోదరుని ప్రభావము నెఱుఁగుదువు. ఆతనితప్పేమున్నది? నీ యపరాధములను లెక్క సేయఁడు. ఆతఁడు సుజ్ఞాని. తరుణోపాయమును గల్పించెనని సంతసింపుము. కామమును, ద్వేషమును త్యజించి వానప్రస్థుఁడవయి హరిపాదముల నాశ్రయింపుము. తపమాచరింపుము. పూతుఁడవయ్యెదవు' ని బోధించెను. ధృతరాష్ట్రుఁడు మూఁడుదినములుపవసించెను. నాల్గవదినమున ధర్మరాజుఁడు భోజనార్థము లెమ్మని పలువిధములఁ బ్రార్థించెను. వనవాసమునకు శలవొసఁగుమని ధృతరాష్ట్రుఁడు పలికెను. 'నిష్కంటకంబయిన రాజ్యమును నీ వేలుకొనుము. నీ నిమిత్తమున వనమునకు మేమేగెదము' ని ధర్మరాజుఁడు విన్నవించెను. కృష్ణద్వైపాయనుఁడే తెంచి 'కులధర్మమున ననుసరించి ధృతరాష్ట్రుఁడు పలుకుచున్నాఁడు. తపముచేన శేషదోషములు నశించును. అనంగశస్త్రుఁడయి రోగముచే దేహము త్యజించినవానికి శుభగతులబ్బును. వేఱొకమార్గము లేదు' ని పలికెను.

శ్రాద్ధార్థము ధనముకొఱకు ధృతరాష్ట్రుఁడు విదురునిఁబుత్తెం

కాను. ఎల్లయినంతధనమునొసఁగుమని ధర్మజుఁడు భీమునకుఁ జెప్పె
ను. పాపులకును విష్ణువిరోధులకును పారలౌకికసాహాయ్యము జే
యఁదగదు, శ్రవ్యదాతకు దోషమువాటిల్లును. భీష్మాదులకును కాని
నుఁడగు కర్ణునకును శ్రాద్ధక్రియలు మనచేఁ జేయఁబడవలయుఁ నని భీ
ముఁడునుడివెను. 'దానమునకై నేను దాచియుంచిన విత్తమునొసఁ
గితిమనియు, పరిశుద్ధబుద్ధియు ధర్మనిరతుఁడగు భీమునిపైఁ గినుక మా
నుమనియు ధృతరాష్ట్రునకు విన్నవింపుమ' ని యుధిష్ఠిరధనంజయులు
విదురునితోఁ బలికిరి. పదిరాత్రపర్యంతము శ్రాద్ధక్రియల నొనర్చి,
గోవిందునిమదిఁదలఁచి భూరిదానములఁ జేసి ధృతరాష్ట్రుఁడు పౌరజా
నపదులను రావించి 'నాకుఁ బూర్వులగు భరతాదులచే నీరాజ్యము పా
లింపఁబడెను. మీరందఱు సజ్జనులు పరమకృపాళువులు. నాయపరాధ
ములను స్నేహభావమున సహించితిరి. మీసహాయమువలన జన్న
ములఁ జేసితిని. నాపాపమువలన సర్వక్షత్రవినాశకుఁడుదయించెను;
సుయోధనుడతిమూఢుఁడు, దుష్టవర్తనుఁడు, కృష్ణునిసవమానించెను,
వృద్ధులవాక్యములను లెక్కసేయకుండెను, పాండవులు మహాత్ములు
వారితో వైరముఁ బెట్టుకొనెను. వానితమ్ములందఱు దుష్టులయి వర్తిం
చిరి. తుదకు భృత్యామాత్యబాంధవులతో నాసుతులు హతులయిరి.
ఏను వయోగతుఁడను తపమువలనఁ బాపములు నశించును 'మీరందఱు
నాకు శలవొసఁగవలయు. ఇహపరసౌఖ్యములకు నాకుఁ బాండవులే
గతి, వీరలు నాకుసుతులు. పాండవులయెడల స్నేహభావము సంజరిం
పలయు' నని మెల్లనఁ బలికెను." అందఱు దుఃఖించిరి. గాంధారియు
విదురసంజయులు వనమునకుఁ జనిరి. గాంధారివెంట కుంతియు నే
గెను. తీర్థయాత్రలను సేవించి క్రమముగా ధృతరాష్ట్రాదులు బదరి
కాశ్రమముఁ బ్రవేశించిరి. నారదుఁడేతెంచి 'మూఁడుసంవత్సరముల
కు నీవు, నీభార్యయు స్వర్గరూపములనందెదర'ని ధృతరాష్ట్రునకుఁ జె
ప్పెను. వ్యాసోపదిష్టప్రకారముల ధృతరాష్ట్రాదులుగ్రతప మాచ
రించుచుండిరి. ధృతరాష్ట్రునిఁ జూచుటకు ధర్మజాదులు బంధుగులను

భృత్యులనుద్యోగ్యాని వనమునకేతెంచిరి. విదురుఁడు ధర్మరాజునితో నైక్యముఁబొందెను. జ్ఞానాద్భుతైశ్వర్య సుఖాదిరూపుఁడగు వ్యాసుఁడువిచ్చేసి, 'మీకోరికల నొసఁగెద. కాంక్షితంబేమున్నదో విన్నవింపుఁడ'ని పలికెను 'రణమునందు హతులయిన వారలను జూచుటకిచ్ఛ పుట్టుచున్నద'ని ధృతరాష్ట్రుఁడు గాంధారియు విన్నవించిరి. కుంతి, రవిసూను జన్మవృత్తాద్యదోషమంటకుండునటుల వరముగాఁ గొనెను. స్వర్గమునుండి సుయోధనాదులను రావించి, వ్యాసుఁడు ధృతరాష్ట్రునకు దివ్యదృష్టినొసఁగెను. ఆ రాత్రి సుయోధనాదులు స్వస్వభార్యలతోఁగూడి సుఖములనుభవించిరి. పరదినమునను త్తరతక్క మిగిలిన స్త్రీలందఱు స్వస్వభర్తలవెంట స్వర్గమునకేగిరి.

ఈకథనాలించి జనమేజయుఁడు సంశయోపేతుఁడయి పరీక్షన్మహారాజునినొక్కసారి కనుల కగవచ్చునని వైశంపాయనుని వేఁడుకొనెను. వ్యాసుఁడు ప్రత్యక్షమయి స్వర్గమునుండి పరీక్షిత్తుని రావించెను. జనమేజయునకు సంశయమువీడెను.

ధర్మజాదులు నాగపురమునకు మరలిపోయిరి వర్షత్రయాంతమున ధృతరాష్ట్రాదులు వనమందు వైదికాగ్నివలన దగ్ధులయి స్వస్వరూపములఁదాల్చి స్వర్గము ప్రవేశించిరని విని పాండవులు విద్యుక్తక్రియల నాచరించిరి. కుంతిపతిలోకమునకేగెను. సంజయుఁడు బదరికాశ్రమమునకేగి వ్యాసునిపద్దశుశ్రూషల నొసర్చి నిజలోకమునకేగెను.

అధ్యాయము 32.

శ్రీకృష్ణుఁడు వ్యాసభార్గవులతోఁగూడి కురుక్షేత్రమునకేతెంచి ద్వాదశాబ్దములు సత్రయాగ మొనరించెను. దక్షభృగు ప్రధానులు ఋత్విక్కులయిరి. పార్థయాదవీకులు బ్రహ్మరుద్రేంద్రాది దేవతలును సేవింప ధర్మముఁబ్రశంసించిరి. ముల్లోకములలో నిహారిభక్తులేతెంచిరి. తత్త్వవినిర్ణయార్థులు వ్యాసపరశురామ స్వరూపుఁడగు హరి సురభూసురులకుపదేశములఁజేసెను. శ్రీకృష్ణానుగ్రహమువలన నెల్లరకును ధర్మార్థకామములు చేకూరెను; ముక్తికాములకు ముక్తియు

లభించెను. ద్వాదశాబ్దానంతర మవభృథస్నానమాచరించి, సమస్తజనులను యథాభాగ్యముగఁ శౌరిపూజించెను ; అనంతరము స్వకులనాశమునకై విప్రశాపమును గల్పించెను ; ఉద్ధవునకు జ్ఞానము నుపదేశించి బదరికాశ్రమమునకుఁ బుత్తెంచెను.

కృష్ణుఁడు నూటమూఁడు వత్సరములు పార్థాదులతోఁ గలసి భూమినిఁ బాలించెను. దుర్యోధనపతనానంతరము కలియుగము ప్రారంభమయ్యె ; వాసుదేవానుగ్రహమువలన నుప్పదియాఱు వత్సరములపర్యంతము కలియుగము కృతయుగమును మించియుండె. కలియుగమందు స్వల్పపుణ్యమువలన మహత్ఫలము, బహుపాపమువలన స్వల్పానుభవము సిద్ధించునటుల శౌరి యనుగ్రహించెను. బ్రహ్మరుద్రాదులేతెంచి 'కలిలింగములు హతములయ్యె. యుగధర్మములు ప్రవర్తించుటకు భూమిపై నీవదృశ్యరూపమునఁ జరింపవలయు' నని విన్నవించిరి. 'సజ్జనులున్నంతవఱకుఁ గలి తలఁజూపఁడు. పుణ్యక్షేత్రమందు మృతులయినవారల కుత్తమగతులు సిద్ధించున' ని తలఁచి కృష్ణుఁడు యాదవులను ప్రభాసమునకుఁ బుత్తెంచెను. యాదవులు మైరేయమత్తులయి సాంబగర్భోత్పన్నముసలమాహాత్మ్యమున నన్యోన్యము హతులయి స్వస్వరూపములను గైకొనిరి. శ్రీకృష్ణుఁడు పాండవులకడకు సారథిని బుత్తెంచి చెప్పెలమూలంబున నిజమాయాప్రభావమునఁ గృష్ణాకృతినిఁ గల్పించెను. బ్రహ్మాదులకంటె నధికుఁడనని తలంచి భృగుఁడు విష్ణుదేవునకుఁ బాదప్రహారమునొసఁగినతప్పునకై జరానామకవ్యాధుఁడయి జనించి పిప్పలమూలమునందున్న కృష్ణాకృతియొక్క సురక్తపాదతలము నవలోకించి రక్తమృగమని భ్రమజెంది హరిభక్తుఁడయ్యు సాంబగర్భజాత ముసలశేషనిర్మిత బాణము ప్రయోగించెను. పిదప భీతినొంది కృష్ణాకృతిసమీపమునకేతెంచి 'దేవా! పాపుఁడను రక్షింపుము. నీచే ఘాంతవ్యుఁడన' ని విన్నవించెను. అచ్ఛేద్యుఁడు నభేద్యుఁడు నగు శ్రీకృష్ణుఁడు, మునివరునియందు భక్తిలోపమెయ్యదియును లేదు. అబు

ద్ధిపూర్వకంబగు నదోషమున్నది. నీచకర్మమువలన నీచత్వము ప్రా
ప్తించెను. ఇదియేచాలును' అని మదినెంచి స్వర్గమునుండి విమానము
నురావించి భృగువరుని స్వర్గమునకుఁ బంపెను.

బలిహస్త్రరుద్రాదులేతెంచిరి. దైత్యజనసమ్మోహనార్థము
శ్రీకృష్ణుఁడదృశ్యతనొందినట్లు నటించెను దివ్యతేజస్సుచే దిక్కులెల్ల
ప్రకాశించెను. గోపాలమంత్రోపాసకులకు దర్శనమొసఁగుటకు నా
కరూపముతో శ్రీకృష్ణుఁడు భువిపైనున్నాఁడు; సర్వేశ్వరరూపములతో
సూర్యమండలమందు, కైలాసమునందు బ్రహ్మలోకమందు విరా
జిల్లుచున్నాఁడు; పంచమరూపమును మూలరూపముతో నైక్యము
చేసి రమాబ్రహ్మాదులవలన సపర్యలను గైకొనుచున్నాఁడు.

పార్థుఁడేతెంచి మాయాకల్పిత ప్రతిమనుదహనము జేసెను.
సారథివిష్ణులోకమున కేగెను. అర్జునసమ్మోహనార్థము రుక్మిణీవ
హ్నియందదృశ్యతనొంది హరికడకేగెను. సత్యభామయుమతికొం
దఱు కృష్ణభార్యలు యోగముచే దేహములఁ ద్యజించి హరిసన్నిధా
నమున కేగిరి. కొందఱువహ్నియందును దేహములనద్యజించి నిజ
రూపములనుఁ గైకొనిరి. వసుదేవుఁడు కశ్యపరూపము దాల్చెను;
పార్థుడంత్యక్రియల నాచరించెను. బాలురను స్త్రీలను దోడ్కొని ధ
నంజయుఁడేగెను. సాగరుఁడు ద్వారవతిని ముంచివైచెను.

మార్గమధ్యమున పార్థుని మ్లేచ్ఛులెదుర్కొని పదియాఱువేల
నూఱువురు కృష్ణభార్యలను, ధనమునపహరించిరి. ఈయుద్గగనలుకృ
ష్ణునిద్రోహదర్పమునఁ జరించినకతన వాసుదేవుఁడు శాపమిడెను. పా
ర్థుఁడుదివ్యాస్త్రములను మఱచెను. కృష్ణునిస్మరించెను. వాసుదేవుని
ప్రభావమున విజయుఁడు బాణరహితగాండీవధనుర్వరసహాయమున
మ్లేచ్ఛులనుహతముచేసి ధనమును నాగపురమునకుఁ గొంపోయెను.
పాండవులుదుఃఖముచేఁ గుందుచుండిరి. వ్యాసుఁడేతెంచి తత్త్వజ్ఞాన
మును బోధించెను. కృష్ణునిఁ బునదాల్భ్యుఁడను మునివరుఁడేతెంచిగో
విందద్వాదశీదినమున దేహత్యాగమునుజేయుఁడని కృష్ణభార్యలకుఁ

చెప్పెను. వ్యాసదేవునివాక్యప్రకారమే యేకాదశీదినము నుపవసించి కృష్ణభార్యలందఱు సారస్వతజలంబుల స్నానమాచరించి దేహములఁ ద్యజించి స్వర్గమున కేగిరి. కృతవర్మపుత్రుని కురుక్షేత్రమునందును, సాత్యకిపుత్రుని సారస్వతదేశమునకు, ననిరుద్ధపుత్రుఁడగు వజ్రుని శూరసేన రాజ్యమునకు నభిషిక్తులఁగావించి, పార్థుఁడు పరీక్షిత్తునకుఁ బట్టము గట్టెను. పరీక్షిన్మహారాజు పూర్వోక్త మ్లేచ్ఛులను హతముచేసెను.

పాండవులకు గాఢవైరాగ్య బుద్ధియుదయించెను. సుభద్రాది భార్యలను విడిచి, రాజచిహ్నములఁ ద్యజించి వైష్ణవయోగనిష్ఠా గరిష్ఠులయి పాండవులు ద్రౌపదినిఁ దోడ్కొని ప్రాగుదీచీదిక్కున కేగిరి. కాళి(భీముని భార్య) మానుషదేహము ద్యజించి, ద్రౌపదితోనేకీభావమునందెను. పార్థుఁడు తుదకు గాండీవమును సముద్రమునందుఁ బడవైచెను. శ్రమనొందక ధర్మరాజాదులతిరయమున సప్తసముద్రములను దాటి, యోగప్రభావమున నేడుదినములలో భూమిఁ బ్రదక్షిణముగాఁజని గంధమాదనము బ్రవేశించిరి. నారాయణక్షేత్రమునందు ద్రౌపదీసహదేవ నకులపార్థవృకోదరుల దేహములు క్రమక్రమముగా భువిపైఁబడెను. భీముఁడు సర్వజ్ఞుఁడు, మరణకాలమునందు దోషములనొప్పుకొనినవారలకు ఋణమోక్షణము సిద్ధించునని శ్రుతులున్నవి. ద్రౌపదికి ధనంజయునియందత్యధిక పక్షపాత ముండెను. నీతిశాస్త్రజ్ఞుఁడనని సహదేవునకును, రూపవంతుఁడనని నకులునకును, వితతుఁడనని పార్థునకును, బలశాలినని భీమునకు నభిమానాఖ్య దోషములుండెను. పాండవులయందే దోషములును లేవు. పాపనిమిత్తమున పార్థాదులు దేహములఁ ద్యజించిరనుట యజ్ఞానికార్యము. వారలకు స్వేచ్ఛామరణముకలదు. వాయుదేవునకు దోషముండునా? పాండవులును ద్రౌపదియు దేహములఁ ద్యజించి స్వస్వపదముల కేగిరి. ప్రారబ్ధకర్మనాశానంతరము పుణ్యాత్ములుకూడ దేహముద్యజించెదరు. యముఁడు శ్వానరూపము దాల్చి ధర్మరాజు వెంటవచ్చు

చుండెను. దేవతలొక్కరథమును బుత్తెంచిరి. సారథి 'రథముపైఁ గూరుచుండుమ' ని ధర్మజుని వేడుకొనెను. శునకముతోఁగూడ ధర్మజుఁడు రథారోహణము జేయుటకు సిద్ధపడెను. 'రథముపైఁ గూరుచుండుటకు శునకము తగద' ని సారథి పలికెను. శునకమును విడిచివచ్చుటకు నేను సమ్మతింపనని ధర్మజుఁడు నుడివినపలుకులకు సంతసించి యముఁడు నిజరూపముతోఁ బ్రత్యక్షమయ్యె.

అన్నిలోకములను దాటి ధర్మజుఁడు రథారూఢుఁడయి నాకలోకమును బ్రవేశించెను. దేవతలు 'ఈలోకము నీకుఁదగిన వాసస్థానము' ని నుడివిరి. పరికించిచూడ నచ్చోట దుర్యోధనుఁడును వానిసహోదరులును ప్రత్యక్షమయిరి. దుర్యోధనుఁ డున్నతపదంబున జాజ్వల్యమానుఁడయి ప్రకాశించుచుండెను. పాపునిఁ జూచితినని ధర్మజుఁడు కనులుమూసికొని, 'ద్రౌపది ఎచ్చోటనున్నది? పార్థాదులును, నాపుత్త్రులును, ధృష్టద్యుమ్నాదులును, కర్ణుఁడును, బంధుగులగు యాదవులు నెచ్చోటనున్నార' ని పృచ్ఛజేసెను. దేవతలు 'భ్రాత్రాదులతో బంధుగులతో నీకుఁ బనియేమున్నది? ఎవ్వారలు చేసికొనినసుకృతము యొక్క ఫలమును స్వర్గమందవ్వారలనుభవించెదర' ని నుడివిరి. ధర్మరాజు 'దుర్యోధనుఁడు పృథ్వీక్షయకారకుఁడు, దోషాశంకాశీలుఁడు, మిత్రద్రోహి, నారాయణపరాఙ్ముఖుఁడు, నాస్తికుఁడు, కృతఘ్నుఁడు, మహాధూర్తుఁడు, గరదుఁడు, అగ్నిదుఁడు విష్ణువైష్ణవవిద్వేషి; అట్టివానికి నుత్తమలోకసౌటుల సిద్ధించెను? ఉత్తములు, సర్వధర్మజ్ఞులు, స్వధర్మనిరతులు, నారాయణపరాయణులునగు భీమాదులును, బంధుగులగు యాదవులు వాసముచేయుచున్న స్థలమునకు నన్ను దోడ్కొనిపోవలయు. పాపాత్ము సుయోధనునితో సమముగా నింద్రలోకమున వసించుటకంటె నరకమునందయిన బంధుమిత్రులతోఁగూడి వసించుట వరంబని తోచుచున్నద' ని పలికెను. 'దుర్యోధనుఁడు వీరాగ్రేసరుఁడు, ఈపదమునకుఁ దగియున్నాఁడ' ని దేవదూత పలికెను. 'నాబంధుగులున్నస్థల

మునకు దారిఁజూపుమా' ని ధర్మజుఁడు మరలయాచించెను. దూతసందర్శిత మార్గమున ధర్మజుఁడు కొంతదవ్వుచనెను. అచ్చోట నెటుజూచినను దుర్గంధము, అంధకారము ప్రసరించుచుండెను. 'ఈ దుర్గంధమును భరింపనోపను. స్థలాంతరమున కేగవలయును'ని ధర్మజుఁడు మదిఁదలఁచెను. 'మహారాజా! క్షణకాలమిచ్చోట నిలువుము. మీసన్నిధాన బలమున నాకుఁ గొంత వేదన శమించెను.' అని బంధుగులు చెప్పినటుల ధర్మజునకు వాక్యములు శ్రుతిగతములయ్యె. దీనధ్వనివిశ్శంకితుఁడై 'మీరెవ్వర'ని ధర్మజుఁడడిగెను. 'భీముఁడ నర్జునుఁడ కర్ణుఁడనని ప్రత్యుత్తరములు నకులుని వాక్యములు మరల శ్రుతిగతములయ్యె. కృపాపూరిత సుమనస్కుఁడగు ధర్మజుఁడు శోకముచేఁగుందుచు 'ఇచ్చవచ్చినటుల నీవేగుము. నీవెంటఁజనుటకు నాకుఁదలఁపులేదు. నేనిచ్చోటనుండెదను. స్వజనమును విడిచి స్వర్గమందు జేయఁదగిన కార్యము నాకేమియును లేద'ని దూతతోఁ బలికెను. దూత వెడలిపోయెను.

యుధిష్ఠిరునియందున్న స్నేహభావమున నింద్రాదిదేవతలేతెంచిరి. దుర్గంధము మాయమయ్యె. అంధకారము నశించెను. అంతట యుధిష్ఠిరునకు భ్రాంతియు నశించెను; సమస్తసౌఖ్యావహంబగు దివ్యదేశము కనులకగపడెను. యముఁడు 'ధర్మజా నీవు పరమకృపాళుఁడవని ముమ్మార్లు నాకుఁదేటపడెను. యక్షప్రశ్నలకు సమాధానములఁజెప్పి నకులునికొఱకు యాచించితివి. నివెంటనే తెంచిన శునకమును విడువనొల్లకుంటివి. భీమాదిబంధువుల ప్రేమచే నరకమందైన వసించుటకొప్పుకొంటివ'ని సంస్తుతించెను. శక్రుఁడు 'ద్రోణవధకొఱకు ననృతవాక్యములఁబలుకుమని కృష్ణుఁడానతిచ్చినటులఁజేయుటకుఁ గొంత యాలశ్యముఁజేసితివి. కృష్ణవాక్యమునందు పూర్ణవిశ్వాసము లేకుండెను. వాసుదేవాజ్ఞోల్లంఘన దోషము కొద్దిగా నీకుండున్నది. దానిఫలమనుభవించితి. భీమప్రముఖులను బరికింపుము. దివ్యరూపములఁదాల్చి దేవతలచేఁ బూజింపఁబడుచున్నారు.

బ్రహ్మవేత్తలును శుద్ధసత్త్వకర్మనిరతులును, విష్ణుపరాయణులునగు
భీమప్రముఖులకు సుఖమున్నదని తలఁపవలదు. శ్రీకృష్ణయోగ
మార్గమున దేహమునుత్యజించిరి. వారికి స్వేచ్ఛామరణము కలదు.
ప్రారబ్ధకర్మమోక్షణముకొఱకు నందఱిదోషములను భీముఁడువివ
రించి చెప్పెను. కృతార్థమునుబరికించి భీముఁడు దేవావతరణమునకుఁ
గారణముజెప్పుమని గౌరవార్థమునిన్ను వేడుకొనెను. అనాదికాలము
నుండియు, వాయుదేవుఁడును భారతియు, బ్రహ్మలోకములోని దేవత
లకుఁగూడ దేవతలే. భీమప్రముఖులు దేవప్రవరులు, పృథ్వీభారనాశ
మునకై యవతరించి హరికిసేవఁజేసి సుకృతులస్వర్గముఁజేరి స్వస్వరూ
పములను గైకొని ప్రకాశించుచున్నారు. ఇప్పటికిని మానుషభావము
నిన్ను విడువకున్నది. అద్దాని నీవు సుయోధనాదులను ద్వేషించు
చున్నావు. విష్ణుపదోదకమున స్నానముఁజేసి మానుషదేహమునుత్య
జింపుము. సుయోధనాదులు పుణ్యఫలమును ప్రప్రథమముననుభవిం
చిపిదప శాశ్వతమోహలోకములకేగెదరు. మాద్రీపుత్రాదులు స్వస్వ
రూపములనుదాల్చి విరాజిల్లుచున్నారు. దేవాంశజులందరు స్వస్వ
మూలరూపములనందుఁగొని కాలక్రమమున స్వతారతమ్యమున
కుఁదగిన ముక్తిపదము ననుభవింతురు అని ధర్మజునకుబోధిం
చెను. అంతట ధర్మనందనుఁడు గంగాజలములలో డిగి మానుషదే
హమును త్యజించి దైవతశరీరమును దాల్చెను. సమస్తదోషవివర్జి
తుఁడయియొప్పె: స్వమూలరూపాతి సమీపమున వర్తిల్లుచున్న పా
ణ్డాదులందరు ధర్మజుని కనుగొనఁబడిరి. మరుద్గణములోఁజేరి మరు
త్సమీపంబున భీముఁడు సహస్రసూర్యులవలెఁ బ్రకాశించుచుండెను.
భీముని ప్రోలఁ ద్రౌపదియు జ్వలత్కాంతులచేఁ బ్రకాశించుచుండె.
సంస్కారవశంబున ధర్మజుఁడా పెను స్పృశింపఁదలఁచెను. ఇం
ద్రుఁడు వలదు, వలదు. జీవకోట్లలో సత్యోత్తములకుఁ బ్రభుఁడును
జగత్ప్రియుఁడును, ప్రాణాత్మకుఁడునగు వాయుదేవునకీపె భార్య
యయి విరాజిలుచున్నది. ధర్మపార్థనకులసహదేవ దేహగతుఁడయ్యె

మహాదేవుని యొక్కయు, వాయుదేవుఁడగు భీముని యొక్కయు భోగార్థము వాసుదేవుఁడీపెను ద్రౌపదీరూపముతోఁ బుట్టించెను. భీమునియందు సర్వాత్మనా వాయ్వావేశముండెను. అద్ధాననీపైకు భీమునియందత్యధిక ప్రేమయు మరి యుండెను. వాయువావేశము యొక్క న్యూనాధిక్యతల ననుసరించి ద్రౌపదికి పార్థధర్మనకుల సహదేవులయందుఁ బ్రేమ న్యూనాధిక్యముగ నుండెను. పార్థునియందు వాయుదేవునియావేశాధిక్యముగానుండెను. పార్థధర్మనకుల సహదేవులలోఁ బార్థునియందధిక పక్షపాతముండుటకుఁ గారణము పూర్వోక్తరీతులనూహింపఁ బడవలయును. 'శచ్యాదియోగాపగత దేహముతో ద్రౌపది ప్రకాశించుచున్నది. పరమానపత్నిని స్పృశించుటకున యిన నీకు యోగ్యత లేదు. ఇటుల దేవతాస్త్రీలను స్పృశించుటకు మనుష్యులు నుతగియుండరు.' అని ధర్మజుఁ డుపదేశించెను. అప్పుడు ధర్మజుఁడు మానుష వాసనా విరహితుఁడయి స్వస్వరూపమును గైకొనెను. పార్థాదులును మూలరూపములతో స్వస్వస్థానముల కేగి భార్యతోఁగూడి భోగముల ననుభవించుచుండిరి.

వేదములను శాస్త్రములను హరివంశమును, పంచరాత్రములను, భారతమ్మును, మూలరామాయణమును, భాగతమును, స్కందపురాణములను స్మృతులను లెస్సగాఁ బరిశీలించి శ్రీమధ్వాచార్య గురువరుఁడు భారత భాగవత రామాయణార్థమును బోధించుటకు శ్రీమన్మహాభారత తాత్పర్య నిర్ణయమును రచించి లోకమునకు మహోపకారము జేసెను. అమ్మహామహుఁడ పరోక్షజ్ఞాని. మధ్వ స్తోత్రముల ప్రభావ మెక్కడ? నేనెక్కడ? మహాభారత తాత్పర్య నిర్ణయమును తెనుగుభాషను శక్తికొలఁది రచింపబూనితిని.

బౌద్ధచార్వాకాదులను గూర్చి కొన్ని విశేషాంశములు మువృధి రెండవ అధ్యాయమునందుఁ జెప్పఁబడియున్నవి సృష్టి క్రమమును గూర్చియు, జడభేదములను గూర్చియు, తారతమ్య జ్ఞానమును గూర్చియు, జీవేశ్వరభేదములను గూర్చియు, ముక్తియందు దాన

దతారతమ్యమును గూర్చియు, సిద్ధాంతవాక్యములు సవిస్తరముగాఁ బ్రథమ ద్వితీయాధ్యాయములందు నితరాధ్యాయములందును శ్రీమధ్వరాయలచేఁ జెప్పఁబడియున్నవి వాటినన్నిటినిగుదిగ్రుచ్చి విపులముగాఁ వేఱొక సంపుటమునం దుదహరించియున్నాను. ఆయ్యది ప్రత్యేక సంపుటముగా వెలువడును.

మహాప్రస్థానమునుగూర్చి పాండవు లేగినపిదప సాత్యకి పుత్రుఁడును, కృతవర్మపుత్రుఁడు, నుశ్రీకృష్ణునకుఁ బౌత్రుఁడగువజ్రుఁడును పరీక్షన్మహారాజుతోఁ మిత్రభావమున మెలంగుచు, రాజ్యపాలకులయి శ్రీకృష్ణానుగ్రహమునం సమస్తైశ్వర్యములతోఁ దులదూగుచుండిరి.

ఈగ్రంథమునకధిదేవత శ్రీరామకృష్ణవేద వ్యాసాత్మక లక్ష్మీనారాయణుఁడు. ఆతఁడు నిఖిలజగదేకనాయకుఁడు, రమా'బ్రహ్మాదులకుబరుఁడు, సర్వనియామకుఁడు, దోషాతిదూరుఁడు, సద్గుణసముద్రుఁడు, అనంతుఁడు, అవ్యయుఁడు, పరమకృపాళుఁడు, శరణాగతవత్సలుఁడు, సర్వకామఫలప్రదుఁడు, సర్వసాక్షి, బ్రహ్మాండమునంతయువ్యాపించి భక్తజనులనుసర్వదా రక్షించుచున్నాడు. ఈగ్రంథముఁజదివినవారలకు విన్నవారలకు శ్రీరామకృష్ణుల యనుగ్రహమువలన సమస్తశుభములు చేకూరును.

శ్రీరామాయనమః

శ్రీకృష్ణార్పణమస్తు.